A-000140



THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Fifth day of the Fourth Session of the Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 1st July 1964.

The House met at half past Eight of the Clock.

(*Mr. Speaker in the Chair*)

FAMINE ROADS IN SRIKAKULAM DISTRICT

61—

*787 (3048) Q.—*Sri P. Satyanarayana* [(*put by Sri S. Vemayya (Bucthireddipalem)*]: Will the hon. Minister for Revenue be pleased to state :

(a) the number and names of famine roads in Srikakulam district;

(b) whether it is a fact that the Government are not granting separate funds to the Zilla Parishad, Srikakulam for repairing the roads ; and

(c) whether the Government will take up the repairs immediately by granting separate funds ?

The Minister for Revenue(Sri N. Ramachandra Reddy): (a) The following 8 famine road works were sanctioned in F. 1370 and 1371.

(1) Metalling the road from Garividi to Garbham.
(2) Metalling the road from Kasibugga-Yarlakota to Goppili.

(3) Formation of a gravel road from V. C. P. road to Meesalapeta.

(4) Black topping feeder road to Srikurmam.

(5) Metalling Komatipalli–Garbham road.

(6) Formation of road from Sittapadu to Dokulapadu.

(7) Forming and Gravelling road from Lakidasupuram to Sailada.

(8) Forming and Gravelling road from Sailada to Pollada.

(b) and (c) The matter is being examined in the Panchayat Raj Department.

శ్రీ ఎస్. వేమయ్య: ఫామిన్ రోడ్సు ప్రారంభించి, మధ్యలోనే వదిలివేయడం వల్ల అవి అట్లాగే వుండిపోతున్నాయి. మొదలు పెట్టినవాటిని కంప్లీటు చేసే స్కీము ఏమైనా వున్నదా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: ఎస్టిమేటు ప్రకారం పనులు జరుగుతాయి. తరువాత పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు వాటిని మెయిన్ టెయిన్ చేసుకోవలసిన అవసరం వుంది.

శ్రీ ఐ. సత్యనారాయణ (చోడవరం): ఫామిన్ రోడ్సుపేసి 20 సంవత్సరాలు అయింది. జిల్లా పరిషత్తులను, పంచాయితీలను అడుగుతుంటే డబ్బు లేదు అంటున్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఫామిన్ రోడ్సు హీనదశలో వున్నాయి. గ్రాంటులు యిచ్చి, వాటిని అభివృద్ధి చేస్తారా?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి: ఫామిన్ రోడ్సు ఫామిన్ వచ్చినప్పుడే ప్రారంభిస్తారు. ప్రజలకు పనులు కల్పించాలని ఉద్దేశం. తదువాత రెగ్యులర్ డిపార్టుమెంటు ఆ పంచాయితీరాజ్ డిపార్టుమెంటు మెయిన్‌టెయిన్ చేసుకోవలసి వుంటుంది.

శ్రీ ఎం. పిచ్చయ్య (పాయకారావుపేట): ఫామిన్ రోడ్సు ఎక్కడెక్కడ వేశారో మంత్రిగారు ఒక లిస్టు చదివారు. వాటిని వేయడానికి ఎంత డబ్బు ఖర్చు అయింది? ఎంత మందికి పని కల్పించబడింది?

Mr. Speaker: I think you will have to put a separate question.

Sri M. Pitchayya: How much money is being spent on the roads?

Mr. Speaker: He wants to know how much money was spent on these roads and how many labourers were provided with employment?

Sri M. Pitchayya: I should like to know how much money is being spent on this.

Sri N. Ramachandra Reddy: Rs. 2,11,762-50 nP. has been spent.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ): ఫామిన్ రోడ్సు రాష్ట్రీ మొత్తంగా వుంటున్నాయి. వాటిని పంచాయితీ సమితులు చేకవ్ చేయాలి. వాటివ్గర ఫండ్సు లేవు. కరువు కాలంలో ఎక్కువగా డబ్బు ఖర్చుచేసి ఎర్త్ వర్క్ చేసి, మెటీరియల్ స్టాక్ చేయడం— కన్సాలిడేషన్ కాక, వృధా అయిపోతోంది కాబట్టి ప్రభుత్వమే రాష్ట్రీమొత్తంగా కన్సాలిడేషన్‌కు ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: వారు చెప్పేది కొంతవరకు వాస్తవమే. పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులవారు ప్రాస్తూనే వున్నారు; ఫండ్సు లేవని, The Panchayat Raj Department is taking up the matter with the Government separately to give annual grants for the maintenance of such roads.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ): ఫామిన్ రోడ్సు పంచాయితీలకు, సమితులకు యిచ్చినవి పూర్తికాలేదు. డబ్బు లేదంటున్నారు. వాటిని పూర్తి చేయడానికి ప్రభుత్వం అడిషనల్ ఫండ్సు అలాట్ చేస్తుందా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: ఫామిన్ రోడ్డు అంటే మొదట ఎర్త్ వర్క్ అవుతుంది, తరువాత మిగతాది చేస్తారు. మెటలింగ్ అవీ— కన్సాలిడేషన్ తరువాత వస్తుంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం): మట్టిపని చేసిన తరువాత—కన్సాలిడేషన్ వర్క్ అంటున్నారు. అయితే, ఎవరు మెయిన్‌టెయిన్ చేయాలి? లేకపోతే ఆ రోడ్లు ఉపయోగపడకుండా పోతున్నాయి. కాబట్టి వాటిని మెయిన్‌టెయిన్ చేసే బాధ్యత పంచాయితీ సమితులకు, జిల్లా పరిషత్తులకు అప్పజెబుతూ అదనపు గ్రాంట్లు యిస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: వారికి అప్పజెప్పడం జరుగుతూనేవుంది. వారు ఫండ్సు లేవు అంటున్నారు. కాని, యిప్పుడుకూడ వారి స్వాధీనంలో యీ రోడ్లు వుంటున్నాయి. వారే మెయిన్‌టెయిన్ చేయవలసి వుంటుంది. ప్రభుత్వం నుంచి స్పెషల్ గ్రాంట్లు, గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ కావాలని కోరుతున్నారు. అది పరిశీలించబడుతోంది.

శ్రీ పి. గున్నయ్య (కొస్తూరు): శ్రీకాకుళం జిల్లాలో కరువు రోడ్లు వేయడానికి 2 లక్షల రూపాయలు ఖర్చు చేశామన్నారు. ఆ సొమ్ము ఏయే సంవత్సరాలలో ఖర్చు చేశారు? గత పదిహేను సంవత్సరాలనుంచీకూడ 2 లక్షలే ఖర్చు చేశారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: (1370 71) ఫసలీకి గ్రాంటు చేయబడింది కాబట్టి. పదిహేను సంవత్సరాలనే ప్రశ్న ఉద్భవించదు

శ్రీ డి. పేరరాఘవులు (గోపాలపురం): ఫామిన్ రోడ్సు అనేవి ఫామిన్ ఎఫెక్టెడ్ ఏరియాలో పనులు కల్పించడంకోసం కాని, రోడ్సు అంత ప్రాధాన్యం కావనుకుంటాను. ఈ రెండు లక్షలు ఖర్చుపెట్టి ఎంతమందికి పనులు కల్పించారు, వారికి ఫామిన్ కోడ్‌లో వున్న రేట్సు ప్రకారం యిచ్చారా, లేకపోతే ప్రస్తుత ధరవరలను దృష్టిలో పెట్టుకొని జీవనోపాధి కలిగేటట్లు చేశారా? ఫామిన్ రోడ్సు వర్సస్ పనులు కల్పించడం తప్ప, రోడ్డు పొడవు కాదు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: అవును, పని కల్పించబడింది. కాని ఎంత మందికి యిచ్చారో నాదగ్గర ఇప్పుడు సమాచారం లేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి): వెంకయ్యగారు తమ ప్రశ్నలో మెటీరియల్ సిద్ధంగా వుండి, ఫండ్సు లేక కన్సాలిడేషన్ ఆగిపోతున్నాయి అన్నారు. ఫండ్సు లేక గ్రాంట్సు కోసం ప్రభుత్వాన్ని అడుగుతున్నారన్నారు దానిని ఎక్సిఎ్లైట్ చేసి మెటీరియల్ సిద్ధంగా వున్నచోట గ్రాంట్సు యిప్పించడానికి ప్రయత్నం చేస్తారా?

Sri N. Ramachandra Reddy: The Panchayat Raj Minister will take the information, Sir, and pursue the matter.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు (ఏలూరు): కరువు నివారణకు రోడ్డు వేస్తున్నారు. రోడ్లకు డబ్బు కరువు అవుతోంది. ఇది ఒక పెద్ద సమస్య అయింది. కరువు, రోడ్లు పంచాయితీవారికి ట్రాన్సఫరు చేయడంకంటే, రాష్ట్ర గవర్నమెంటే తీసుకుంటే బాగుంటుంది. వారు వ్రాయడం, వీరు ప్రయత్నించడంకంటే రాష్ట్ర ప్రభుత్వ లెవల్‌లో చేస్తే బాగుంటుందేమో ఆలోచిస్తారా?

Sri N. Ramachandra Reddy: Sir, as I already said, the matter is under consideration and the matter will be discussed between the Panchayat Raj Minister and the Highways Minister. They will discuss and allot funds, subject to the availability of funds; that is the main thing. If funds are available, all the works will be taken up.

REMISSION OF LAND REVENUE IN NELLORE DISTRICT

62—

*828 (3877) Q—*Sarvasri G. C. Kondaiah (Nellore) and S Vemayya*: Will the hon. Minister for Revenue be pleased to state:

(a) whether any remission of land revenue has been given in Nellore district this year (1963) on account of draught conditions;

(b) if so, the number of villages to which remission has been given;

(c) whether the District Collector has sent any report to the Government in this regard; and

(d) if so, the recommendations made in the said report?

Sri N. Ramachandra Reddy: (a) to (d) The proposals for sanction of remission of land revenue on a liberal scale in respect of 19 villages in Kurichedu and Donakonda

firkas of Darsi taluk which were badly affected by drought conditions have been received from the Collector of Nellore, and they are under active consideration of the Government.

(శ్రీ జి. సి. కొండయ్య : కలెక్టరు రిపోర్టులో 19 గ్రామాలే సూచించినట్లు చేప్పారు. ఇంకా కన్సిడరేషనులో వుంచే ఫామిన్ ఎఫెక్టెడ్ ప్రజల సంగతి ఏమిటి ?

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : స్టే ఇవ్వడం జరిగింది. కిస్తు వసూలు జరగడం లేదు.

(శ్రీ ఎన్. వేమయ్య : కలెక్టరు మొదట రిపోర్టు చేసిన గ్రామాలే కాకుండా ఇంకా వాటితో సమానంగా దెబ్బతిన్న గ్రామాలున్నాయి. దరిమిలా రిపోర్టు అడిగారా ? నేనుకూడ రిప్రజెంటేషను ఇచ్చాను. మంత్రిగారు రిపోర్టు తెప్పిస్తానన్నారు. ఏమయింది ?

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : మొత్తం జిల్లాల నుంచి రిపోర్టు తెప్పించడం జరిగింది. 19 గ్రామాలకు లిబరల్ స్కేల్స్ వర్తిస్తాయని కలెక్టరు రిపోర్టు వచ్చింది. మిగతా గ్రామాలకు సీజనల్ యూజువల్ రెమిషన్స్ వర్తిస్తాయి. The Collector is empowered to give remissions in other cases.

(శ్రీ జి. సి. కొండయ్య : కిస్తు మాఫీమాత్రం జరిగింది. సహాయంగా పనులువంటివి చేశారా ?

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : కిస్తు మాఫీ చేయడం జరిగింది.

(శ్రీ ఎన్. వేమయ్య : ఆ విలేజెస్ ఏమిటో చెబుతారా ?

Sri N. Ramachandra Reddy : I do not have the particulars, Sir. 19 villages in Darsi taluk.

(శ్రీ జి. సి. వెంకన్న : రెమిషనుకు సంబంధించి వుంటుంది. రెడ్డి కరణాలు రెండణాలు వేస్తారు. రెవిన్యూ ఇన్స్పెక్టరు 3 అణాలు వేస్తాడు, తహశీల్దారు 4 అణాలు వేస్తాడు. అయితే అసలు ఏ విధంగా న్యాయం చేయాలనే స్కేలు ఏమైనా వుందా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి . స్కేలు యిదివరకే వుంది. ఏజేజీ ఆఫీసరు వ్రాసిన తరువాత రెవిన్యూ ఇన్‌స్పెక్టరు పరిశీలిస్తాడు. తరువాత తహశీల్దారు కూడ చూస్తాడు. ఆ తరువాతే నిర్ణయం చేస్తారు.

శ్రీ ఎన్. వెంకటస్వామి (పరచూరు) గుంటూరు జిల్లాలో గత సంవత్సరం వరదల సందర్భంలో ఎంత రెమిషన్ ఇచ్చారో తెలియ చేస్తారా ?

Sri N. Ramachandra Reddy : A separate question may be put.

శ్రీ ఎమ్. లక్ష్మణస్వామి (కంకిపాడు) : Usual remission, liberal remission అని రెండు మాటలు వాడారు, వాటి తేడా ఏమిటో చెబుతారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : రెండు ఆణాలకు తక్కువయితే usual remission అది B. S. O. 18 క్రింద, స్పెషల్ రిమిషన్ అనేది full remissions పంటను బట్టి.

శ్రీ ఎమ్. పిచ్చయ్య : నాలుగు ఆణాలో ఆరణాలో పంట పండిందని గ్రామాధికారుల దయాదాక్షిణ్యాలకు వదలకుండా ఆ locality లోని రైతుల అభిప్రాయాన్ని తీసుకుని తరువాత రిమిషన్ ఇవ్వడానికి పూనుకుంటారా ?

Sri N. Ramachandra Reddy : Not possible, Sir. Only after intensive agmaish, the conclusions will be arrived at.

SALES TAX ON JAGGERY

63—

*1148 (4005) (K) Q.—*Sri Venkatarama Reddy (Kamareddy)* :— Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether Government is considering to delete the seller's point sales tax on jaggery : and

(b) whether Government is aware that the present levying of tax on the seller of jaggery is causing great inconvenience to the peasants ?

Sri N. Ramachandra Reddy : (a) No, Sir.

(b) Producers of jaggery whose annual turnover is less than rupees ten thousand are not liable to sales tax. No representation has been received by Government in regard to the present levy of sales tax on jaggery.

శ్రీ ఎన్. ప్రసాదరావు (ఖమ్మం) : బెల్లమే కాకుండా ఇటువంటి సరుకులు చాలా ఉన్నాయి. వాటిపై sale point లో రైతుల నుంచి టాక్సు వసూలు చేస్తున్నారు. Bonafide agriculturists దగ్గరనుంచి వసూలు చేయకూడదని అన్నప్పటికీ bonafide agriculturist అంటే ఎవరు అవుతారో రూల్సు లేకపోవడం వల్ల రైతుల నుంచే వసూలు చేయడం జరుగుతోంది. అందువల్ల వీటిని purchase point కు మార్చాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : రైతుల నుంచి వసూలు చేయాలనే ఉద్దేశం కాదు. Turn over ఏడివేలకు మించితేనే వసూలు చేస్తారు. రైతులు ఎవరైనా వ్యాపారం చేస్తూంటే tax కట్టవలసి ఉంటుంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : బెల్లం విషయంలో రైతులనుంచి వసూలు చేయమని first sale నుంచి కాకుండా net sale నుంచి వసూలు చేస్తామని ఇదివరలో అన్నారు. కాని వడివేలు limit పెట్టడం వల్ల అది వర్తించడం లేదు. 10 వేల limit తీసివేసి producer point లో tax లేకుండా చేస్తారా ?

Sri N. Ramachandra Reddy : If the hon. Member desires, the matter will be looked into.

Sri A. C. Subba Reddy : I shall answer questions 64 and 66 together.

ELECTRICITY ARREARS IN MACHERLA CEMENT FACTORY

64—

77 (2353) Q.—*Sri Pillalamarri Venkateswarlu* : Will the hon. Minister for Public Werks be pleased to state :

(a) whether it is a fact that Macherla Cement Factory had not paid arrears to the tune of nearly Rs. 20.00 lakhs for the consumption of electricity; and

(b) if so, what is the action taken by Government in the matter for recovery ?

The Minister for Public Works (Sri A.C. Subba Reddy): The matter relates to Andhra Pradesh State Electricity Board.

(a) No, Sir.

(b) Does not arise.

AMOUNT DUE TO ELECTRICITY BOARD

66—

*103 (2716) Q.—*Sarvasri V. Visweswara Rao and A. Sarveswara Rao*: Will the hon. Minister for Public Works be pleased to state:

(a) whether it is a fact that one of the H. T. Consumers had overdued a sum of Rs. 24.4 lakhs to the Electricity Board;

(b) if so, since how long the amount is outstanding;

(c) what steps the Governmen. had taken to realise the amount; and

(d) whether the Board waived any amount due from the consumer on his representation ?

Sri A. C. Subba Reddy: The matter relates to Andhra Pradesh State Electricity Board.—(a) No, Sir.

(b), (c) and (d) Do not arise.

శ్రీ పిల్లల మర్రి వెంకటేశ్వర్లు: మాచెర్ల సిమెంటు కంపెనీ నుంచి 20 లక్షలు arrears లేవా అనడం వల్ల 'లేదు' అన్నారు. 20 లక్షలు కాకపోతే ఎంతే arrears లేవా ?

(శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి. Arrears ఇప్పుడు లేవు. ఒకప్పుడు ఉండేవి. మ్యూకు లక్షలు కట్టగా మిగతాది arrears అన్నారు. That is different. కంపెనీ వారు మిల్లు కట్టడానికి 1.3.56 న కరెంటు తీసుకున్నారు. అప్పటినుంచే అగ్రిమెంటు అమలు జరగాలి అంటారు బోర్డువారు. మిల్లు కట్టడానికి తీసుకున్నా actual గా 10.1.58 న మిల్లు start చేశారు. అప్పటినుంచే అగ్రిమెంటు అని వారు అంటారు. Compromise గా 10.1.58 నె agreement for ten years తీసుకోడం వల్ల ఆ difference arrears క్రింద రాలేదు.

(శ్రీ వి. శ్రీకృష్ణ : 1956 లో మిల్లు కట్టడానికి ఎలక్ట్రిసిటీ అడిగారు, 1958 లోనే consumption జరిగింది అంటున్నారు. అగ్రిమెంటు కాకముందే ఎలక్ట్రిసిటీ వారికి సప్లయి చేశారని అగ్రిమెంటు లేని లోపం వల్ల వారు కట్టకుండా వేచి వెట్టడం వల్ల దానిని సర్దుకోడానికి వీలులేక concession ఇచ్చి సర్దుకున్నారని ప్రభుత్వానికి తెలుసునా ?

(శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఒకటే అగ్రిమెంటు 1.7ఏ కిలో వాట్లకు ఉంది. అది ఎప్పటినుంచి మొదలు వెట్టాలనేది వచ్చినది. సాధారణంగా when the company comes into production ఆ దినం నుంచి అమలులో వెడతారు. అందువల్ల అదే concession వారికి ఇచ్చారు.

(శ్రీ తెన్నేటి విశ్వనాధం (మాడుగుల) : మంత్రిగారు జవాబులో arrears లేవని అన్నారు. Accountant General వాటిని arrears అంటున్నారు. గత సంవత్సరం రిపోర్టులో 38 లక్షలని ఈ సంవత్సరం 28 లక్షలని వ్రాసి ఉంది. రెండు సంవత్సరాల తాలూకు dispute ఉందని explanation లో చెప్పారు. వాటిని arrears క్రింద treat చేయలేదంటే ఈ పూర్తి, write off చేసినట్లా ? లేకపోతే arrears ఎందుకులేవు ? Dispute లో ఉండడంవల్ల arrears లేవు అన్నారు. Disputed amount write off చేసినట్లు లెక్కా ?

(శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి. Dispute finalise అయిన తరువాత arrears లేవు.

(శ్రీ తెన్నేటి విశ్వనాధం : ఈ రోజు arrears లేవని మంత్రిగారు ఎట్లా చెప్పారు?

(శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : Dispute లో వుంటే arrears అంటారు. Settle అయిన తరువాత arrears అనుకోడానికి వీలులేదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: మంత్రిగారు సమాధానం చెబుతూ 'no' అన్నారు. If so, how long the amount is outstanding అంటే 'no' అన్నారు. సమాధానాలలో ఇదివరకు arrears ఉన్నాయి అవి settle చేసిన తరువాత కాదని అంటున్నారు. ప్రతి కంపెనీ నుంచి work production లోనికి వచ్చిన తరువాతనే వసూలు చేస్తున్నారా? అగ్రిమెంటు చేసే నుంచి వసూలు చేస్తున్నారా? ప్రత్యేకించి ఎందుకు ఇంత కాలం వసూలు చేయకుండా ఆపారు?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: ప్రతి ఫ్యాక్టరీ minimum guarantee అని ఇస్తుంది. Minimum guarantee అనేదే ఇక్కడ కూడా question. ఫ్యాక్టరీ ప్రొడక్షన్‌లోనికి వచ్చిన తరువాత సాధారణంగా minimum guarantee తీసుకుంటారు. ఈ కంపెనీ కూడా ప్రొడక్షన్‌లోనికి వచ్చినప్పటినుంచి minimum guarantee ఇచ్చారు. బోర్డు వారు దీనిని 10 సంవత్సరాలకు తీసుకోవాలని తీర్మానం చేసిన తరువాత మూడు లక్షలు కట్టారు. అప్పటినుంచి minimum guarantee తగ్గకుండా కడుతున్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: Disputed amount ఎంత?

Sri A. C. Subba Reddy: 11 lakhs and odd.

శ్రీ కె ఎల్. నరసింహారావు (ఇల్లందు): మంత్రిగారు చెప్పిన దానిని బట్టి dispute ఒక అగ్రిమెంటు వారి సెటిలు అయిపోయింది. ఈ సెటిలు మెంటు వల్ల ప్రభుత్వం యొక్క డిమాండులో ఎంత తగ్గించుకోవలసి వచ్చింది? ఎంత నష్టం వచ్చింది?

ఎ. సి. సుబ్బారెడ్డి: ప్రభుత్వానికి నష్టం ఏమీలేదు. అందరికీ యిచ్చే concession మట్టుకు యిచ్చారు. కోర్టుకి పోయినా చెల్లదని legal advice ఇవ్వడం వల్ల ఆ అగ్రిమెంటు ఒప్పుకున్నాము.

శ్రీ తెన్నేటి విశ్వనాధం: Dispute లో ఉన్నది 11 లక్షలు అని చెప్పారు. Accountant General last year 28 లక్షలు అన్నారు. ఈ సంవత్సరం 23 లక్షలుకి తగ్గింది. మూడు లక్షలు payment అయినదన్నారు. 3 + 11 = 14 అయినది, ఇక balance కి account చెప్పగలరా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: Accountant General వేసినది ఒరిజినలుగా ఆరులు అగ్రిమెంటులో enter అయినట్లుగా యిచ్చినారే కాని లేకపోతే అది!

కాదు. అ దువల్ల account మీరు చెప్పినప్పటికి అప్పటివరకు arrears with regard to the current గురించి మాట్లాడితే minimum guarantee question raise చేసినప్పుడు minimum guarantee dispute లో ఉంది. ఆ dispute తో కరెంటు ఉన్నది కాబట్టి complete గా pay చేసుకుని ఆ minimum guarantee విషయంలో 56 నుంచి కాదు 1958 నుంచి అనుకున్నాం.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: Minimum guarantee dispute లో ఉన్నది. ఒప్పుకున్నాము. 11 లక్షలు dispute లో ఉన్నది. అంతవరకు ఒప్పుకున్నాము బాగానే ఉంది. ఆడిటు రిపోర్టులో మొదట 28 లక్షలు యిచ్చారు. ఈ సంవత్సరం 28 లక్షలు ఇచ్చారు 3 లక్షలు pay చేస్తే 11 లక్షలు dispute లో ఉంచే 14 లక్షలకి account చెపిస్తున్నది. మిగిలిన arrears of consumption కి pay చేశారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: I am sorry, Sir అసలు dispute లో ఉండేది minimum guarantee గురించి. They have to pay these eleven lakhs as arrears With interest they have to pay and we have to take.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు: అధ్యక్షా, dispute కి సంబంధించిన డబ్బు 24.4 లక్షలు అని ఆడిటు రిపోర్టులో వ్రాశారు. ఇద్దరూ కలిసి కూర్చుని భేరం చేసిన తరువాత undisputed sum 8 లక్షలు తేల్చుకున్నారు. 1962 సంవత్సరానికి కట్టాలని చెప్పారు. Undisputed sum 8 లక్షలు 1962 సంవత్సరానికి కట్టారా, లేదా? ఇంతకూ ఆ high tension consumer ఎవరో చెప్పగలరా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: రెండూ ఒకటిగానే అన్సరు చేశాను. First question లో మాచెర్ల సిమెంటు ఫ్యాక్టరీ అని ఉంది, దానికి reply చెప్పవలసిన అవసరం లేదు. Undisputed 11 లక్షలు కట్టారని చెప్పాను. అందువల్ల రెండింటికి అన్సరు చెప్పాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: 24 లక్షల పై చిల్లర కట్టాలని ఆడిటు రిపోర్టులో ఉంది. మూడు లక్షలు కట్టినది. 11 లక్షలు సెటిలైనది. మొత్తం 14 లక్షలు పోయింది. మిగతా 10 లక్షలు ఎక్కడ ఉంది?

Sri A. C. Subba Reddy : It is only minimum guarantee within these three years 55.58 లోపల తీసుకుని తీర్మానం చేశారు. Production 58 లో వచ్చింది. 1958 నుంచి minimum guarantee ఉంటుంది.

శ్రీ జి. సి. వెంకన్న : అధ్యక్షా, మంత్రిగారు కలవిస్తూ లీగలుగా నిలవదని సలహా వచ్చిందన్నారు. ఏ కారణాలవల్ల లీగలుగా నిలవదో కలవిస్తారా ?

Sri A. C. Subba Reddy : Legal pundits have advised this.

శ్రీ వి. శ్రీకృష్ణ : అగ్రిమెంటు ఎంటరు కాకముందు కరెంటు సప్లయి చేయడానికి ప్రభుత్వం పూనుకుందా ? ఇప్పుడు సెటిల్మెంటు చేసేటప్పుడు అగ్రిమెంటు ప్రకారమే ఎలక్ట్రిసిటీ బోర్డు సెటిలు చేసినదా ? వారు చెప్పిన అగ్రిమెంటు ప్రకారం లోబడి చేసుకుందా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : అగ్రిమెంటు టరమ్సు ఉంటాయి. ప్రొడక్షను లోకి వచ్చినప్పటి నుంచి వసూలు చేస్తారు. బిల్డింగు కట్టుకునేటప్పుడు కే K. W. use చేస్తే ఆ పీరియడ్‌లో దానికి వసూలు చేస్తారు.

శ్రీ వి. శ్రీకృష్ణ : అగ్రిమెంటు ఫైనలైజు కాకముందు కరెంటు సప్లయి చేసినదా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : వ్రాసే ఉంటుంది. "Minimum guarantee from such and such a date" అని.

శ్రీ వి. శ్రీకృష్ణ : అగ్రిమెంటు ఫైనలైజు కాకముందు కరెంటు సప్లయి చేయడం మొదలు పెట్టారా ?

Sri A. C. Subba Reddy : That information I cannot definitely say, but any way I feel in the agreement there is a clause that from the time it comes into production the minimum charges must be collected.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : అధ్యక్షా, మంత్రిగారు చెప్పేదానిలో 58 లో అగ్రిమెంటు అయినవన్నట్టున్నారు. 58 నుంచి ప్రొడక్షనులోకి వచ్చిందంటున్నారు.

58 నుంచి తీసుకున్నారా లేదా స్పష్టంగా చెప్పాలి. 58 నుంచి 59 వరకు వాడుకోలేని concession యిస్తున్నారా, స్పష్టంగా చెప్పవలసిన ఆవసర ముంది.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : 175 K. W. power construction కోసము అక్కరలేదు. It is only for production that they require power. దాని ప్రొడక్షను 1958 లో స్టార్టు అయినది. దానివల్ల వారు అడిగిన ప్రశ్న ఉదృవించదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : 1958 లో అగ్రిమెంటు ఎంటర్ అయినారా లేదా ? అగ్రిమెంటు అయిన తరువాత వసూలు చేయవలసిన అవసరం ఉంటుంది. సిమెంటు ప్రొడక్షను 59 లో చేయవచ్చును, 60 లో చేయవచ్చును.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : గౌరవ సభ్యులకు అర్థం కాలేదేమో. నేను చెప్పాను. అగ్రిమెంటులో క్లాజు ఉంది, ఆ క్లాజు ప్రకారం ప్రొడక్షనుకు వచ్చిన తరువాతనే minimum current charges వస్తాయని కూడా చెప్పాను.

శ్రీ వి. రాజగోపాలవాయుడు (తవనంపల్లి) : 1956 నుంచి 1958 వరకు ఎంత electricity consumption చేశారో చెప్పగలరా ?

Sri A. C. Subba Reddy : A separate question may be put.

శ్రీ టి. వి. యస్. చలపతిరావు (విజయవాడ-సౌత్) : అగ్రిమెంటు అయిన తరువాత ఎన్ని సంవత్సరాలకు తగాదా వచ్చింది. ఇవ్వాళ్లు డబ్బు accumulate అయినదాకా ప్రభుత్వం ఎందుకు ఊరుకుంది ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : బోర్డు ఆటోనమస్ బాడీ గవర్నమెంటుకు తెలిసిన తరువాత త్వరగా ఫైనలైజు చేసినాము.

శ్రీ టి. వి. యస్. చలపతిరావు : ఆటోనమస్ అయివందువల్ల ఇన్ని లక్షలు నష్టం జరుగుతున్నప్పుడు ఆటోనమీ తగ్గించాలనే ఆలోచన కూడా ప్రభుత్వానికి ఉదయిస్తున్నదా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : లక్షలాది రూపాయలు నష్టం వస్తున్నప్పుడు ప్రభుత్వం మంత్రుంచి ఉండదు. ఆటోనమస్ బాడీకి అయినా గవర్నమెంటు తప్పే

కుండా విచారించి నష్టం కలుగజేయకుండా ప్రయత్నం చేస్తారు. ఈ మాదిరి చేసిఉంటే అని ఊహాగానం చేయడం వల్ల ఈ ప్రశ్న వచ్చింది.

Sri K. V. Narayana Reddy (*Kamalapur*): Will the hon. Minister be pleased to lay on the Table of the House the main agreement and also the amendment if there are any, because they are important?

Sri A. C. Subba Reddy: If the Speaker wants, I shall place it.

(Several hon. Members rose—)

Mr. Speaker: If the members want to speak even without my calling, I can't help. I can only call one after the other. I shall observe according to the priority and then call you.

Sri V. Visweswara Rao: We are only trying to catch your eye.

Mr. Speaker: All get up at one and the same time; It is impossible to go according to priority.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అగ్రిమెంటులో specific గా యీ period నుంచి యిస్తామని వ్రాసి ఉన్నదా! లేకపోతే ఉంచవి మాత్రిగాను assume చేస్తున్నారు. ఇది చాలా ప్రమాదకరం. తరువాత ఇవి బోర్డు దగ్గిర ఉన్న వ్యవహారం అంటున్నారు. కాని మూడు సంవత్సరాల క్రితం మాత్రమే బోర్డు వచ్చింది. ఆ డబ్బు లెక్క వేస్తే 55 నుంచి ప్రారంభమైవది. అప్పుడు గవర్నమెంటు ఏమి చేసినది? రైతాంగం దగ్గిర అయితే గ్యారంటీ యిచ్చినది. వాడుకోకపోతే మొత్తం వసూలు చేస్తున్నారు. కాని వారి దగ్గిర ఎందుకు పెట్టి పెట్టారు? వారు పెద్దవారైనందువల్ల వదిలిపెట్టారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: గ్యారంటీ వున్నతరువాత రైతాంగాన్ని వత్తిడి చేసి తీసుకోవాలని ప్రభుత్వానికి లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అధ్యక్షా, ఈ రోజున కూడ తీసుకొంటున్నారు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: నేను మంత్రి అయిన తరువాత ఇప్పటివరకు తీసుకోలేదు. లేదు అని నేను చెబుతున్నపుడు తీసుకొంటున్నారు అంటే ఎలా.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అధ్యక్షా, To day also they are collecting.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి. కొంత ప్రైము తీసుకొంటుంది. Minimum guarantee from the time they take power. Motor పెట్టి use చేసుకొన్న తరువాత మినిమమ్ గారంటీ ఇవ్వలేదని అంటే తీసుకొంటున్నారు. production కు వచ్చిన తరువాత మినిమమ్ గారంటీ తక్కువై తే తప్పకుండా తీసుకొంటున్నారు. ఇక్కడ production కు వచ్చిన తరువాతనే మినిమమ్ గ్యారంటీ ప్రశ్న వస్తుంది. లేకపోతే రాదు అని మనవి చేస్తున్నాను.

(Sri Vavilala Gopalakrishnayya rose—)

Mr. Speaker: You have put a number of questions. These two questions have already taken 20 minutes now. I would request the Minister to do one thing: I would request him to collect full information on this point and place it on the Table of the House. Afterwards, if members want to put any question, they can come out. This has already taken 20 minutes. I shall ask him to give full information to the members in about two or three days. Afterwards, members can go through it and if they want further information, they can ask.

శ్రీ వి. కృష్ణ: అధ్యక్షా, మాచెర్ల సిమెంట్ ఫ్యాక్టరీ విషయమే కాకుండా, బ్రిజరంగ్ జూట్ మిల్స్ ఇలాంటివి 3, 4 important issues వున్నవి. వాటన్నింటిని గురించి వివరముగా చెబితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

ELECTRICITY TO ARUNA HINDUSTAN JUTE MILLS AT VIZAYANAGARAM

65—

*118 (3016) Q.– *Sri G. Suryanarayana* (*Ramathirtham*): Will the hon. Minister for Public Works be pleased to state:

(a) whether the Government will take steps to see that Eiectricity is supplied to Arun: Hindustan Jute Mills at Vizayanagaram as they are closing the shifts for want of electricity consequent to which hundreds of labour are becoming unemployed; and

(b) if so, when the said issue will be settled ?

Sri A. C. Subba Reddy: (a) The matter relates to Andhra Pradesh State Electricity Board. The Member is apparently referring to two Jute Mills at Vizayanagaram. The Board has reported that electricity is being supplied to the two mills continuously as per their requirement.

(b) **Does not arise.**

(ఎ) విజయనగరంలోని రెండు జనపనారి మిల్లుల గురించి వారి అవసరాల మేరకు విద్యుచ్ఛక్తి సప్లయి చేస్తున్నట్లుగా బోర్డు తెలియజేసినది.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ జి. సూర్యనారాయణ : అధ్యక్షా, మధ్యమధ్య ఈ జూట్ మిల్లుకు విద్యుచ్ఛక్తి సరఫరాను ఆపివేయడము వల్ల చాలమంది కార్మికులు పనిలేక ఇబ్బంది పడుతున్నారు. అట్లా ఆపకుండా పూర్తిగా కరెంటు ఇవ్వడానికి ఆలోచిస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : 25-1-63లో విద్యుచ్ఛక్తి కొరత వున్నప్పుడు కొంత restriction పెట్టాము. అవన్నీ ఎత్తివేసి ఇప్పుడు కావలసిన విద్యుచ్ఛక్తిని ఇస్తున్నాము.

శ్రీ కె. రాజమల్లు (చెప్పారు) : అధ్యక్షా, ఈ మిల్లులో 8 shifts నడుస్తున్నవా ? లేక 2 shifts నడుస్తున్నవా ? 2 shifts నడిస్తే మిగిలిన shifts ని ఎందుకు బంద్ చేశారు ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : 8 shifts, 4 shifts విషయము తెలియదు. 250 మెగావాట్లు పవరు కావాలని అన్నారు. అది ఇస్తున్నాము.

ANNUAL INCOME TO THE ELECTRICITY BOARD

67—

*23 (3376) Q.—*Sri A. Ramachandra Reddy* (*Bhuvanagiri*): Will the hon. Minister for the Public Works be pleased to state :

(a) the amount of income to the Electricity Board or to the Government per annum by the present electricity rates in force upto March, 1963; and

(b) the amount of additional income to be obtained by Board or by the Government through the enhanced rates of electricity during the year 1963-64 ?

Sri A. C. Subba Reddy: (a) The amount of income to the Electricity Board or to the Government per annum by the Electricity rates in force upto March, 1963 is estimated to be Rs. 8,35,40,000/-.

(b) The amount of additional income to be obtained by the Board or by the Government through the enhanced rates of Electricity during the year 1963-64 will be about Rs.1,59,22,000/-.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి : అధ్యక్షా, అదనముగా వస్తున్న ఆదాయాన్ని విద్యుదుత్పత్తి ఎక్కువగా చేయడానికి గాని, లేక రైతులకు అదనముగా సౌకర్యము కలుగజేయడానికి గాని ఖర్చు పెడుతున్నారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఖర్చు వరుంబడి పట్టికను చూస్తే ఇప్పటికికూడ రు. 1,86,77,900 లు నష్టము వస్తూవుంటే ఈ అదనపు ఆదాయము వల్ల రు. 1,56,00,000 లు చిల్లర పూడ్చుకోగలిగితే ఇంకా నష్టము వుంది.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : ఈ Electricity Board లో నష్టము రావడానికి accounts section ను విపరీతముగా పెంచివేయడము అని చాలమంది చెబుతున్నారు. దానిని economise చేయడానికి ప్రయత్నము చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : Accounts section కు ఎంత పెండింగ్ కోటి 59 లక్షలు వుంటుంది. Accounts section అక్కడి ఒకటిరెండు ముల్లనే తప్పులు బయటకు వచ్చినవి. లేకపోతే ఇంకా నష్టము జాస్తి అవుతుందేమో!

శ్రీ యన్. వెంకటస్వామి : అధ్యక్షా, ఇలా నష్టము రావడానికి కారణము విద్యుచ్ఛక్తిని దొంగతనముగా వాడుకొనే పెద్దపెద్ద consumers వున్నారని మంత్రిగారు చెప్పారు. ఈ సంవత్సరము అటువంటి వారిని ఎంతమందిని పట్టుకొన్నారు. దానివల్ల ప్రభుత్వానికి ఎంత పొదుపు అయిందో చెబుతారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : చాలమందిని పట్టుకొన్నాము. Actual figures కావలసివస్తే ప్రత్యేక ప్రశ్న వేయండి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ఈ బోర్డును constitute చేయడమువల్ల over head charges ఎంత పడినవో చెబుతారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ప్రత్యేక ప్రశ్న వేయండి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : అధ్యక్షా, నష్టము అని చెప్పారు. మన స్టేటులో amount of electricity produced ఎంత? Amount of electricity sold ఎంత?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ప్రత్యేక ప్రశ్న వేయండి.

Gross receipt is Rs. 10 crores and odd and working expenses as provided in the budget estimates for 1963-64 is Rs. 10,36,00 000 and odd.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : అధ్యక్షా, అది మామూలుగా వుంది. దానికి corresponding గా amount of electricity produced, amount of electricity sold చెబితే income వస్తుంది కదా!

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : వేరే ప్రశ్న వేస్తే చెబుతాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, cost of production per unit మన రాష్ట్రములో మద్రాసు రాష్ట్రము తో పోల్చినపుడు ఎక్కువగా వుంది. దానిని పరిశీలించి cost of production ని తగ్గించేదానికి మార్గాలు వున్నవేమో ఆలోచిస్తారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : Cost of production అంటే చాలా విషయాలు ఆలోచించాలి ఉమ్మడి మద్రాసు రాష్ట్రములోనే వారు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీములను కట్టుకొన్నారు. కాబట్టి వారికి interest, ఆ depreciation తగ్గుతూ వుంటాయి. మనము కప్పుడే కొత్తగా కట్టుకొన్నాము. అందువల్ల కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ అవుతుంది. We cannot compare old things with the present ఇప్పుడు ఎవరు అంబినా థర్మల్ స్టేషన్ కట్టనివ్వండి. ఇప్పుడే మనము కూడ కడతాము అనుకోండి. మన cost of production ఆఫ్ ప్రొడక్షన్ కాదు. అటు వంటిది ఏమీ లేదని మనవి చేయగలను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, 1963 మార్చి వరకు వున్న వసూలు ఎంత, తరువాత ఎంత వసూలు అయినది. అంటే additional గా వచ్చిందికాని నష్టము వచ్చినదని అన్నారు. నష్టానికి కారణము ఏమిటి అని నన్ను మెంబరీ ప్రశ్నలు వేసినపుడు, జవాబులు చెప్పకపోతే, మాకు యిచ్చిన information ప్రయోజనము ఏమిటి ? రెండు రకాలుగా ఈ విద్యుచ్ఛక్తి పోతోంది. దొంగతనముగా కొంత పోతున్నది. Produce అయిన electricity ని consumers కి సైములో ఇవ్వకపోవడము వల్ల waste అయిపోతున్నది ఈ రెండింటిని control చేయగలిగితే సరిచేయడానికి వీలవుతుంది. అటువంటి ఆలోచనలేమైనా ప్రభుత్వానికి వున్నదా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఎన్ని కిలోవాట్సు produce అవుతోంది, ఎంత డబ్బు వస్తోంది అనేదానికి సమాధానము ఇవ్వడానికి అభ్యంతరము లేదు. ఇక్కడ ఎంత income వస్తోంది అని అడిగితే income చెప్పాను. Additional income ఎంత అంటే అది ఇచ్చాను. కాని, ఆ ప్రశ్న వేస్తే దానికి జవాబు తెప్పిస్తాను.

SECOND SUB-WAY IN VIJAYAWADA MUNICIPALITY

68—

*74 (2284) Q.—*Sri V. Visweswararao* : Will the hon Minister for Public Works be pleased to state :

(a) whether the work for the second sub-way has been taken up in the municipality of Vijayawada ;

(b) if so, the amount of expenditure incurred thereon till October 1963 ; and

(c) when the same will be completed ?

Sri A. C. Subba Reddy : (a) The Railway portion of the work of constructing the under bridge within the Vijayawada Municipality limits, which is the same as the second sub-way referred to, is over. The road authorities portion of the work viz formation of approach roads to the under bridge, could not be taken up so far for want of funds.

(b) So far as road portion of the work is concerned no expenditure has been incurred till October 63.

(c) The road portion of the work will be taken up during 1964-65.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : Sub way అయినదని చెప్పారు, రోడ్ పోర్షన్ ఎందుకు తీసుకోలేదు ? అది ఒక్క మునిసిపాలిటి తీసుకోవాలా ? ప్రభుత్వం ఏమైనా గ్రాంటు ఇచ్చిందా ? ఇస్తే అది ఏమైనది ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఇది మూడవ ప్లానులో వుంది. పైవేట్ డిపార్టుమెంటు వారు చేయాలి. ప్లానింగ్ డిపార్టుమెంటును, ఫైనాన్సు డిపార్టుమెంటును బౌట్ సైడ్ ది ప్లాన్ ఇవ్వమని అడిగితే అట్లా ఇవ్వటానికి వీలులేదు, ప్లాన్‌లోనే ఇవ్వాలని అన్నారు. అది ఈ సంవత్సరం కేటాయించారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : ప్లాన్ పీరియడ్‌లో ఎందుకు కేటాయించలేదు?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ప్లాన్‌లో చాలా వున్నాయి. ఇది సెకండ్ సబ్ వే, అసలు సబ్ వేలు లేనివి చాలా వున్నాయి. అసలు లేనివాటికి ప్రియారిటీ ఇస్తాము.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు : దానికి రైల్వే వారు ఎంత ఖర్చు చేశారు, మునిసిపాలిటీ వారు ఎంత ఖర్చు చేశారు, పైవేట్ వారు ఎంత ఖర్చు చేశారు ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : రైల్వే వారు 5 లక్షలు ఖర్చు పెట్టారు. మున్సిపాలిటివారు, పైవేట్ వారు ఏమీ ఖర్చు పెట్టలేదు.

శ్రీ టి. వి. ఎన్. చలపతిరావు : ఎస్టిమేషన్ ఎంత ?

(శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : రైల్వే వారు 6 లక్షలు ఖర్చు పెట్టినట్లు వుంది కాని ఎస్టిమేషన్ వివరం ఇక్కడ లేదు.

VENKATAGIRIKOTA AND KUPPAM ROAD

69—

*165 (3456) Q.—*Sri A. P. Vajravelu Chetty (Kuppam)*: Will the hon. Minister for Public Works be pleased to state :

(a) the length of road between Venkatagirikota and Kuppam in Chittoor District running through Mysore state :

(b) whether any amount is being spent for the maintenance of the road ; and

(c) if not, whether the Government take steps to maintain the road in view of the inconvenience caused to the public due to non-repair of the road for a long time ?

Sri A. C. Subba Reddy: (a) The length of the road between Venkatagirikota and Kuppam in Chittoor District is 22 miles, of which 2 miles 3 furlongs and 301 feet lie in Mysore territory.

(b) No, Sir.

(c) As the road bits lie in Mysore State, no arrangement exists at present to maintain such roads by this Government.

శ్రీ ఎ. పి. వజ్రవేలుచెట్టి : ఈ రోడ్డులో రెండున్నర మైళ్ళది మైసూరు రాష్ట్రంలో వుంది. దీనిని రెండు మూడు సంవత్సరాల క్రితం వరకూ ఆంధ్ర ప్రభుత్వం మైన్‌టెయిన్ చేస్తూ వచ్చింది. ఆంధ్ర ప్రాంతానికి సంబంధించినంత వరకు వారు రోడ్డు వేశారు. మైసూరు ప్రాంతంలో వున్న రెండున్నర మైళ్ళ రోడ్డు చాలా అధ్వాన్న పరిస్థితిలో వుంది. దానిని మనమే ఎక్కువగా ఉపయో

గిస్తూ వుంటాము. కమిటీ దానిని రివేరు చేయటానికి ప్రొసీడ్ చేయటానికి మైనారిటీ ప్రభుత్వంతో ఆలోచించి ఒక నిర్ణయానికి రావాలి. ఆ రోడ్డును రిపేరు చేయించటానికి ఏదైనా మార్గం ఆలోచిస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : అదేమాదిరి రోడ్లు ఇంకా చాలా వున్నాయి. ఇద్దరు ముఖ్యమంత్రుల కాన్ఫరెన్స్‌లో ఈ విషయాలు డిస్కస్ అవుతాయి. ఈ మధ్య జరుగవలసిన కాన్ఫరెన్స్ పోస్ట్‌పోన్ అయింది. తిరిగి సమావేశం అయినప్పుడు వారి సేటులో వుండేవి వారు చేస్తూ, మన సేటులో వుండేవి మనం చేస్తూ, ఇలాగే ఒరిస్సాలో వున్నవి వారు చేస్తూ వుండే విధంగా ఒక నిర్ణయానికి వస్తాము. ఆ సమావేశం అయిన తరువాత ఇవి బాగు పడతాయి.

శ్రీ ఎ. పి. పజ్జీవేలుచెట్టి : కాన్ఫరెన్స్ ఎప్పుడు జరుగుతుంది ? కాన్ఫరెన్స్ అంటే ఎలా, ఎంత కాలానికి జరుగుతుందో మనందరకూ అనుభవంలో తెలుసు. అందువల్ల అంతలోపలే ఈ ఇబ్బందిని తొలగించటానికి న్యాయం కూలీమ ఏర్పాటు చేయటానికి ఆలోచిస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : మన ప్రాపర్టీ కాని దాని మీద డబ్బు మనం ఖర్చు పెడితే ఏమి ప్రయోజనం ?

WAKF PROPERTY IN NELLORE DISTRICT

70—

*3 (5028) Q.—*Sri S. Vemayya*: Will the hon. Minister for Home be pleased to state :

(a) the value of the wakf property in Nellore district and

(b) extent of landed property, and other properties till the end of 1962–63 ?

(c) the amount of loan to be given by the Government for the said scheme ; and

(d) when the said scheme will be completed ?

The Minister for Home (*Sri Mir Ahmed Ali Khan*): The wakf properties in Nellore District were surveyed during 1955 by a Commissioner appointed under the Wakf Act,

A list of properties and their values were published in Supplement to part II of the Andhra Pradesh Gazette dated 2nd May 1963. According to it, the total value of the wakf properties in Nellore District is Rs. 5,48,552-59 n. p. and the total extent of the landed property is acres 2,484-50 cents.

Sri S. Vemayya: May I know, Sir, whether any case of misuse was reported to the Government?

Sri Mir Ahmed Ali Khan: There are no such reports before us regarding Nellore district.

Sri S. Vemayya: May I know whether the Government are aware of the fact that there were misuses in Devarmaloor village to the extent of some thousands?

Sri Mir Ahmed Ali Khan: No such report has been received by the Government.

DRINKING WATER TO DORNAKAL TOWN

71—

*528 (3152) Q.—*Sri G. Mallikharjuna Rao* [*Put by Sri Vavilala Gopalakrishnayya (Sathenapalle)*]: Will the hon. Minister for Panchayat Raj be pleased to state:

(a) whether the scheme for the supply of drinking water to Dornakal Town in Warangal District has been approved by the Government;

(b) if so, the estimated amount of expenditure therefor;

(c) the amount of loan to be given by the Government for the said scheme; and

(d) when the said scheme will be completed?

The Minister for Panchayat Raj (Sri M. N. Laxminarasayya): (a) No, Sir. But according to the programme for taking up Protected Water Supply Schemes in all the former Town Committees drawn up by the Chief

Engineer, Public Health, Dornakal Water Supply Scheme is proposed to be taken up during 1965-66.

(b) Rs: 3.40 lakhs.

(c) the method of financing of the scheme will be decided at the time of sanctioning the scheme;

(d) it may be to early to say when the scheme will be completed. But the Govt. are taking necessary steps to see that the Protected Water Supply Schemes are executed as expenditeously as possible.

ACCOMMODATION CONTROLLER'S OFFICE

72—

*565 (3915) Q.—*Sri K. Rajamallu*: Will the hon. Minister for Panchayati Raj be pleased to state:

Whether the Government consider to hold the Accommodation Controller's Office outside the Secretariat so that the people may have easy access to the office since entrance to the Secretariat is being restricted ?

Sri M. N. Lakshminarasayya: No, Sir.

LEGAL AID TO THE POOR AND DESERVING

73—

*58 (40959) Q.—*Sri V. Srikrishna*: Will the the hon. Minister for Law & Prisons be pleased to state:

(a) whether the Government have decided to set up committees in each district to deal with applications for legal aid to the poor and deserving; and

(b) whether any rules were framed prescribing the conditions for eligibility of this aid ?

[*The Minister for Revenue deputised the Minister for Law and Prisons and answerd the questions (Sri N. Ramachandra Reddy)*]: (a) The answer is in the affirmative.

(b) The answer in the affirmative.

శ్రీ వి. శ్రీకృష్ణ: ఈ కమిటీస్ను ఏ బేసిస్ మీద కాన్స్టిట్యూట్ చేస్తు

న్నారు? ఫ్రేమ్ చేసిన రూల్స్ టేబుల్‌మీద పెట్టటానికి ప్రభుత్వం పూనుకొంటుందా?

Sri N. *Ramachandra Reddy* : I have no objection to place the rules on the Table of the House.

శ్రీ వి. శ్రీ కృష్ణ : ఏ బేసిస్ మీద ఈ కమిటీలను కాన్‌స్టిట్యూట్ చేస్తున్నారు?

Sri N. *Ramachandra Reddy* : Legal Committee shall be constituted for each District to deal with applications for legal aid. A committee shall consist of the following Members :

The Collector of the District will be the Chairman, the Government Pleader will be a Member a retired Judicial officer, if available, will also be a Member. A social worker will be a Member. There will also be two lawers from the District Bar Association.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి : మొత్తం రాష్ట్రంలో 20 జిల్లాలు వున్నాయి. ఒక్కొక్కదానికి వేయి రూపాయలు మాత్రమే సహాయం చేయబడుతున్నట్లు ప్రభుత్వం ఎలాట్ చేసింది. వేయి రూపాయలు చాలవు. ఒక్కొక్క జిల్లాలో పది కోర్టులు అయినా వుంటాయి. అటువంటప్పుడు ఒక్కొక్క కోర్టుకు వంద రూపాయలు కూడా ఇవ్వటానికి అవకాశం వుండదు. కనుక ఈ మొత్తాన్ని ఎక్కువ చేయటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి. అవసరం బట్టి చూడవచ్చు.

That information I shall give in the next question.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు : లీగల్ ఎయిడ్ కమిటీలకు కలెక్టర్, చైర్‌మన్ అంటున్నారు. అదిగాక జ్యుడిషియల్ ఆఫీసర్స్‌ను జిల్లా జడ్జితో ఆలోచించి, బార్ కౌన్సిల్‌ను కన్‌సల్ట్ చేసి ఇద్దరు లాయర్స్‌ను తీసుకోవాలని చెబుతున్నారు. వారి సూచనలను తప్పనిసరిగా తీసుకోటానికి అవకాశం వున్నదా? స్పెసిఫిక్‌గా చెబితే బాగుంటుందేమో. తరువాత, సోషల్ వర్కర్స్‌ను పెట్టుకోమని చెప్పారు. దానికి నిర్వచనం చెబుతారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : నిర్వచనం కలెక్టరుకు ఆ అధికారం ఇచ్చాము. ఎవరు అర్హులో వారు ఆలోచిస్తారు. జిల్లా జడ్జి సలహా యిచ్చిన తరువాత దానిని తీసివేయటానికి కలెక్టరు ఆలోచించరు. తప్పనిసరిగా ఆయన చెప్పిన దాన్నిగురించి ఆలోచిస్తారు.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు (నరసంపేట): ఇందులో ఎస్సీ ఎస్టీ లో మీరు ఎంత amount allot చేశారోగాని అది ఏ డిస్ట్రిక్ట్‌లో కూడా ఇవ్వబడిన ఖర్చు కానట్లుగా తెలుస్తున్నది కమిటీస్ ఇచ్చిన రికమండ్ ఫారం అయినాయా? వారి రికమండ్ చేస్తున్నాయా? ఇచ్చినటువంటి ఆ కొద్ది అమౌంట్ కూడా ఇవ్వబడిన ఉపయోగం కాకపోతే అసలు దీని లోపం ఎక్కడ ఉన్నదో చెప్పిస్తారా?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి: అది మనవి చేశానండి. ఇవ్వబడిన అమౌంట్ పూర్తిగా ఖర్చు చేయడంలేదు కనుక ఇన్నాళ్లు అవకాశం ఉంటుంది ఇంకా అమౌంట్ ఎక్కువ చేయవచ్చు

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు: కారణం అది కాదండి. అసలు ఏమిటి, ఎక్కడ ఉన్నది లోపం? రూల్సు లేకనా. లేకపోతే కమిటీస్‌ను మీరు ఫారం చేయకనా, లేకపోతే అప్లికేషన్సు మీరు ఇన్‌వైట్ చేయకనా? ఎందువల్ల ఈ అమౌంట్ స్పెండ్ కాలేదు?

శ్రీ యన్ రామచంద్రారెడ్డి ఇన్‌స్ట్రక్షన్స్ అన్నీ చేయబడ్డాయండి కమిటీస్ కొత్తగా కాన్‌స్టిట్యూట్ చేయబడుతున్నాయి. కనుక ముందుముందు ఈ అమౌంట్ అంతా ఖర్చు చేయబడుతుందని అనుకుంటున్నాను.

LEGAL ASSISTANCE TO HARIJANS AND GIRIJANS

74—

*516 (2510) Q.—*Sri G Ramarao (Gudivada)*: Will the hon. Minister for Law and Prisons be pleased to state:

(a) what is the amount allotted towards legal assistance to Harijans and Girijans in the budget for 1963-64;

(b) what is the amount so far spent out of the amount so allotted for giving legal aid to Harijans and Girijans;

(c) whether it is a fact that applications for legal aid submitted by the Harijans of Gangadharapuram, Gudivada taluk to the Collector, Krishna, this year were rejected; and

(d) if so, the cause for which assistance was sought by the Harijans mentioned in (c) and the reasons for which their applications were rejected ?

Sri N. *Ramachandra Reddy*: (a) No amount was allotted towards legal assistance specifically for Harijans and Girijans in the budget for 1963–'64.

(b) Does not arise.

(c) The answer is in the affirmative.

(d) They sought assistance on the ground that they had incurred expenditure in connection with a suit relating to land dispute in Supreme Court. The applications were rejected by the Collector on the ground that they were submitted after the case is disposed off.

శ్రీ జి. రామారావు: అధ్యక్షా, ఈ లీగల్ ఎసిస్టెన్సు హరిజన్సుకు ప్రత్యేకంగా ఇవ్వమని రాజ్యాంగ చట్టంలో ఉంది. తరువాత ఈ హరిజన్ వెల్‌ఫేర్ సందర్భంలో కూడ చెబుతూ వచ్చారు. అయితే ఇక్కడ ఆర్థికంగా సుప్రీం కోర్టులో ఈనామ్ భూములు పోగొట్టుకున్నందువల్ల ఈనాందార్ హరిజనుల పొలాలను గుంజుకున్నాడు. కోర్టుద్వారా వాళ్లు అర్జీలు పెట్టుకున్నారు. ఖర్చులు ఇంకా కోర్టుల దావాలలోనే మిగిలి ఉన్నాయి. ఆ అర్జీ కలెక్టరుకు పెట్టుకుంటే మాకు ముందుగా పెట్టుకోలేదనిచెప్పి, ఆయన రెఫ్యూజ్ చేశాడు. అందువల్ల ప్రత్యేకంగా ఇప్పుడైనా ఆలోచించి, వాళ్ళకు ఖర్చులు ఇవ్వడానికి ఏమైనా ప్రయత్నిస్తారా?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి: అదే మునవి చేశానండి. ఇప్పుడు ఇవ్వడానికి సాధ్యం కాదు. రూల్సు ప్రకారంగా మొదలు అప్లికేషను పెట్టుకోవాలి; దానికి అర్హులు అనిచెప్పి. ఆ రెస్టును అన్నీ అప్లయి చేయాలి. There are two tests: the means test and the prima facie test. ఈ రెండు రెస్టులకున్నూ అతను అర్హుడు అయితేనే అతనికి ఇవ్వబడుతుంది

శ్రీ టి. బాలకృష్ణయ్య: ఈ లీగల్ ఎయిడ్ ఇచ్చేటప్పుడు హరిజన్సుకు కాస్త ప్రిఫరెన్సు ఏమైనా ఇస్తారా? జనరల్‌గా ఇచ్చేటువంటి లీగల్ ఎయిడ్‌లో.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి: ప్రిఫరెన్సు ఏమీలేదు. జనరల్‌గా ఆ రెస్టును ఏవైతే పెట్టినామో వాటికి లోబడి ఉన్నట్లయితే ఇన్‌కం Limit లోగా ఉన్నట్లయితే హరిజనులుకాని, గిరిజనులుకాని అందరికీకూడా ఇవ్వబడుతుంది.

శ్రీ పి. గున్నయ్య : అధ్యక్షా, ఇప్పుడు హరిజనులు, గిరిజనులు విషయములో ప్రిఫరెన్సు ఏమీలేదని ఫుడ్ మంత్రిగారు చెబుతున్నారు. తప్పనిసరిగా ప్రిఫరెన్సు ఉంటేకాని వాళ్ళ సంక్షేమం రక్షింపబడదు కనుక ప్రభుత్వం భర్తీ చేసుకుంటుందా?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి : సామాన్యంగా హరిజనులు, గిరిజనులు ఈ ఇన్‌కంకు లోబడే ఉంటారండి. తప్పకుండా వారు అర్హులైతేనే ఇవ్వబడుతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : క్రిందటి సంవత్సరం ఇచ్చినటువంటి డబ్బు ఖర్చు కాలేదని చెప్పారు. ఖర్చు కాలేదు కనుక ఈ సంవత్సరం ఎక్కువ ఏలాట్ చేయవలసిన అవసరం లేకపోయిందన్నారు. క్రిందటి సంవత్సరం కమిటీస్ భారం కాలేదు అన్నారు. అటువంటప్పుడు క్రిందటి సంవత్సరం కాలేదన్న అభిప్రాయంతో ఇప్పుడు చేయడం న్యాయం అవుతుందా? లేకపోతే ఇది ఎక్స్‌టెండ్ చేసేటప్పుడు ఆ రెస్ట్రిక్షన్ ఏమన్నా నామినల్‌గా ఉండినది కానివ్వండి. దానికి స్కోప్ ఎక్కువగా ఇవ్వటానికి వీలుగా లేదు. నామినల్‌గా ఇచ్చాము అని చెప్పి, చూపించడానికే అవుపడుతుంది. ఆ స్కోప్ మార్చి ఉపయోగపడేటట్లు చేస్తారా?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి : అది అప్లికేషన్సు బట్టి ఉంటుందండి. ఒకవేళ ఎక్కువ అప్లికేషన్సు వచ్చినట్లయితే డబ్బు అవసరం అనుకుంటే తరువాత చూసుకోవచ్చు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : ఇప్పుడు ఈ కమిటీలు అపాయింట్ చేశామన్నారు. ఈ హరిజన్స్, గిరిజన్సుయొక్క అప్లికేషన్సుమ కూడా అవి చూస్తాయా? ఈ కమిటీలను అన్ని జిల్లాలకు ఏర్పాటు చేశారా? ఒకవేళ చేసినట్లయితే విశాఖపట్టణం జిల్లాలో నాన్ అఫిషియల్ మెంబర్సు ఎవరు?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి : ఆ పేర్లు ,ఆ డిటేల్సు నాదగ్గర లేవండి.

శ్రీ సి. డి. నాయుడు (చిత్తూరు) : ఈ లీగల్ ఎయిడ్ విషయంలో ప్రభుత్వం తరపున వాదించడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్సు ఏర్పాటు చేసి పట్లుగా పేదవారి తరపున, ఎక్స్‌ప్లాయిడ్ తరపున వాదించే చానికి ఒక పానెల్ ఆఫ్ ఎడ్వోకేట్సు ఎప్పాయింట్ చేస్తే వారియొక్క బాధ తీరుతుంది. ఆ విధంగా ఒక పానెల్ ఆఫ్ ఎడ్వోకేట్సు ఒక్కొక్క డిస్ట్రిక్ట్‌లో కూడ ఉద్యోగాలు ఇవ్వడానికి ఏమైనా ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి : ప్రత్యేకంగా అవసరం లేదండి. కమిటీ వారు చూసుకుంటారు. అందులో కార్ ఎసోసియేషన్ మెంబర్సుకూడ ఉంటారు కనుక ఈ విషయాలన్నీ వారు చూసుకొని ఎవరిని ఏర్పాటు చేయాలి, ఏవి ఏర్పాటు చేయాలి, ఆనరరీ వర్కు చేసేటటువంటివాళ్లు ఎవరైనా ఉన్నారా, ఇవన్నీ చూచుకొన్న తరువాతనే ఇవన్నీ చేసుకోబడతాయి.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : 1963-64 సంవత్సరంలో లీగల్ ఎయిడ్ కోసం పంపిన అప్లికేషన్సు అన్నీకూడా డిస్పోజ్ చేశారా?

Sri N. Ramachandra Reddy : An amount of Rs. 5,500 for the Andhra area and Rs. 3,000 for Telangana area were allotted. ఖర్చు పెట్టినదిమాత్రం 62 64లో రు. 770/-

శ్రీ పి. రాజగోపాలనాయుడు : ఎంత డబ్బో అడగలేదు. అప్లికేషన్సు ఎన్నో అడిగాను. అన్నీకూడ డిస్పోజ్ చేసినారా?

Sri N. Ramachndra Reddy : A separate question may be put.

FISH FREEZING PLANT AT VISAKHAPATNM

75—

*800 (3449) Q.—*Sarvasri A. P. Vajravelu Chetty and M. Pitchayya* : Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether the Government called for tenders for the purchase of Fish Freezing Plant to be installed at Visakhapatnam during 1961 : and

(b) whether Government have purchased the plant from the lowest tender ; if not, the reasons therefor ?

The Minister for Agriculture (Sri *A. Balarami Reddy*) : (a) Yes Sir,

(b) The Government could not purchase the plant from the lowest tenderer within the validity period. However, the plant was purchased at a negotiated price from the same lowest tenderer.

శ్రీ ఎమ్. పిచ్చయ్య : అధ్యక్ష మహాశయా! పేపర్ ఫ్యాక్టరీ విషయం చెప్పారనుకోండి. అనేకమంది పంజాబ్ రాష్ట్రంలో పర్యటించినటువంటివాళ్ళు ఈ కోల్డు స్టోరేజ్‌వల్ల ఈ ఫిష్ ప్రీజింగ్ ఇవన్నీ డెవలప్ చేసుకొనడంవల్ల ఈ ఫిష్ ఇండస్ట్రీస్‌ను బాగా డెవలప్ చేసి ఎక్కువ ఆదాయం పొందుకొనడానికి వీలున్నదని చెప్పినారు. అట్లా మన ఫిష్ ఇండస్ట్రీస్‌ను ఈకరంగా డెవలప్‌చేసుకోవడానికి ప్రభుత్వం దగ్గర ఏమైనా ప్లాన్ ఒకటి తయారు చేయువలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : మన రాష్ట్రంలోకూడ ప్రయత్నం చేస్తున్నది ప్రభుత్వం.

శ్రీ ఎస్. వేమయ్య : ఈ ప్లాంట్ యొక్క ఖరీదు ఎంత. ఇది ఇన్‌స్టాల్ చేసి పని ప్రారంభించడం జరిగినదా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : రు. 140,000 లకు ఈ ప్లాంట్ ఖరీదు చేయడం అయినదండి. అది ఇన్‌స్టాల్‌చేస్తున్నారు. పని ప్రారంభంచబడుతుంది.

శ్రీ ఎ.పి. వజ్రవేలు చెట్టి. ఆ లోయస్టు టెండర్ ఇచ్చినవాళ్ళు ఎవరు. వారిపైన ఏమి చర్య తీసుకున్నారో చెప్పగలరా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : లోయస్టు టెండర్ భారత్ ఇంజనీరింగ్ కంపెనీ, సికింద్రాబాదండి. వారు వ్యవధి లోపల సప్లయిచేయలేదని నేను చెప్పలేదండి.

VIJNAN MANDIRS

76—

*803 (3558) Q.—*Sri A. Surveswara Rao*: Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether the administrative control of the Government of India over Vijnan Mandirs of Amadalavalasa, Kodur, Vikarabad and Kapileswarapuram was transferred to the State Government ;

(b) if so, what is the expenditure iucurred and the work done by them during 1963–64 ; and

(c) whether one such Vijan Mandir will be started at Eluru during 1964–65 ?

Sri *A. Balarami Reddy*: (a) The answer is in the affirmative.

(b) The expenditure incurred is as follows:

	Actual expenditure upto July, 1963.	Anticipated expenditure from July 1963 to March, 1964.
	Rs.	Rs
Vijnan Mandir, VIKARABAD.	2,320.50	8,079.50
Vijnan Mandir, AMADALA-VALASA.	3,069.49	6,768.70
Vijnan Mandir, KAPILESWARA-PURAM.	2,712.52	20 523.84
Vijnan Mandir: KODUR.	2,014.54	15,710.00

The Vijnan Mandirs have been established for disseminate, scientific information to the rural folk so as to make them have a scientific approach in matters relating to agriculture plant diseases, sanitation etc.,

(c) There is no proposal to start a Vijan Mandir in Eluru during 1964–65.

(శ్రీ పి. రాజగోపాలనాయుడు: అధ్యక్షా, ఈ విజ్ఞాన మందిరాల ఫంక్షన్సు ఏమిటో తెలియజేస్తారా?

(శ్రీ ఎ. బలరామిరెడ్డి: ఫంక్షన్సు ఏమిటో చెప్పానండి. గ్రామాలకు పోయి రైతులకు సైంటిఫిక్ నాలేజ్ చెప్పడానికిగాను ఇండియా ప్రభుత్వంవారు వాటిని ప్రవేశపెట్టారు.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు. అప్పుడు ఎడ్మినిస్ట్రేషన్ కంట్రోల్ మన ప్రభుత్వానికి ఎలుబడిలోకి వచ్చిందని చెప్పారు. దానికి తర్వాత కొత్తగా ఏమైనా మార్పులు ప్రభుత్వం చేసినదా? చేయకపోయినట్లయితే సెక్షన్ ఇయర్‌కు ఏఓర్ ప్రతిపాదనను దృష్టిలో ఉంచుకుంటారా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి: ఇది గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు మనకు ట్రాన్స్‌ఫర్ చేసినారండి. ఇవి ఈమధ్యనే 1-4-64 న రాష్ట్రప్రభుత్వం తీసుకున్నది. అక్కడ సాయిల్ టెస్టింగ్‌కు కొన్ని ఎక్విప్‌మెంట్ ఉంటే వాటిలో, ఇంకా ఎక్కువ ఎక్విప్‌మెంట్ అంతా తెచ్చి వీటిని సాయిల్ టెస్టింగ్ లాబరేటరీస్‌గా కన్వర్టుచేసి ఆవిధంగా రైతులకు ఉపయోగంగా ఉండేట్లుచూడాలని ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి): విజ్ఞానమందిరాలు అని ప్రత్యేకంగా పెట్టి వాటిలో సాయిల్ టెస్టింగ్ వగైరా చేయిస్తామంటున్నారు. ఇప్పుడు ఉన్న పంచాయతిసమితి హెడ్ క్వార్టర్సులో దానికి కావలసినటువంటి స్టాఫును పెడితే సరిపోతుందికదా, అటువంటి ఎక్స్‌టెండీచర్ లేకుండా పోతుంది కదా, దానిని కన్సిడర్ చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి. నేను వినలేదండి.

శ్రీ కె. గోవిందరావు: విజ్ఞానమందిరాలుపెట్టి కొంత డబ్బు ఎలాట్ చేసి కొంత గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఇవ్వడం ఇది అంతా జరుగుతున్నది. వాటిలో సాయిల్ టెస్టింగ్ రైతులకు సలహాలు ఇవ్వడం వగైరా అంటున్నారు, మరి ఇప్పుడు మనకు ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్సు అవసరంలేదు, లెవల్ పర్కర్సు అవసరంలేదు మరి ప్రతి సమితిలోనుకూడా ఉన్నారు. వాళ్ళకు ఏదో కొద్ది ట్రెయినింగ్ ఇచ్చి లేక ఎక్స్‌పర్టును అక్కడనే ఉంచి ఆ ఎక్విప్‌మెంట్ అంతా అక్కడ పెట్టి ఆ సమితి హెడ్ క్వార్టర్సులోనే ఇది చేయించకూడదా? వేరే విజ్ఞానమందిరాల అవసరం ఏమిటి? ఆ ఖర్చు ఎందుకు పెట్టాలి?

శ్రీ ఎ. బలరామిరెడ్డి: ఇపు ప్రతి సమితి హెడ్ క్వార్టర్సులో పెట్టేదానికి కాదండి. మన ఆంధ్రదేశంలో అంతా ఉండింది 4. అందువల్ల అవి కేవలం మా అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ పనిచేసేదానికి వీలులేదు. ఇంకా బాగా రిసెర్చిలో పాల్గొన్న వ్యక్తి, ఇంకా ఎక్కువగా చదువుకొన్నవారు దీనిలో పని

చేయవలసి ఉంటుంది కాబట్టి దీనిని సాయిల్ టెస్టింగ్ లాబరేటరీగా మార్చాలని ప్రయత్నంచేస్తున్నామము ప్రతి సమితి హెడ్‌క్వార్టర్సులో దీనిని పెట్టేదానికి వీలులేదు ఎందుకంటే ఉండింది నాలుగే కాబట్టి.

COLONISATION OF URBAN CATTLE

77—

్రైతాంగం వీరోచిత పోరాటం జరిపి సాధించిన హక్కులు, అవి చాలలేదని అనుకొంటున్న సమయములో, ఆ ఇచ్చిన హక్కులనుకూడ వెనక్కు తీసుకుపోవడం విచారకరం. ఈనాడు ధనికవర్గం. భూస్వామ్యవర్గం, కాంగ్రెసు ప్రభుత్వాన్ని. స్వాధీనపరచుకొని land ceilings లోను. సెన్సెస్సులోను మార్పులు తెచ్చారు దానితోబాటు రాజకీయవిధానంలో వచ్చిన మార్పు గమనించాలి. పంచాయితీ ఎన్నికలుచూస్తే తెలుస్తుంది. అసలు పంచాయితీ అంటే ఏమిటంటే తగాదా అన్నారు. మినిస్టరుగారే అన్నారు—'పంచాయితీలో' పడ్డామన్నారు, అంటే అర్థం 'తగాదా'లో పడ్డామన్నారు. ఈ తగాదాలు ఎండవరకు పోయినాయంటే ఎలెక్షన్‌లో మనుషులను ఎత్తుకుపోవడంవరకు చేశారు నిజంగా చెన్నారెడ్డిగారిని అభినందించియుండేవారము. ఆ ఆక్టులో వెంటనే ఎలెక్షన్ జరపాలనంటే—ఈ ఊరేగింపులు ఎత్తుకుపోవడం ఉండేదికాదు. దాదాపు మొదటి ఎలెక్షన్సు చూచిన తరువాత మళ్ళీ ఎలెక్షన్సులో డబ్బు పంచకపోతే, ప్రాగుడు పోయించకపోతే, వ్యభిచారం నేర్పకపోతే. మనుషులను ఎత్తుకుపోకపోతే ప్రజాస్వామ్యం బ్రతకదని ఋజువు అయింది. ఇది ఎక్కడనుండి ప్రారంభం అయినదో Adult franchise ఇచ్చామన్నారు మా జిల్లాలో ఉన్నటువంటి పరిస్థితిచూస్తే అధికార పార్టికెచెందినవారు పోయి తాసిల్దారుకు డబ్బు ఇచ్చి పేర్లు కొట్టివేయవయ్యా అంటే 150 పేర్లు వరుసగా కొట్టివేసిన సంఘటనలు ఉన్నవి ఈవిధంగా ఓటర్సు పేర్లు కొట్టివేసి లేనిపేర్లు చేర్చి చేస్తున్నారు. candidates పేర్లు కొట్టిపారేసేవరకు unconteste' గా declare చేసేవరకు ఈవిధంగా చేశారు. ప్రజాస్వామికంలో candidates అవినీతి, లంచగొండితనం నేర్పుతున్నారంటే ప్రభుత్వం అంతకన్న లంచగొండితనం నేర్పుతోంది Uncontested గా వచ్చే పంచాయితీలకు డబ్బు ఇస్తామంటున్నారు. ఇది ప్రజాస్వామికంలో మంచి పద్ధతికాదు; ఎప్పుడూ ఎలెక్షన్సు జరగాలి. uncontested election కు డబ్బు ఇస్తామని ప్రోత్సహించడం ప్రజాస్వామిక విధానానికి గొడ్డలి పెట్టు, వ్యతిరేకం, అని చెబుతున్నాను.

Industrial sector లో అభివృద్ధి జరుగుందా అని ఆలోచిస్తే, తమకు తెలుసు, ఆంధ్ర వేపరు మిల్సును ఎంత ఆందోళనచేసినా చివరకు ప్రైవేటు సెక్టర్‌కు వప్పచెప్పారు, మూడుమాట్లుగా పంచి ముగ్గురికి ఇచ్చారు. చివరకు ఇండస్ట్రీస్ యొక్క గతి అధోగతిలోకి పోయింది ఆవారోత్పత్తి చూస్తే వ్యర్థం అయిపోతోంది. ప్రజాస్వామిక రాజకీయ విధానంచూస్తే పంచాయితీలు ధన

స్వామిక వర్గానికిపోయింది. పరిశ్రమలవల్లనయినా ప్రజలు బాగుపడతారా అంటే పరిశ్రమలను వ్యక్తిగతంచేసి ఇస్తున్నారు. రోజురోజుకూ డెమాక్రసీ, సోషలిజమ్, భూస్వాముల ధనికవర్గాలవైపుకు వెళుతోంది. ప్రభుత్వ విధానాలు ఈ రెంటి మధ్య చిక్కుకొని కాంగ్రెసు ఆశించిన లక్ష్యంవైపు పురోగమించలేకుండ ఉన్నది. కృష్ణాగోదావరి జిల్లాలలో చూశాము. ఇన్నాళ్ళనుంచి ఆందోళనచేసి రైతులకు చెప్పినది అర్థంకాలేదుగాని ఇవాళ పరిస్థితి అర్థం అయినది. కృష్ణానదిలో నీరు లేదు. ఎందువల్లనంటే వరదల రోజుల్లో నీరులేదు అంటున్నారు. వరదలు వచ్చిన మాట నిజమే అయితే south west monsoon ఎప్పుడు వచ్చినా జూన్‌లో వస్తుంది. ఆనీరు కృష్ణకు వస్తుంది. ఇప్పుడు జరిగింది ఏమంటే కొయినా ప్రాజెక్టు లక్కవెల్లిలో మైసూరువారు రిజర్వు చేశారు. స్లూయిసెస్ లేకుండా. ఉన్న వాటరంతా మహారాష్ట్రవారు రిజర్వు చేసేశారు. south west monsoon ఆక్కడ ఆగిపోయినందువల్ల చివరకు మైసూరు ప్రభుత్వం కంట్రోలులో తుంగభద్రలో ఉన్న నీటిని ఇవ్వవలసినదని మంత్రి మల్లా రెడ్డిగారు ప్రాధేయపడి తెచ్చుకుంటే ఇవాళ మనం సీడ్‌లింక్స్‌కు నీరు ఇవ్వడానికి సాధ్యం అయినది. రాబోయే ప్రమాదం అర్థంచేసుకోవాలి. మనం ఆదివరకే వప్పుకొన్నాను. ఇవాళ మళ్ళీ మహారాష్ట్రప్రభుత్వం క్రైవర్షన్‌కోసం ఒక నివేదిక తయారుచేసింది. రత్నగిరికి నీరు ఇవ్వకపోతే బిలులేదని దానిని rebit చేయక పోతే రాష్ట్రంలో ఆహారసమస్య ఈ ఉన్న ప్రాజెక్టు నష్టపడి పోతాయి. దానితో పాటు వస్తున్న కొద్దినీరు సుంకేశలనుంచి కిందికిపోయిందంటే వీరికికూడ నీరు రాని పరిస్థితి ఉంది. ప్రభుత్వం ప్రత్యక్షంగా ఆలోచించాలి. విద్యను కంకరెంట్ లిస్ట్‌లోకి తెస్తామని సెంట్రల్ గవర్నమెంటు అడుగుతోంది. అది ప్రజాస్వామ్యానికి కాన్‌స్టిట్యూషన్‌కు వ్యతిరేకం. కంకరెంట్ లిస్టులో ఉన్నవి కేంద్రం తీసుకొంటోంది. చిన్న వ్యవహారాలు అధికారవికేంద్రీకరణంకింద జిల్లాలకు పోతున్నవి. ఇక మనకు మిగిలినది ఏమంటే శాసనసభకు వచ్చి సంతకంచేయడం, గవర్నరు గారి ఉపన్యాసం విని ఇంటికి వెళ్ళిపోవడం తప్పితే పని ఉండదు, ఫెడరల్ విధానంతో తయారుచేసిన కాన్‌స్టిట్యూషన్ వమ్ము చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని నెహ్రూగారు చనిపోయిన తరువాత ఇంకా కంటతడి ఆరని సమయంలో ఈవిధంగా సెంట్రలైజ్‌చేయాలని ఆలోచించడం చాల విషాదకరం. కాష్మీర్ ప్రభుత్వాలు ఆసరాచేసుకొని హక్కులు విలుపుకోవకపోతే నష్టపడతారు. మన శాసన సభలో పంజీవ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా ప్రభాళ్ళవంద రెడ్డిగారు [illegible]

నటువంటి ఒక తీర్మానం అందరి అభిప్రాయాలతో కూడినది, కేంద్రప్రభుత్వానికి పంపాము.

కేంద్రానికి ఎక్కువ హక్కులు వస్తున్నవి. రాష్ట్రాలకు ఎక్కువ హక్కులు ఇవ్వాలని మనం కోరాము. డిఫెన్స్, కమ్యూనికేషన్స్, ప్లానింగ్ వగైరా ఆయిదు సబ్జక్ట్సు కంటే ఎక్కువ కేంద్రానికి ఉండనక్కరలేదని కోరాము. కేంద్రం ఆ హక్కులు తీసుకొనే పద్ధతి మానుకోవాలని నేను తిరిగి చెబుతున్నాను. ఇవాళ విద్యావిధానం ఎట్లా ఉన్నదంటే పాఠశాలలో పిల్లలకు ఎక్కువ జీతాలు. టీచర్సుకు తక్కువ జీతాలు. టీచర్సుకు పనిరోజులు ఎక్కువ; పని గంటలు ఎక్కువ పిల్లలకు పుస్తకాలు ఎక్కువ; ఆ పుస్తకాల ఖరీదు ఎక్కువ; తక్కువ చదువులు; ఉపాధ్యాయులకు తక్కువ జీతాలు; బళ్లో ఉన్న పిల్లలు తక్కువ; టీచర్స్ హాజరయ్యేది తక్కువ; పంచాయితీ సమితి యొక్క ఇబ్బందులు ఎక్కువ; ట్రాన్స్ఫర్స్ మాత్రం రోజూ జరుగుతూ వుంటాయి. విద్యావిధానాన్ని అయోమయ పరిస్థితిలో పెట్టాము. ఈ సంవత్సరంనుండి స్త్రీలకు హైస్కూల్సువరకు ఉచితవిద్య ఇస్తోమన్నారు. అందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అయితే అందుకు తోడుగా స్కూల్సుకు ఎకామడేషన్ లేకుండాచేస్తే ప్రయోజనంలేదు. ఎకామడేషన్ ఎక్కువ చేయవలసి ఉన్నది. స్త్రీలకు బి.ఎ. వరకు ఉచిత విద్య ఇచ్చే ఏర్పాటు చేస్తే మన రాష్ట్రము ముందడుగు వేసినట్లు అవుతుంది. పురుషులకు మద్రాసు గవర్నమెంట్ ఇచ్చినట్లుగా స్కూల్ ఫైనల్ వరకు ఉచితవిద్య ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. విజయవాడ అగ్నిప్రమాదాలను గురించి ఇంతవరకు చర్చలు జరిగినవి. దానిని గురించి నేను చర్చించదలచుకోలేదు పోలీసులకు తోచిన కేసులే కోర్టులలో పెట్టే పద్ధతి కాకుండా కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ యాక్టు క్రింద కమీషన్‌ను ప్రత్యేకంగా విచారణ చేయటానికి వేస్తే మొత్తం క్రింది నుండి పైవరకు కూలంకషంగా ఎవరెవరు మూలడన్నారో విచారించటానికి వీలవుతుంది. ఇవాళ కోర్టులముందు ఏ కేసులు వస్తున్నాయి? పోలీసులు నిర్ణయించి ఎవరిమీద పెట్టదలచుకొన్నారో, వారికేసులు మాత్రమే కోర్టుకు వస్తాయిగాని, దానికి బాధ్యులుగాఉండి, దూరముగా తప్పించుకొనిపోయినవారి ప్రస్తావనే, ఆలోచనేరాదు. కొబట్టి డిఫెన్స్ పెట్టుకోన్నా, అఫెన్స్ పెట్టుకోన్నా రెండే. వాడిపైన నేరం మోపటం అఫెన్స్. అతడు తప్పించుకోటానికి డిఫెన్స్ తప్పితే. అసలు జరిగింది ఏమిటో తేలదు; న్యాయం దొరకదు; ధర్మం జరుగదు. అసలు జరిగింది

తెలియదు. మన ప్రభుత్వం ఇదివరకు ఒకసారి చేసేశ సంఘంలో డబ్బు తుర్విస్ హోగం అయినవని, కొండాలక్ష్మన్ గారు ప్రగడ కోటయ్యగారు పోట్లాడుకొన్ని సందర్భంలో కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ కమిటీ క్రింద ఒక కమీషన్‌ను వేశారు. అయితే ప్రభుత్వం హైకోర్టుకు వెళ్లింది కనుక ఆ కమీషన్‌ను ఆపామన్నారు. అది అంతటితో ఆగిపోయింది. ఈ కమీషన్స్ క్రింది స్టేట్, సెంట్రల్ గవర్నమెంట్ రెండూ కూడ వేయివచ్చును. అందువల్ల ఇది స్టేటుపయ్యానికి ఎలు ఉన్నది గనుక, యీ విషయంలో కమిషన్ క్రింద ఒక ఎంక్వయిరీ వేయాలని కోరుతున్నాను. ప్లానింగ్ వ్యయం 70 కోట్లకు తగ్గించమని అన్నాడు. సెంట్రల్ గవర్నమెంట్ విషయంలో చాలా డబ్బు దుబారా అవుతున్నది, అది తగ్గించాలని మేము అనేకమారులు చెప్పాము. అయిదు రోజుల క్రిందట టి. టి. కృష్ణమాచారిగారు ఒక ప్రకటన చేశాడు. "నాన్ ప్లాన్, నాన్ డెవలప్‌మెంట్ ఖర్చులు జాస్తి అవుతున్నవి, వాటిని తగ్గించటానికి మీరు ప్రయత్నం చేయాలి" అన్నాను. "మేము కూడ 70 కోట రు.లు తగ్గించటానికి ప్రయత్నం చేస్తున్నాము, మీరుకూడ తగ్గించండి: అని మనకు చెప్పారు. నేను ముఖ్యంగా మంత్రిత్వయొక్క ఆడంబరాలు, తిరుగుతున్న ఖర్చులు తగ్గించుకొంటే, మనం కొంత ఖర్చు తగ్గించుకోగలమని చెబుతున్నాను. ముట్లయిదుల మని జీతాలు పెంచుకోవటం కాకుండా, దేశం ఆడుగున ఉన్నవాడి పరిస్థితి ఏమిటిఅన్నది ఆలోచించాలి, డవలప్‌మెంట్ వర్క్‌ల కన్‌స్ట్రక్షన్ వాటికి ప్లానింగ్‌లో నాలుగిన్నవంతు ఖర్చు పడుతున్నామని సెక్రటరీగారు ఒక సందర్భంలో చెప్పారు. అందులో వన్ ఫిఫ్త్ ఆఫ్ ది ప్లానింగ్ తగ్గించివచ్చు నని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ వాళ్లికొన్నినముచూ వారు ఉపన్యాసం చెప్పారు. అందువల్ల యీ సమస్య ఇవాడే ఉంది. కాబట్ట ఎక్కడెక్కడ ఖర్చులు తగ్గించాలనేది మనం ఆలోచించవలసిన ఆవశ్యకం ఉంది.

ప్లానింగ్ వచ్చేటప్పటికి ఒక్కొక్క ప్రాజెక్టుకు—ఇదివరకు ఉన్నదాని కన్నా ధరలు పెరిగిపోయి నరదువల్ల మనం కట్టలు ధరలు పెంచివందువల్ల డొంగిమార్కెట్‌లో గవర్నమెంట్ కూడ కొనవలసిన దుర్గతి పట్టినందువల్ల 75 కోట్ల రు.లు ఖర్చవుతుందని ఎస్టిమేట్స్ వేసిన నాగార్జున సాగర్‌కు ఇప్పుడు 145 కోట్ల రు. ఆవుతుందని అనుకొంటున్నాము. ఇంకా అది ఎంతవరకు అవుతుందో తెలియదు. అట్లాగే భక్రానంగల్‌కు మొదట 192 కోట్ల రు.లకు ఎస్టిమేట్స్ వేస్తే 350 కోట్లు వరకు పోయింది. ఇన్‌ఫ్లేషన్ ఎకానమీ క్రియేట్ చేసి, ధరలు పెరిగిపోవటమే దీనికి కారణము. మేము ఇంతకంటే మనవిచేస్తాము. సైవర్ ఇరిగేషన్‌లో

మా తాలుకాలో ఒకటి గవర్నమెంటు తీసుకోవాలని అడిగితే—ఎం.ఆర్. పాయ్ గారు అక్కడకు వచ్చి దానికి 80 వేల రు. ఎస్టిమేట్సు వేశారేమిటి, అది ఎక్కువగాఉంది అన్నారు. అందువల్ల అది ఇరిగేషన్ వారికి కాకుండా మైనర్ ఇరిగేషన్‌కు పంపించారు. అప్పుడు రెవెన్యూడిపార్ట్‌మెంటు క్రింద మైనర్ ఇరిగేషన్ వేశే సెక్షన్‌లో ఉండేది వారు దానికి 80 వేలు కాదు: 15 వేలు సరిపోతుంది అన్నారు. ఆ ప్రాజెక్టును ఇప్పుడు గవర్నమెంటు తీసుకొంది. ఇప్పుడు దానికి 6 లక్షల 80 వేల రు లకు ఎస్టిమేషన్ వేశారు. అందువల్ల మనం ఖర్చుచేశామని తృప్తిపడటానికి ఎస్టిమేట్సువల్ల ఇన్‌ఫ్లేటుచేసి ఎంత డబ్బు దుర్వినియోగం చేస్తున్నామో ఆలోచించండి. అందువల్ల దానిని మనం తగ్గించటానికి ప్రయత్నం చేయకలేకపోతే లాభం లేదు. ఉద్యోగాలు అనేకం ఉన్నవి. పెద్ద ఉద్యోగస్థుల జీతాలు పెంచటం ఎక్కువ అయినది. ఉద్యోగస్థులను పెంచటం ఉద్యోగస్థుల జీతాలను పెంచటం చేస్తున్నాము. ఈ విధంగా చేస్తే మనం ఇక ఎకానమి ఎక్కడ అబ్జర్వ్ చేస్తాము? ఎకానమి అంటే—50 మంది జవాన్లను పికపారవేయమంటారు. ముగ్గురు కలెక్టర్లను ఎక్కువ చేయమంటారు. ఇదెక్కడి అన్యాయమో మాట తెలియుదు. ఈ విషయం మార్పు రావాలి. నాలుగవ పంచవర్ష ప్రణాళిక ఆలోచనలో మనము ఉన్నాము. 80 వేల కట్ట రు.లతో నాలుగవ పంచవర్ష ప్రణాళిక తీసుకురావాలని అక్కడ అశోకమెహతా, టి. టి. కృష్ణమాచారిగారు అనుకొంటున్నారు. మన రాష్ట్రములో నాలుగవ పంచవర్ష ప్రణాళిక పెయ్యికట్ట రు.ల వరకైనా ఉండాలనే ఆలోచనతో మనం ఉండకపోతే, ఇవాళ ఉన్న ఆర్థిక విధానాన్ని మనం సరిచేస్తామనే విశ్వాసం నాకు లేదు. మనకు ప్లాన్సువలె సెక్షన్స్, సైడ్ నర్కిల్స్ ఉన్నవి. వారందరు మన రాష్ట్రంలో నాలుగవ పంచవర్ష ప్రణాళికకు పెయ్యి కోట్ల రు.ల అంచనాతోటి ప్లానువేయాలి. అయితే ఆ ధనం ఎక్కడ నుండి వస్తుందనేది నేను మరొకరోజు దానిపై చర్చచేసినపుడు చెబుతాను. గవర్నర్‌గారి ఉపన్యాసంలో ఒక ప్రధాన విషయం చప్పలేకపోయారు. వంద సంవత్సరాలుగా రాష్ట్రానికి పెట్టని కోటగా ఉన్నటువంటి గోదావరి ఆనకట్ట బీటలు వారిపోతే, వారిహృదయంలోకి ఆవిషయం ఏమాత్రం అంటలేదు. ఆ ఆనకట్ట బీటలు వారిపోయిందని ప్రభుత్వము ఒప్పుకొంది. దాని సంగతి ఆలోచించవలసిన అవసరం ఉంది. దాని విషయంలో ప్రభుత్వం ఏమి చేస్తుంది? రేపు సుబ్బారెడ్డిగారు, బ్రహ్మానందరెడ్డిగారు తమ సమాధానంలో యీ విధంగా చెప్పవచ్చును. "మేము ఒక బిల్లు తెచ్చాము; కంట్రిబ్యూషన్ రైతులు ఇచ్చినట్లయితే ముందే వసూలు

చేస్తాము" అని చెప్పవచ్చును. అయితే ఇది కంట్రిబ్యూషన్స్‌తో అయ్యేది కాదు. పావలా, బేడా కంట్రిబ్యూషన్‌తో ఏమవుతుంది? ఈ ఆసక్తత ప్రమాదస్థితి రాబోతున్నది. ఎన్నాళ్లనుండో ఆహారోత్పత్తికి తోడ్పడుతున్న 12 లక్షల ఎకరాల భూమికి నీరు లేకుండాపోయే దురదృష్టస్థితి రాబోతున్నది. కనుక దానిని గురించి ప్రభుత్వం వెంటనే ఆలోచించాలి. మనం గోదావరిపై రైలు బ్రిడ్జితోపాటు రోడ్ బ్రిడ్జి అడిగితే కేంద్ర ప్రభుత్వం కాదన్నది. ద నిమిది యీ ప్రభుత్వం ఏమి చేసింది? దానికి కారణం ఎవరు? దాని రెస్పాన్స్‌బిలిటీ సెంట్రల్ గవర్నమెంటుది కాదు. వారు మొదట అన్నప్పుడు మన గవర్నమెంటు మొట్టమొదట శ్రద్ధతీసుకోకుండా, వారు చూసుకొంటారులే అని వదలిపెట్టేటప్పటికి—తమ ఇంటరెస్టుతో హైవేస్‌ను ఇంకోవేపుకు తిప్పేటప్పటికి, అది నేషనల్ హైవేస్ కాదు కనుక మేము వదలిపెట్టామని కేంద్ర ప్రభుత్వంవారు అన్నారు. ఇప్పుడు మనం కొంత తగ్గి ఇస్తామంటే, వారు మొత్తం భరించమన్నారు. ఆంధ్రులయొక్క అభ్యుదయానికి వ్యతిరేకంగా టి. టి. కృష్ణమాచారిగారు చేస్తున్నటువంటి ప్రయత్నాన్ని అరికట్టక పోతే ఆంధ్రులకు అల్లరి లేకుండా ఏపని జరగలేదని ప్రజలు అనుకొనేస్థితికి మీకు రావటం జరుగుతుంది. నేను సెంట్రల్ గవర్నమెంటును కోరుతున్నాను—మీరు ఆంధ్రులలో అల్లరిని ప్రారంభించవద్దు. మీరు న్యాయం చేయండి. కాదంటారా, ఆంధ్రులు అల్లరి ప్రారంభించక తప్పదు; ప్రారంభించినట్లయితే దాని ఫలితం కేంద్ర ప్రభుత్వం అనుభవించక తప్పదు. కాబట్టి అది ఆలోచించమని కోరుతున్నాను. గోదావరిపై రైల్వే బ్రిడ్జితోపాటు యీ బ్యారేజ్—యీ రెండింటి నిర్మాణం పూర్తిచేస్తే బాగుంటుంది. ఈ రెండూ సెపరేటుగా నిర్మాణం చేయుట తప్పదని చెబుతున్నాను.

భూమిశిస్తు పెంపుదల విషయంలో సత్యాగ్రహము జరిగిన పంగతి తమరు కూడ తెలుసు. ఆ సత్యాగ్రహము విరమిస్తేగాని మేము ఆలోచించము అన్నారు. సత్యాగ్రహము విరమించబడింది. ఇంతవరకు తెల్కుదు తేలాయా, అంటే తేలలేదు. అనేకవాటికి మేము విచారణకు పంపించామన్నారు. విచారణకు పంపిం, వవి కాకుండా ఇంకా ఉన్నవి. చాలా ఎనామలీస్ వచ్చి జిల్లా ప్రజలు భారం పడింది. అవసరం చేయమని మేము కోరామనుకోవడం మేము ఏదో తక్కువ ఇస్తామనుకోవడం అయితే ఆ తక్కువ ఇవ్వటానికి అడ్డం ఏమి తెచ్చినందుకు సత్యాగ్రహం ఉద్యమం అన్నారు. సత్యాగ్రహ ఉద్యమం ఆగిపోయిన తరువాత అయినది. కాని ఇప్పటివరకు ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పుడు మాట్లాడతారో లేదో

అర్థం కావటంలేదు. వెంటనే అది రద్దుచేసే విషయంగాని, లేదా, మీరు ఇచ్చే కన్‌వెషన్స్ ఏమిటో వెంటనే చెప్పాలి. ఈ సందర్భంలో ఇంకో విషయం చెప్పాలి. ఆ రోజు చాలామందిని అరెస్ట్ చేశారు.

ఉద్యమం ఆగిపోయిన తరువాత కొంతమందిని విడుదల చేశారు. సంతోషం. యింకా కొంత మంది ఉన్నారు. ఆ తరువాత fine, in default Confinement అన్నారు. జైలులో అనుభవించారు. ఆ conviction అట్లాగే ఉన్నది, జరిమానా మళ్ళీ వసూలు చేస్తారు. ఆ రెండింటిని రద్దు చేయించాల్సిన పరిస్థితి ఉన్నది. విడుదల చెయ్యము అని మీరు అంటే ఆ వివాదం వేరుగా ఉండేది. కాంగ్రెసు ఉద్యమం చేసినప్పుడు గవర్నమెంటు వాళ్ళు ఒక్కడినీ విడుదల చేయలేదు. విడుదల చేయకపోతే concession ఆలోచించలేదు. గాంధియన్ ఒడంబడికలో మేము అందరినీ విడుదల చేస్తాము అన్నారు. అప్పుడు కాంగ్రెసు వాళ్ళందరినీ విడుదలచేయలేదు, అన్నారు. Political truce క్రింద మీరు విడుదల చేయలేదు కనుక మేము అడగము అన్నారు. మీరు విడుదల చేశారు. విడుదలకు మీరు gesture యిచ్చారు. అందుకు సంతోషము. ఆ సంతోషానికి తోడుగా కేసులన్నీ వివరంగా వివరించి మళ్ళీ ఆ పురిటికంపు లేకుండా ఉండేటట్లుచేయవలసిన అవసరం ఉన్నదని చెపుతున్నాను. రాష్ట్రంలో లంచగొండితనం ఉన్నది. లంచగొండితనం యెక్కడ లేదు అంటారు? ఈ లంచగొండితనం ప్రభుత్వం వంచాయితీనమితులదగ్గరనుంచి ప్రారంభిస్తే, ఉద్యోగస్థులు అధికారాలలో ప్రారంభిస్తే ఓటర్లు తమ ఓటుదగ్గర ప్రారంభిస్తే మనం దానిని బలపరచే అధికారాన్ని, అన్నిచోట్ల ఉపయోగిస్తున్నాము, నాకు ఒక్కొక్కసారి అనుమానం వస్తుంది. కాలికి ఊపువస్తే కాలివేలు నరికినాము. బాగానే ఉన్నది. చెయ్యి విరిగిపోవడానికి తయారైతే, దానికి అది amputation చేశాము. బాగానే ఉన్నది. అవలు తలకాయకే వస్తే ఏమి చేయాల్సివస్తుంది? అనే దిగులుతో ఉన్నాము. డాక్టర్ అయినా దానికి వివారణోపాయం చెప్పలేడు. ఆమనిషిని అవతల పారేయమంటాడు. ప్రభుత్వం శిఖరంలో ఉన్నవాళ్ళకే ఈ లంచగొండి ఆలోచనలన్నీ ఉండేటప్పటికల్లా ఏమిచేయాలో మాకు తోచలేదు. అయితే యిప్పుడు ఉన్న democracy లో ఈ ప్రభుత్వ విధానం దానితో ఉన్నది కనుక ఏవరూ పారేసే స్థితిలేదు. అక్కడ లాల్‌బహదూర్ శాస్త్రిగారు, నందాగారు ప్రతి నిముషము కూడ వెళ్ళిపోవాలి వెళ్ళిపోవాలి అంటున్నారు. అయితకు వా అభినందనలు. కాని అయనను పిచ్చివాడిక్రింద జమకడుతున్నారు. అధమస్థాయిలో ఉద్యోగి ఉమ్మి,

ఉన్నదని చాలమంది అన్నారు. sincerity of purpose, aim ఉన్నచాడు ఈ దేశంలో యిప్పుడున్నటువంటి పరిస్థితులలో పిచ్చివాడిక్రింద లెక్క philosopher గా ఉన్న వాడు పనికిరానివాడిక్రింద వస్తాడు. లంచగొండితనం, అధికార దుర్వినియోగం యెక్కువై పోతున్నవి. మా జిల్లాలో మా అధికారి యెవరో మాకు తెలియదు. మా కలెక్టరు యెవరో మాకు తెలియదు. యెవరిని అడిగినప్పటికిని ఆయ్యా, వెంగళరెడ్డిగారు చెప్పాలిఅంటారు. కలెక్టరుదగ్గరకు పోయినా అదేమంటాడు. అంధ్రరాష్ట్రానికి Chief Minister ప్రకాశంగారా? నీలంసంజీవరెడ్డిగారా? గుంటూరుజిల్లాకు వెంగళరెడ్డిగారా! Chief Minister, లేకపోతే, Chief Minister గా Create చేశారా? మాకు యింతవరకు అర్థంకాలేదు. యెవరిదగ్గరకు వెళ్ళి అడిగినప్పటి అయ్యా, వెంగళరెడ్డిగారిని అడిగారా అంటారు వాడికి ఉద్యోగం కావాలి అని అడిగితే వెంగళరెడ్డిగారిని అడిగినారా? transfer సంగతి అడిగినా వెంగళరెడ్డి గారిని అడిగినారా అంటారు. ఇదెక్కడి సంగతో మాకు తెలియలేదు. పోనీ వారే ఒక dictator అయితే వైస్రాయ్‌గా appoint చేస్తే ఇంగ్లండు గవర్నమెంటు నడిచినట్లుగా అప్పటినుంచి ఆ administration నడుస్తుంది. ఆ అధికార దుర్వినియోగం అనేది, దేనికిపడితే దానికి ఉపయోగపడడం చాల అన్యాయం. ప్రభుత్వం హెచ్చరికగా చూడకపోయినట్లయితే జనానికి ప్రజాస్వామిక ప్రభుత్వం పైన ఉన్న విశ్వాసం తగ్గిపోతుంది. పరిపాలన సంస్కరణల కమిటి వేశాము అన్నారు. బాగానే ఉన్నది. ఆ కమిటీ ఏమిచేస్తున్నది అనేది point. ప్రధానంగా దానికి ఒక పని చెప్పాము. లంచానికి సంబంధించినది ఆలోచించమన్నాము అన్నారు. మనరాష్ట్రంలో Vigilance Commission అని వేశారు. శేషాచలపతిరావు గారిని appoint చేశారు. లంచాలగురించి యిన్ని అప్లికేషన్స్‌వస్తే ఆలోచించమని పంపించాము అంటారు ఏమిటి? ఎవరికి పంపించాలి? ఈ గవర్నమెంటు అక్కడికి పంపించరాదు. మళ్ళీ ఆయనకు పంపించాలి. దీనికోసం నందాగారు ఒక పద్ధతి అవలంబించారు. ఎవరయినా ఉండేటట్లయితే ఒక గంటసేపు వాదగ్గరకు రమ్మన్నారు, ఆపద్ధతి ఏమైనా అవలంబిస్తారా? అసలు యింతవరకు తేలలేదు. ఆ administration ఏమిటో, ఆ ఆఫీస్ ఏమిటో, ఏమి చేయాలో ఆ procedure యింతవరకు చెప్పలేదు, చేసిన వాటికి substantial గా విచారణ కావాలి అన్నారు. ఇక్కడ ఒక విషయం చెప్పాలి. సెషన్స్ కోర్టులోకూడ case prove కాకుండా ఉంటే ఆ case ను ఎవరైనా పైటపెట్టేటట్లయితే, approver గా వస్తే రక్షణ యిస్తారు. మన గవర్నమెంటు ఎవరైతే సాక్ష్యం చెప్పడానికి వస్తారో,

వాడికి ముంసు శిక్ష చెపుతారు. నిన్న శాసనసభలోనే వచ్చినది. హెడ్‌మాస్టర్ గారి విషయంవస్తే ఆయనమీదకూడ చర్య తీసుకుంటాము అని చెప్పారు. అందువల్ల ఎవరైతే petition యిస్తారో వారికి immunity యిచ్చే పద్ధతి ఉంటేనే మనకు ఎక్కువ వివరాలు వస్తాయి లేకపోతే రావు. ఈ Evluation Committee 12 రిపోర్టులు యిచ్చారు అంటున్నారు. అవి యిస్తే ఆలోచించడానికి వీలు అవుతుందని చెపుతున్నాను. Tobacco release కాలేదని మేము మనవిచేశాము. దానిని ప్రభుత్వం యింతవరకు ఆలోచించలేదు. అవి అట్లాగే ఉన్నాయి. అధ్యక్షా, సంతోషమైనవిషయం చెప్పారు. దుఃఖ వార్త అయింది. ఎట్లా అంటే — సంజీవరెడ్డిగారు కేంద్రమంత్రి అయినారు. ఉక్కు మంత్రిగా వచ్చారు యిక్కడికి. మన ఉక్కు ఫ్యాక్టరీ వస్తుందని చెప్పారు. ఆ మరురోజు paper లో యిది గోవాకు పోయిందని చెప్పారు. వారి మాట నమ్ముదామా, వీరిమాట నమ్ముదామా, మనకు ఏమీలేదని అనుకుందామా? దీనివిషయంలో చాల తీవ్రమైన వ్యవహారం చేయవలసిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను. నిర్వాసితుల విషయంలో బెంగాల్‌నుంచి వచ్చినవారిని గురించి చెప్పారు. బర్మానుంచి వచ్చినవారు రిక్కులేకుండా ఉన్నారు. వాళ్ళ విషయం వెంటనే ఆలోచించవలసి యున్నది. మన శాసనసభ చేసిన తీర్మానం ఒకటి ఉన్నది. సేలంలో ఉన్న ఆంధ్రులకు రక్షణ కావలసిన అవసరం ఉన్నది. వేవనపల్లె మొదలైనవాటి విషయంలో పటాక్కర్ award మీద ఒక తీర్మానంచేశాము. ఆ తీర్మానం యింతవరకు అమలు జరిపనిదే మద్రాసు గవర్నమెంటు సేలం జిల్లాను divide చేసి ఆంధ్రులను ముక్కలు ముక్కలుచేసి ఏనాటికి ఏ census లోకూడ రాకుండా ఉండడానికి ప్రయత్నంచేస్తున్నది. ప్రభుత్వం ఆ తీర్మానము అమలుజరిగేంతవరకు ఇవ్వాళ జిల్లాను విభజించి ఆంధ్రులకు ఉన్న minority rights పోకుండా రక్షించేందుకు ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను. మనం అందరంకూడ పండితనెహ్రూ గారికి యివ్వగలిగినటువంటి memory — నిజానికి మన జీవితంలో ఆ సోపలిజమునకు నిజాయితీకి, moral character కన్న యివ్వలేము. ఇప్పుడు కేంద్రంలో వారి మెమోరియల్‌కు ఒక కమిటి వేశాము అన్నారు. వానికోసం చందాలు వసూలుచేస్తున్నారు. మనం అందరముకూడ మన చేతనైనంతవరకు యివ్వాల్సిన అవసరం ఉన్నది. అందువల్ల నాయొక్క చిన్న లెక్కలో 11రి రు.లు యిస్తాను. అది రేపు నేను కమిటీకి పంపిస్తాను అని చెపుతున్నాను. డబ్బు రూపంగా last gratitude మనం pay చేసేది ఇది ఒక్కటే Life లో అది కాదు.

ఈదేశానికిసోపలిజం, సేవ ఈరెండు ఉన్నప్పటే ఆయనకు చూపిస్తాము. ఇన్నాళ్ళ నుంచి శాయిమేకు పడకుండ ఉండడానికి, బండి తగిర్రిందులు కాకుండా ఉన్నది, ఆయన వల్లనే. ఆయన వెళ్ళిపోయినతర్వాత ఈ సోషలిజమును, democracy ని ఎవరు రక్షిస్తారు అనే అనుమానం ఉన్నది. ఒక పార్టీ నియంతృత్వం కాదోయే ప్రమాదం కంటికి అవుపడుతున్నది. Uncontested elections. Nominations ఎత్తి పారేయడి అనే పద్ధతి వచ్చేటట్టుకల్లా.—నేడు క్రిందమంచి indirect elections ప్రారంభించాలనే ఆలోచన ఉన్నది. Indirect election పనికిరాదు. Legislators కు direct elections ఉండాల్సినదే. ఏదైనా federal government సంపూర్ణవిధానం వెరగాలి. అనాడే నిజమైన లాభాలు సమర్పిస్తాము అని చెపుతున్నాను తమరు చాల శ్రమ యిచ్చినందుకు క్షమించమని కోరుతూ యింతటితో శెలవు తీసుకుంటున్నాను

శ్రీ పి శాపయ్య (తిరువూర్) అధ్యక్షా, గవర్నరుగారు తమ ప్రసంగాన్ని మన దేశాన్నే కాకుండా ప్రపంచం అంతటినీ కూడ దుఃఖ సాగరంలో ముంచిన మహా నాయకుని నిర్యాణానికి శ్రద్ధాంజలి ఘటించుతూ ప్రారంభించడం ఎంతో గమనించదగిన విషయం. వారికి శ్రద్ధాంజలి ఘటించడం అంటే—వారు ఏ democratic socialism ద్వారా ప్రపంచాన్ని ఉద్ధరించాలని అమకున్నారో దానిని తప్పకుండా చూచుకుంటూ, ఆదారి వదలకుండా మనదేశాన్ని ముందుకు తీసుకుపోవడమే ఆయన ఆత్మకు శాంతి కలుగజేయడము కనుక మనదేశంలో ఉండే 40 కోట్ల మంది ప్రజలుకూడ ఆవిధంగా నడుస్తారని, నడవడానికి ప్రయత్నం చేస్తారని నేను ఆశిస్తున్నాను.

గవర్నరుగారి ప్రసంగములో రెండవస్థానంగా విజయవాడలో జరిగిన గృహదహనాలకు సంబంధించి వున్నది. నేను కృష్ణాజిల్లాలోని ఒక వెనుకబడిన వర్గమునకు ప్రతినిధిని కావడంచేత గృహదహనాల విషయంలో కొంత మాట్లాడడం అవసరమనుకుంటున్నాను. గవర్నరుగారి ప్రసంగముపై అభివందన తీర్మానమును ప్రవేశపెట్టిన డాక్టర్ టి. వి. యస్. చలపతిరావుగారు ఆవిషయంపై చాలా సమగ్రంగా మాట్లాడారు. ఇంకేమీ దానిపై మాట్లాడవలసినది లేదు. వాటిని ఆపుటకొరకు ముఖ్యమంత్రిగారు అక్కడికివెళ్ళడం, ఐ. జి. గారిని రప్పించడం పోలీసును ఎక్కువచేయడం దాదాపుగా ప్రజలలో భయాన్ని పోగొట్టడానికి ప్రయత్నించడం జరిగింది. ఒక విజయవాడ పట్టణంలోనే, గాకుండా, కృష్ణా

జిల్లాలలోని అన్ని గ్రామాలలోని ప్రజలు భయభ్రాంతులకు గురియైన యీ గృహదహన ఘోరకాండ కొంత ఆపుజేయడానికి అవకాశం కలిగింది. ప్రత్యేకం దాని కొరకు అగ్నిమాపకదళాలను తీసుకొచ్చి పెట్టారు. అందుకు చాలా సంతోషం. అయితే ఈ గృహదహనకాండ ఒక్క విజయవాడలోనేగాక, కృష్ణాజిల్లాలలోని కొన్ని గ్రామాలకు, వేసవికాలం కావడంవల్ల, వ్యాపించకుండా వుండలేదు. అయితే విజయవాడలో జరిగినదానికి, వీటికి సంబంధంలేదని ముఖ్యమంత్రిగారు చెప్పారుగాని, యిది ఒక కార్యక్రమం ప్రకారం జరుగుతున్నది గనుక గ్రామాలలోనికికూడా వ్యాపిస్తుందని కృష్ణాజిల్లాలలోని ప్రజలంతా భయభ్రాంతులైనారు. అందువల్లనే మేము యిదివరకు అప్పుడప్పుడు తమద్వారా ప్రభుత్వానికి మనవి జేస్తూ వచ్చాము. గ్రామాలలో ఎక్కువగా పూరియిళ్లు వుంటాయి కాబట్టి, వేసవికాలంలో ప్రజలను యీ ప్రమాదాలనుండి రక్షించేనిమిత్తం ప్రతి తాలూకా హెడ్ క్వార్టర్సులోనైనా ఒక అగ్నిమాపకదళాన్ని ఏర్పాటుచేస్తే ఆయాచుట్టు ప్రక్కల గ్రామాలకు సౌకర్యంగా వుంటుందని చెబుతూ వచ్చాము. కనుక యిప్పటి పరిస్థితులను చూపినతర్వాతనైనా ముందు ముందు యిట్టి ప్రమాదాలు జరుగకుండా వుండేవిమిత్తం ఆవిధమైన సౌకర్యాలు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇకగవర్నరుగారి ప్రసంగములో విద్యగూర్చి ఎక్కువగా చెప్పారు. మన ప్రభుత్వం విద్య విషయంలో చాలా ముందంజవేస్తున్నదనేవిషయం అందరూ అంగీకరించవలసినదే. అయితే విమర్శలుచేసేవారు ఎన్ని విమర్శలుచేసినా వాటికి ఆధారం యేమీవుండదు. గవర్నరుగారి ప్రసంగంలో విద్యగురించి ఎన్నో విషయాలు చెప్పారు. బాలికలకు సెకండరీ విద్యవరకు ఉచితంగా ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయం. స్త్రీ విద్యను అభివృద్ధిచేస్తే కుటుంబమంతటిలోనూ విద్య వుంటుందనేది గమనించవలసిన విషయం. ఆవిషయంలో మన ప్రభుత్వం ముందంజవేసినది. మనదేశం బీద దేశం. అనేకమంది బీదవారవడం వల్ల చదువుకొనడానికి అవకాశంలేకపోతున్నది. అందువలన బాలురకుకూడా సెకండరీ విద్యవరకు ఉచితంగా గరపడానికి ఏర్పాట్లు ప్రభుత్వం చేస్తుందని ఆశిస్తున్నాను.

ఐ.ఏ.ఎస్, పీజు, స్కాలర్‌షిప్పులవిషయంలో వైనుకబడిన తరగతులవారికే అనికాకుండా అయాకుటుంబాల ఆర్థికపరిస్థితిని ప్రాతిపదికగా తీసుకునిఏర్పాట్లు

చేశారు. 1500 రూపాయలకు లోపల ఆదాయం వున్నవారికి స్కాలర్‌షిప్పు లభ్యంకావడానికి అవకాశం వున్నది అన్నారు. అది చాలా కొద్దిమొత్తం NGO's యితర చిన్న చిన్న ఉద్యోగులకు నెలకు వేతనం 125 రూపాయిలు వచ్చేవారికి అందుబాటులో యుండదు. వారు 125 రూపాయలలో వారు తమ సంసారాన్ని ఏవిధంగా పోషించుకొనగలరో తమకు తెలియనిదికాదు. అయిదురుగు గనుక కుటుంబంలోవుంటే యీరోజుల్లో ఆనసంసారం ఎలా గడుస్తుందో తమరే ఆలోచించండి. అందువలన యీ పరిమితిని 2 వేలో 2,500 రూపాయిలో వెడితే వారికి యీ సౌకర్యం లభ్యమై చాలామంది సంతోషించడానికి అవకాశం వుంటుంది. ఆవిధంగా ప్రభుత్వం ఏర్పాటుచేస్తుందని ఆశిస్తున్నాను.

నీటి పారుదల విషయంలో మన ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ తీసుకుంటున్నది. అనేక పెద్ద, చిన్న ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకుంటున్నాం. కొన్ని చిన్న ప్రాజెక్టులు పూర్తి అయి ఫలితాన్నికూడా యిస్తున్నవి. ఈ సందర్భంలో తమద్వారా ప్రభుత్వానికి ఒక విన్నపం చేయవలచుకున్నాను. నా నియోజకవర్గం పూర్తిగా యిదివరకు జమీందారీ ప్రాంతం. అప్పుడు వంద ఎకరాల ఆయకట్టుకు ఒక చిన్న చెరువు వుండేది. ఇప్పుడు దానిక్రింద 400 ఎకరాలవరకు ఆయకట్టు పెరిగింది. కాని, ఆ చెరువులు, ఆనకట్టలు, లోతుచేయక, మరమ్మతులులేక పడివున్నాయి. తత్ఫలితంగా ఆయకట్టుకు నీరు లభ్యంకావడంలేదు. అందువలన అక్కడ ఒక సంవత్సరం పండితే రెండు సంవత్సరాలు ఎండిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. కనుక ప్రభుత్వం యీవిషయంలో ఎక్కువ శ్రద్ధతీసుకుని నీటి పారుదల సౌకర్యాలు సక్రమంగా వుండేట్లు చేయవలసిందిగా కోరుతున్నాను. చెరువులు, బండ్స్ మరమ్మతువిషయంలో తప్పక ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ తీసుకోవలసివున్నదని, తమద్వారా మరొకసారి మనవిచేస్తున్నాను.

ఇక వైద్యసౌకర్యాలవిషయమున్నది. వైద్యకళాశాలనంకేకం ఏర్పాటు చేసుకుంటున్నాం. సమితులలో ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఏర్పాటు అవుతున్నాయి. ఎన్ని ఏర్పాటయినప్పటికి, వైద్య పదుపాయాలలో చాలా లోపాలు కనిపిస్తూనే వున్నాయి. ఈ పరిస్థితులలో కనీసం [illegible] 50 లేక 60 మైళ్ళదూరంలోవుండి [illegible]

ఆతర్వాత వైద్యానికి రావడం కష్టమైపోతున్నది. దీనిని ఏర్పాటుచేయడానికి యెంతో డబ్బు కావలసినమాట వాస్తవం అయినప్పటికీ, ప్రభుత్వం యీవిషయంలో శ్రద్ధతీసుకుని ప్రతి తాలూకా హెడ్ క్వార్టర్సులో ఒక ఏక్స్‌రే ప్లాంటును ఏర్పాటుచేయడానికి ప్రయత్నించవలసిందిగా తమద్వారా మనవిచేస్తున్నాను. ఆరోగ్యం ముఖ్యమనేవిషయం ప్రభుత్వానికి తెలియనిదికాదు. చేస్తున్నారు, చేయడంలేదనికాదు. అయితే ఆసౌకర్యాలు ప్రజలకు చాలడంలేదు. ప్రత్యేక శ్రద్ధ వైద్యం విషయంలో తీసుకొనవలసినదిగా మరొకసారి కోరుతున్నాను.

ఉన్నికన్ కమిటీ రిపోర్టులో కరణం మొదలైన గ్రామోద్యోగులగూర్చి చెప్పారు. యెంతవరకు వారి సూచనలు అమలుజరుపుతారో యోచించవలసి వున్నది. అయితే ఈ సందర్భంలో ఒక విషయంమాత్రం చెప్పవలసివున్నది. శిస్తు వసూళ్ళగూర్చి అనేకసార్లు మేము చెబుతున్నాము. రైతులకు pass books యిచ్చారు, pass books కొనమన్నారు. రైతులు కొన్నారు. వారికి వున్న భూమి, దానిపై శిస్తు, సెస్సు మొదలైన వివరాలన్నీ అందులో పొందు పరచాలి. కాని కరణాలు ఆవిధంగా చేయడంలేదు. తహసిల్దారు, రెవిన్యూ యినస్పెక్టరు, చివరికి కలెక్టరుకు చెప్పినా వారు ఆ పుస్తకాలలో వివరాలు వేయడంలేదు. దీనివల్ల రైతులు అనేక యిబ్బందులకు గురి అవుతున్నారు. లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంకులు, క్రెడిట్ సొసైటీలు వున్నాయి. అందులో రైతులకు అప్పులు యిస్తున్నారు. ఆసమయంలో రైతుల ఆస్థివివరాలు వారు అడుగుతున్నారు. కరణంమాత్రం ఆపుస్తకాలలో ఆ భోగట్టా యేమీ వ్రాయడం లేదు. ఎంత భూమి, యెంత శిస్తు, మొదలైన వివరాలులేనిదే వారు రైతులకు అప్పులు యివ్వడానికి అవకాశం వుండదు.

కాస్తో, కూస్తో కరణానికి ముట్టచెప్పితేగాని భోగట్టా రావడంలేదు. pass book ఉన్నట్లయితే, కరణాల దగ్గరకువెళ్ళి ప్రాధేయపడనక్కరలేకుండా, రైతులకు తప్పకుండా అప్పులు తెచ్చుకోడానికి సౌకర్యం గలుగుతుందిగనుక ఆసౌకర్యం కలుగజేయవలసిందని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :- అధ్యక్షా, నెల్లూరుజిల్లా మహాపురుషుడు, మహోత్తముడు ఆయన కాలంలోనే మనదేశాన్ని ఉన్నత స్థానానికి తీసుకువెళ్లడానికి కృషిచేశాడు, మన దేశప్రజలు వారినెంతో కొనియాడి ఉన్నారు. అయితే ఆ నెల్లూరుజిల్లా వాసులలోనే 19వ శతాబ్దంలోనే భారత స్వాతంత్ర్యానికి

విధంగా నష్టం జరిగిందో తెలియచేయువలసి వున్నది. ప్రభుత్వంగారు తమనిజరిగా రైతాంగానికున్న హక్కులను రక్షిస్తారని అనుకున్నాము కాని, దానికి వ్యతిరేకంగా 19వ రాజ్యాంగ సవరణ ద్వారా రైతులకున్న ఎట్టా హక్కులు కూడా పోయేటట్లు చేశారు. దానికిమాత్రం చాల విచారిస్తున్నాము.

మంత్రులు శాసన సభ్యుల ఎడల ఎట్లా వ్యవహరిస్తున్నారో మీ దృష్టికి తెస్తున్నాను. శ్రీ రుక్మారెడ్డిగారు శాసన సభ్యులు. వారు శ్రీ చెన్నారెడ్డి గారికి వస్తున్నానని ముందే తెలిపారు. వారికి interview time కూడ fix చేశారు ఆ సమయకు వెళ్లి 10 నిమిషాలు — 15 నిమిషాలు కూర్చున్నారు. కాని వారిని చూచే అతీగతీలేదు. మరొక 5 నిమిషాలు కూర్చుని తిరిగి వచ్చేశారు. ముందుగా interview fix up చేసుకొని M. L. A. వెడితేనే పోనీ యింకొక 5 నిమిషాలలో చూస్తారని చెప్పేవారుకూడ లేకపోతే యిక సామాన్య ప్రజలను మంత్రులు ఎట్లా చూస్తారో మీరే అర్థం చేసుకోవాలి. ఇలాంటి behaviour సరైనదికాదని వారికి మనవి చేస్తున్నాను. M. L. As. కు సామాన్యమైన మర్యాద అయినా చేయడానికి వారు సంసిద్ధంగా వుండాలని కోరుతున్నాను. ప్రణాళికలకు సంబంధించి ఒక మాట చెప్పవలసివుంది. ఈ పరిణాళికలవల్ల దేశాన్ని ఉద్ధరించబోతున్నామని కాంగ్రెసువారు, మంత్రులు చెబుతున్నారు. ఈ పరిణాళికలవల్ల కలిగిన ఫలితాలను రెండు మూడుగా వర్ణింపవచ్చు. 1951లో పరిణాళికను చేపట్టిన తరువాత 5—6 families వారు 8.50 కోట్ల రూపాయలు ఆర్జించుకున్నారని తెలుస్తోంది. ఈ 5, 6 మందిని విడిచిపెట్టితే కాంగ్రెసు పరిపుష్టి హయాములో యీ పరిణాళికలు అమలు చేసిన తరువాత జరిగినదేమంటే ఒక కొత్త వర్గం వచ్చింది.—కాంటాక్టర్లు, లైసెన్సు దారులు, permit holders యీలాంటి వారు 6, 7 ఏండ్లలో నిలభంగా లక్షలు సంపాదించుకోడానికి వీలు కలిగింది. ఇది కాదని ఎవ్వరూ చెప్పలేరు. Statistics తీసుకుంటే యింతకు ముందు ఏమాత్రం ఆస్థిపాస్తులు లేనివారుకూడ లక్షలకొలదీ సంపాదించుకొన్నారని తెలుస్తోంది. పూర్వం గొప్పవారిని ఎవరివి అనేవారంటే—ఎక్కువగా త్యాగాలు చేసినవారినీ జైలుకు వెళ్లినవారినీ, ఆస్థిపాస్తులు పోగొట్టుకొన్నవారినీ —అనేవారు. కాని, యీనాడు కాంగ్రెసు పరిపుష్టంలో ఎవరు తక్కువ కాలంలో ఎక్కువ bus routes సంపాదించుకొన్నారో, ఎవరు ఎక్కువ మేడలు కొనుక్కున్నారో, ఎక్కువ factories పెట్టి ఎక్కువ లక్షలు గడించారో వారు గొప్పవారు అయ్యేస్థితి వచ్చింది. ఈవిధి దినదినానికి వృద్ధిపొందుతోంది. కాని

సభివృద్ధిచేయడానికేనా యీ పర్మిట్లాకిలు అనేది ఆలోచించాలి. ఈనాడు లంచ గొండితనం గురించి అందరూ చెబుతున్నారు. దీనిని నిర్మూలించ డానికి నందా గారు ప్రయత్నం చేస్తున్నారని వింటున్నాము. చాల సంతోషమైన కార్యమే. లంచగొండితనం గురించి అందరూ ఉద్యోగస్తులమీద పడుతున్నారు. వారిలో వుంటే తప్పనిసరిగా లేకుండా చేయవలసిందే. కాని అంతకంటే ఎక్కువగా ప్రజా సేవ చేస్తున్నామని చెప్పేవారిలోను, మంత్రులలోను, శాసన సభ్యులలోను రాజకీయ నాయకులలోనూ వుంది. పిరంతా లంచాలు తీయడంలేదా ? ఎక్కువగా ఆర్జనలు చేయడలేదా? ప్రజాసేవకోసం ముందుకువచ్చి ప్రజలకు దండాలుపెట్టి అధికారం సంపాదించి దుర్వినియోగం చేసేవారిపై ముందుగా చర్యతీసుకోక పోతే ఉద్యోగస్తులమీద తీసుకున్నంత మాత్రాన లాభం ఏమిటి? M. L. As. మంత్రులుగా వున్నవారు, రాజకీయ నాయకులుగా వున్నవారు లంచాలు తీసు కుంటూ మమ్ములనుమాత్రం శిక్షించినందువల్ల ఏమి ప్రయోజనం అంటున్నారు. వారికి ఏమి చెబుతాము? అసెంబ్లీ సభ్యులు, పార్లమెంటు సభ్యులు—సభ్యులుగా వచ్చేసరికి వారి ఆస్థిపాస్తులెంతో, సభ్యులైన తరువాత ప్రతిసంవత్సరం వారిఆస్థులు ఎంతెంత అయ్యాయో ప్రభుత్వానికి సమర్పించేటట్లు ఎందుకు చేయకూడదో నాకు అర్థంకావడంలేదు. మంత్రిలేకాదు, మంత్రుల బంధువులు, స్నేహితులు కూడ అధికారాలు చెలాయిస్తున్నారు. మంత్రిగారి బావమరిదికి, తమ్మునికీ, స్నేహి తునికీ అధికారం ఉన్నది. ప్రజలు మంత్రుల కంటే ముందు పిరిదగ్గరకు వెళ్లాలి. వారు యీ విధంగా డబ్బు సంపాదించు కొంటున్నారు. దీనిని తప్పనిసరిగా అరికట్టాలి. లేకపోతే యీ అవినీతి పోదు. దేశంలో political corruption అభివృద్ధి చెందుతోంది. మనం చేస్తున్న శాసనాల వల్లనే political corruption ఎక్కువగా పెరుగుతోంది. ఇప్పుడు three tier system పెట్టారు. మూడంతస్తుల మేడ. ఇది దేశాన్నంతా కలుషితం చేస్తున్నది. దేశాన్నంతా అవినీతికరంగా చేస్తు న్నది. పంచాయతీ ఎన్నికలలో యిదివరకు కర్రపట్టను వుండేదికాదు. పంచాయతీలు పంచాయతి సమితులకు జోడించారు. సమితులను జిల్లాపరిషత్తులకు జోడించారు. అప్పుడే లంచగొండితనానికి పునాదులు వేసినట్లయింది. పంచాయతీలో వార్డుకు మెంబరుకావడానికి 200 నుంచి వేలరూపాయల వరకు ఖర్చుచేస్తున్నారు. పంచాయతి ప్రశిడెంటుఅయిన వెంటనే సమితిప్రశిడెంట్లు కాగోరేవారు వారినిబస్సులలోకూర్చో పెట్టి మైసూరో, బెంగుళూరో, శ్రీరంగమో, మధురో తీసుకుపోతున్నారు, విజయ వాడలో వున్నవారు హైదరాబాదుకో మరోకచోట్లకో తీసుకుపోతున్నారు, వారం

దరికీ సాధ్యమయి పోయిస్తున్నారు. వేల రూపాయలు ఖర్చుపెట్టగలవాడు, Political corruption విపరీతంగా పెరిగిపోతుంటే ఏమీ చేయలేని చేస్తామనడానికి ఆస్కారం ఎక్కడ వుంది? నంచాగారు, శాసనసభ్యులు, పార్లమెంటులలో వున్నవారు, ప్రతిపక్షంలో వున్నవారు-అందరూ ప్రియమైన నోవా యీ కర్రను నిర్మూలించడానికి వీలవుతుందా? సాధ్యం కాదు. ఉన్న విధానాలు మార్చాలి. ఒక్కొక్క విధానం తప్పుడు పంథాకు, అవినీతికి దారితీస్తుంటే అలాంటి విధానాలు మార్చకపోతే వాటివల్ల వచ్చే ఫలితాలకు వీలులేదు. ముందు మనం ఆటంకపరచ లేము పంచాయతీ రాజ్—యీ three tier system తీసేయాలి పంచాయతీలు తమకుతాము ఎన్నుకోనేట్లుచేసి జిల్లాపరిషత్తులకు adult franchise మీద direct elections పెట్టితే యీ corruption వుండదు. ఈ పంచాయతీ సమితులు అనవసరం. వాటిని రద్దుచేయాలని కోరుతున్నాను.

విద్యకు సంబంధించి రెండు ముక్కలు చెబుతాను. ఇంతవరకు ఒక uniformity లేకుండా వుంది. Secondary Schools, Higher Secondary Schools, Multipurpose Schools 3 రకాలైన schools పెట్టి—వారంతా కాలేజి కోర్సుకు వచ్చేసరికి seats ఎలా పంచాలో అర్థం కాకుండా వున్నది. విద్యావిషయంలో ఒక విధమైన పద్ధతి ప్రవేశ పెట్టలేక పోయారా అనేది ఆలోచించాలి. ఒకే విధానం వుండేటట్లు చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

స్త్రీ విద్యను ప్రభుత్వంవారు ప్రోత్సహిస్తున్నారు. అందుకు అభినందించాలి. ఆడబిడ్డలు S. S. L. C. చదవాలంటే వారికి వేతనాలు వసూలుచేయకూడదు అన్నారు. అది మంచిదే, కొన్ని ప్రియివేటు స్కూల్సులో ఈ ఉత్తర్వు వచ్చిన తరువాతకూడా బాలికలకు వేతనాలు వసూలుచేస్తున్నారు. ఏందువల్లనో ప్రభుత్వం విచారిస్తారా? ఎందువల్లచేస్తారు? ప్రియివేటు స్కూల్సునడపడానికిసాధ్యం కాకపోతే కాంపెన్సేషన్ ఇవ్వడానికి ప్రభుత్వం పూనుకోవాలి. ఆ విధంగా కాంపెన్సేషన్ ఇచ్చినప్పుడు వారుకూడా బాలికల నుంచి తీసుకోవడానికి వీలులేకుండా ఉంటుంది. వాకువచ్చిన information నుబట్టి వివేకవర్ధనిలోను కేశవ మెమోరియల్‌లోను ఈ సంవత్సరం కూడా బాలికలనుంచి వేతనాలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం ఆర్డరు ఉన్నప్పటికికూడా ప్రియివేటు మానేజిమెంటు జీతాలు వసూలు చేస్తున్నారంటే నష్టం వస్తుందనే భయంచేత కాదా! వారికి కాంపెన్సేషన్ ఇచ్చే పద్ధతి పెడితే తప్పకుండా వేతనాలు లేకుండా చేస్తారు. అందువల్ల ఆడబిడ్డలు ఎక్కువగా చదువుకోడానికి వీలుంటుందని నేను నమ్ముతున్నాను.

Mr. Deputy Speaker : Is it the information of this year?

Sri P. Rajagopala Naidu : Yes, Sir.

Mr. Deputy Speaker : I will try to correct it.

(శ్రీ పి. రాజగోపాలనాయుడు. గవర్నరుగారి ఎడ్రెసులో ప్రధాన విషయాలు ఉండాలి. గవర్నరుగారు పాలసీ స్టేటుమెంటు ప్రకటిస్తున్నారు. ఆవిధాన ప్రకటనలో బంజరుభూములు పంపకం గురించి లేదు. శిస్తు తగ్గింపుగురించి లేదు బంజరుభూములగురించి చెప్పాలంటే పెద్ద కథగా ఉంటుంది. ఎన్నో సంవత్సరాలుగా బంజరుభూములను పంచుతామని చెబుతూనే ఉన్నారు. దానిని రావణాసురుని కాష్ఠంమాదిరి ఆరకుండా పెట్టుకోవాలి. రెండు సంవత్సరాలలో మరల ఎన్నికలు వస్తాయి. ఎన్నికలు వచ్చేముందు బంజరుభూములను పంచుతామని అంటేనే పేదవారి ఓట్లు తీసుకోవడానికి వీలుంటుంది. ఎన్నికలు వచ్చినపుడు బంజరుభూములను పంచుతామని ప్రచారంచేయడంకోసం ఎన్నికల ప్రణాళికలో వ్రాసుకుంటారు. ఎన్నికలకోసం! బంజరుభూముల పంపకం ఏ ఎన్నికలకు తరుగకూడదు. ఏదో ఒక మిష కావాలి, సైనికులకోసం పట్టాలు ఇవ్వకుండా పెట్టుకొన్నాం అన్నాగు, ఎంతో agitation వచ్చింది. లక్షలాది పేద ప్రజానీకం ఆందోళనచేసారు. ప్రభుత్వం ఆలోచించిందా ? ఇది ప్రజా ప్రభుత్వమట! ప్రజలు ఆందోళనచేస్తే వారు కోరితే అంగీకరిస్తారుట! దీనిని ప్రజలు కోరడమేకాదు; ప్రభుత్వం, కాంగ్రెసుపార్టీ అంగీకరించిన విధానం ఇది. ఎన్నికల ప్రణాళికలో పొందుపరచిన వద్దతి, ఎన్నికల ప్రణాళికలో ప్రజలకుచేసిన వాగ్దానం చెల్లించాలా ? ప్రజలు కోరితే ఎందుకు సత్యాగ్రహం చేసినారు ? జైలుకు వెళ్ళినారు. ఇలాంటి కోరికను నెరవేర్చడానికి ఈ దినం ప్రభుత్వం ముందుకు రావడంలేదు, దీనిపై మనం గమనించవలసిఉంది. ప్రభుత్వానికి ప్రతిష్ఠట! సత్యాగ్రహం చేశారుట! పర్మిట్లు ఎదురు తిరుగుతున్నారుట! కాబట్టి పంచేది లేదు అంటున్నారు. ప్రభుత్వానికి ప్రతిష్ఠకావాలా ? ప్రజలే ప్రభుత్వం అంటున్నారు. ప్రజలవద్దకు గుడిసెలవద్దకువెళ్ళి కావనుభవ్యులు కావాలని మంత్రులు, కావాలని కోరికలున్నవారు దండాలుపెట్టి బంజరుభూములు పంచుతామని మాకు ఓట్లు ఇవ్వాలన్నవారు ఇక్కడకువచ్చి మాకు ప్రతిష్ఠ మీదం దరుఎదురు తిరుగకూడదు, మాకు ఇష్టంవస్తే ఇస్తాము అని పర్మిషక్కోపం పట్టుపడితే పర్మిషక్కోపం ప్రాకులాడే ప్రభుత్వాన్ని ఎందుకు ఎదిరించకూడదో చెప్పాలి.

లని కోరుతున్నాను. బంజరులను పంపకం చేయాలి నా తెలిపిన భోగట్టా బట్టి రివెన్యూ మంత్రిగారు బంజరులను పంపకంచేయవచ్చునని కాబినెట్ లో పెట్టినట్లు తెలుస్తోంది. కాబినెట్ ఏమిచేసినదో మాకు తెలియదు. వెనువెంటనే మంత్రివర్గం ఈవిషయమై తగు నిర్ణయంచేయాలని కోరుతున్నాను. శిస్తులవిషయమై ఒక నిర్ణయానికి ప్రభుత్వం వెంటనే రావాలి. లెక్కలు కేలేదనేమాట మంచిదికాదు. ఈనాడు కాకపోయినా పది సంవత్సరాలైనా, మీరు వసూలుచేసేది ధర్మమా అధర్మమూ అనేది చూడాలి, ఏ authority మీద వసూలుచేస్తున్నారని చూడాలి ఎన్నో arguments చెప్పారు, ధరలు పెరిగాయి కొంటి వెంచుకామన్నారు, మేము శాసనసభకు లెక్కలు ఇచ్చాము, ప్రభుత్వంకు లెక్కలు చూపించాము. ఎకరానికి రు. 37 లు కంటె ఎక్కువగా నికరాదాయం రాలేదని పరిణామకాలంలో లెక్కలనుబట్టిచూస్తే రైతులు అప్పులలో పడిపోయారనే సంగతి అందరికి తెలిసినదే, ప్రభుత్వం ప్రకటించిన లెక్కలుబట్టే రైతులు ముందుగంటె ఇపుడు ఎక్కువగా అప్పులలో పడిపోయి ఉన్నారనే సంగతి అందరికి తెలుసు. వారికి శిస్తులు తగ్గించవలసిన అవసరం ఉంది, కాని శిస్తులు హెచ్చించారు. రీసెటిల్మెంటుచేస్తే అన్నిచోట్ల శిస్తులు తగ్గించవలసిన అవసరం ఉంది, శిస్తులు తగ్గించడానికి మీరు హెచ్చించడానికి ప్రభుత్వానికి అధికారంలేదు, అధికారం ఉందా లేదా అనే విషయమై కోర్టులలో కేసులున్నాయి. పిటి విషయంలో ఇంకా నిర్ణయం లేదు, stay ఉంది, ఈనాడు కొన్ని కోట్లరూపాయలు అదనంగా శిస్తు వసూలు చేస్తున్నారు, అందులో ఎందుకు కొంత తగ్గించకూడదు? తగ్గించడానికి ప్రయత్నం ఎందుకుచేయకూడదు? ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాము. వెంటనే ఈవిషయమై నిర్ణయానికిరావాలి, ఆ ప్రకటనచేయాలని మేము కోరుతున్నాము. ఉత్పత్తి విషయంలో ప్రభుత్వం ముందుకు పోలేకుండా ఉంది. ప్రాజెక్టులు కట్టడం విషయం అట్లా ఉంచండి, మైనర్ ఇరిగేషన్ విషయం అట్లా ఉంచండి మనకు ఉన్న డబ్బుతో ఎక్కువభాగం అభివృద్ధిచేయడానికి పీలున్నట్లుగా చేయడం లేదన్నది ఉదాహరణ చెబుతున్నాము, ఈనాడు లెక్కలు తీస్తున్నట్లే ప్రభుత్వం లెక్కలు పరికారమే ఆంధ్రలో ఎకరానికి ఎంత ఉత్పత్తి అవుతున్నదో తెలంగాణాలో అందులో పగమే ఉత్పత్తి అవుతోంది, గుంటూరుజిల్లాలోని చిత్తూరుజిల్లాలో కాని ఎకరానికి వెయ్యి పౌండ్లు వరి పండుతుంటే మెదక్, నిజామాబాద్ జిల్లాలలో 500 పౌండ్లే పండుతున్నట్లు Bureau of Economics and Statistics వారు పరికటించారు. మీ తైరుమాసాలా ఈ జిల్లాలో చూచినా ఆంధ్రలోకంటె

తెలంగాణాలో సగమే పండుతోందని లెక్కలు చెబుతున్నాయి. తొమ్మిది జిల్లాలతో ఇంత తక్కువగా ఎందుకు పండుతోంది? దానికి కారణాలు ఏమిటి? Soils చూస్తే ఆంధ్రలో soils కంటే తీసిపోవు, ఇక్కడ ఉండే climatic conditions ఆంధ్రలోకంటె తీసిపోవు, రాయలసీమ కరువు ప్రాంతం, అలాంటి కరవుకాటకాలు వచ్చేది ఒకటిరెండు జిల్లాలుతప్ప తెలంగాణాలోలేవు. Irrigation facilities చూచుకున్నా తెలంగాణాతో ఎక్కువగానే ఉన్నాయి. ఇక్కడ ఎందువల్ల చాలా తక్కువగా పండుతోందనేది పరిశీలనచేస్తారా? ఎందువల్ల పరిశీలన చేయలేదు, ఆహారాన్ని అభివృద్ధిచేయడానికి సరియైన పథకాన్ని ప్రవేశపెట్టాలని కోరుతున్నాను, కరువు నివారణ విషయమై రాయలసీమ మొత్తంమీద ఊహం ఉంది, ప్రతిసంవత్సరం వర్షాలు కురవడంలేదు. పంటలు పండడంలేదు, జనం—చాలా కష్టాలు పడుతున్నారు, దానికి సంబంధించి పరిశ్రుత్వానికి ఎన్నో సార్లు చెప్పాము. ఈనాటికైనా గవర్నరుగారి ప్రసంగంలో గుర్తించినట్లు తెలుస్తోంది, అందుకు సంతోషం, కరువు నివారణ పథకానికి కొన్ని కోట్లు ఇవ్వాలని కేంద్రప్రభుత్వం అడిగినట్లు ఇందులో ఉన్నది, అందుకు సంతోషిస్తున్నాము, ఒక్క ఆంధ్రరాష్ట్రానికే సంబంధించిన సమస్యకాదు, సర్వ భారతదేశానికి సంబంధించిన విషయం. వరద నిరోధక పథకాల ఏర్పాటుచేయడానికి దేశం మొత్తంమీద మూడవ పంచవర్షికలో దబ్బులు ఏర్పాటుచేసారు. అదేవిధంగా మన ఆంధ్ర రాష్ట్రంలోని రాయలసీమ మొదలైనచోట్ల. మైసూరు మహారాష్ట్రలోను రాజస్థాన్‌లోని గోబీ ఎడారి మొదలైనచోట్ల కరువు రాక్షసిని నిర్మూలనచేయడానికి కొన్ని కోట్ల రూపాయలతో నాలుగవ ప్రణాళికలో భారతీయపథకంగా రూపొందిస్తేనే ఈమనివారణ చేయడానికి వీలుంటుంది కాబట్టి అలాంటి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను, విజయవాడ గృహదహనాలు గూర్చి ఒక్క విషయం చెప్పాలి, విద్వేషముతో అమానుషమైన కార్యాలు చేసారు, గర్హించదగినవిషయం, ఇలాంటివి మనదేశచరిత్రలో జరిగినప్పుడుతప్ప జరుగలేదు, విజయవాడలో జరిగినట్టివి ఉహించడానికిలేదు, పోలీసులు గట్టి చర్యలు తీసుకోకపోతే మరల విస్తరించే ప్రమాదం ఉందని చాలామంది చెబుతున్నారు, మరల విజయవాడకు రిపీట్ మైళ్ళలో ఒక హైస్కూలు ప్రక్క రెండు గుడిసెలు కాలినట్లు తెలుస్తోంది, అలాంటి విధ్వంసక చర్యలు విస్తరింపవచ్చుననే అనుమానం ఉంది వాటిపై గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతూ విరమిస్తున్నాను.

(శ్రీ జి. సి. కొండయ్య : అధ్యక్షా, గవర్నరు ప్రసంగానికి నా వంతో షాన్ని ప్రకటిస్తూ ప్రధానంగా నేను రెండో రోజూ, ఆంధ్రదేశ్ లోనూ నిత్యం పీడిస్తున్న ఆహార సమస్యమీద నా అభిప్రాయాన్ని మనవి చేసుకోవలసినున్నాను. ఆహార సమస్య కేవలం ఒక రాష్ట్ర సమస్యగా చూసినంతకాలం దీనిని పరిష్కరించుకోలేమనే భయం నాకు ఉంది. ముఖ్యంగా దేశంలో ఈ ఆహారసమస్య నిజానికి కేంద్ర సమస్యకూడా. లేకపోతే ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ లో ఆరు లక్షల టన్నులు ఎక్కువగా ఉత్పత్తి అయినది ధాన్యము అని లెక్కలున్నాయి. అయినప్పటికికూడా మొన్న ఈ ప్రభుత్వం నిర్బంధాలను సడలించేముందువరకు ధరలు పెరుగుతూనే ఉన్నాయి. మే నెల రెండవ వారములోకూడా ధరలు 148.2 వరకు పెరిగిపోయాయి. 1968లో మే నెలలో ధరలు చూసినట్లయితే 130 2 వరకే ఉన్నాయి. ఈవిధముగా గత మూడు సంవత్సరాలనుంచి ప్రభుత్వ నిర్బంధాలు ఎన్ని ఉన్నాసరే ధరలు పెరుగుతూ వస్తున్నాయి. దీనికి కారణం ప్రభుత్వ నిర్బంధాలు అనే అభిప్రాయం దేశంలో ప్రబలింది. వాస్తవానికి అది అయినా కాకపోయినా ఈమధ్య ప్రభుత్వం నిర్బంధాలను సడలించిన తరువాతనే వివేకితంగా పెరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఏదో శాశ్వతంగా ధరలు తగ్గినవేగాని త్వరలో ధరలు పెరుగుతాయని నేను ఊహిస్తున్నాను. ధరల పెరుగుదలకు కారణం ఒక పార్టీదో ప్రభుత్వానిదో విధానం అనుకోవడంకూడా జరుగుతున్నది. ప్రధానంగా ఒక పార్టీ ప్రత్యేకమైన పాలసీ అనుసరించింది కాబట్టి ధరలు పెరుగుతున్నాయని అనుకుంటున్నారు. అది నిజంగా వాస్తవం కాదనుకుంటున్నాను. కేవలం స్టేటు ట్రేడింగు, ప్రభుత్వం ధరలు నిర్ణయించినట్లయితే ధాన్యం రావాడా, డిస్ట్రిబ్యూషను నిర్వహించితే ధరలు తగ్గుతాయనే అభిప్రాయం వ్యక్తపరుస్తున్నారు. దేశంలో planned economy జరుగుతున్నప్పుడు ధరల పెరుగుదల యిష్టం ఉన్నా లేకపోయినా జరుగుతుందని అభిప్రాయపడుతున్నాను. ఉదాహరణకు deficit బడ్జెటులు క్రమేపీ వరుసగావేసే మొదటి పంచవర్షప్రణాళికలో 18% extra దబ్బు ద్రవ్యోల్బణం బడ్జెటులోకి వచ్చింది. అదేవిధముగ రెండవ పంచ వర్ష ప్రణాళికలో 29 వంతులు మన బడ్జెటులో inflated money వచ్చింది. మూడవ ప్రణాళికలో మూడు పంచవర్షాలకి 81%. ఈవిధముగా inflated money బడ్జెటులోకి వస్తున్నప్పుడు ధాన్యం ధరల పెరుగుదలతో సరుకుల ధరలు పెరుగుదల పోల్చిచూస్తే అదేమాదిరిగా పెరుగుదల పెరుగుతూ వస్తూ ఉన్నది.

దేశంముందున్ననమస్య. ఒకవైపు తక్కువ ధాన్యంఉత్పత్తి అవుతోంది. inflated money మార్కెట్టులోకివస్తోంది. ఈరెండింటినీ దేశం ఎదుర్కొనవలసి ఉంది. Inflated money అక్కరలేదు. ఆవిధముగా money తగ్గించినట్లయితే prices తగ్గుతాయని ఒకవాదం ఉంది. ఒకవైపున ఈ మనుష్యులే ఉత్పత్తి పెంచడం కొరకు ఇతర ప్రాజెక్టులు పెంచడంకొరకు అధికంగా డబ్బు ఖర్చుపెట్టవలసిందని చెబుతున్నారు. అది self-contradictory విధానం అవుతుంది. కాబట్టి ఇవ్వాళ ప్రధానంగా inflated money తగ్గించడం సాధ్యంకాదేమో అనుకుంటున్నాను. అది సాధ్యంకానప్పుడు జరుగవలసిన ఉత్పత్తి పెంచుకోవలసి ఉంటుంది. దానికోసం ఆలస్యం అవుతుందంటే integrated plan వేసుకుని పెంచుకోవలసి వస్తుంది. ఆలస్యం అవుతుందంటే విదేశాలనుంచి ధాన్యం దిగుమతి తప్ప ఇంకోటి లేదు. యీమాట అంటే వెంటనే రాజకీయాలు తగిలించిధాన్యం దిగుమతి చేయకూడదు అంటారు. ధాన్యం దిగుమతి లేకపోతే జరిగేది కరువు తప్పదు. అయితే ఉత్పత్తి పెంచుకోవడం కోసంతీవ్రమయిన చర్యలు తీసుకుంటూనే విదేశ ధాన్యం పంపకం చేయడంలో కంట్రోలు పద్ధతి అనుసరించవలసి ఉంటుంది. నిజంగా ఆరు లక్షలు టన్నులు పండిస్తున్న ఆంధ్ర దేశంలో ధాన్యం కరువు ఎందుకు వస్తున్నదో అర్థం కాదు. ధరల ఫిక్సేషన్ కెందర్నింనిర్ణయిస్తుంది కాబట్టి మాకు సంబంధంలేదని బహుశా వ్యాఖ్యత్వం చెప్పవచ్చునేమో. కాని ఆంధ్రవ్యాదేశ వ్యాఖ్యత్వం తీవ్రమైన చర్యలు తీసుకొని ఆంధ్రవ్యాదేశ్‌లో ధాన్యంలోటు రాకుండా ధరలను సమన్వయము చేయడంకోసం ప్రయత్నం చేయవచ్చు. ఇవ్వాళ కేవలం తక్కువ పండిస్తున్నారని ధర పెరగలేదు. కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలలో ధరలు పెరిగడానికి కారణం ఏమిటి? ఎంత ఎక్కువ పండుతుందో లెక్కించి తక్కువ పండుతున్న ప్రాంతాలతోనవో రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు తగినంత సరఫరా చేయడంకోసం ఎంత కావాలో నిర్ణయించుకుని మిగిలింది మాత్రమే కేంద్రానికి కావలసినది రాష్ట్రం పంపిస్తాం అని అమలు జరపడానికి పోట్లాడడానికి వాళ్ళు ఉంది. సర్‌ప్లస్ ప్రాక్యూర్ చేస్తున్నపుడు లేమిలేకుండా చేసుకోవడానికి కేంద్ర వ్యాఖ్యత్వానికి సూచించడానికే హక్కు ఉంది. ఆ బిడ్డతో ప్రభుత్వం పెట్టుపట్టినట్లయితే ఆంధ్రదేశంలో కనీసం scarcity లేకుండా చేసుకోవడం కోసం పోట్లాడవలసి ఉంటుంది. సంపకరించేసే విషయంలో, గవర్నమెంటు స్థితిలో 70 లక్షల టన్నులకు food economy ఉండదని

అన్నారు. ఆ లెక్క పట్టణాలలో మాత్రమే తీసుకున్నట్లున్నారు. పట్టణాలలో, తక్కువ లెక్కవేస్తే 70 లక్ష [illegible]. కొన్ని తక్కువ పండించే జిల్లాలున్నాయి. అక్కడ food scarcity ఉంది. విపరీతంగా ధరలు పెరిగాయి. అందుచేత ఒక integrated list తీసుకొని food సరఫరా చేయటంకోసం ప్రభుత్వం పూనుకోవలసి ఉంటుంది. ధరలు పిక్సు చేసినతరువాత మార్కెట్టులో నిలవడంలేదు. దానికి కారణం ఏమిటి? బ్యాంకులు ధాన్యం కొనడం కోసం మర్చెంట్సుకి డబ్బు యిస్తున్నారు వారుకొని hoard చేస్తున్నారు. సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంకుకి రిజర్వ్ బ్యాంకి లోన్సు కొన్ని వస్తున్నాయి. సెంట్రలు గవర్నమెంటు ఉద్దేసించేది ఉత్పత్తి ఎక్కువ చేయడం కోసం వ్యవసాయాన్ని పెంపొందించడానికి స్టాకు నిలువచేసి ప్రభుత్వానికి pledge చేయడంకోసం మధ్యతరగతి రైతులకు కింది తరగతి రైతులకు లోన్సు యివ్వాలని చెప్పారు. దురదృష్టవశాత్తు జరుగుతున్నదేమంటే ఈ లోన్సు అంతా పెద్ద పెద్ద రైతులు కుమ్మక్కుచేసి సంపాదిస్తున్నారు. ధాన్యం నిలువచేసి ధర పెరిగే వరకు release చేయడంలేదు, money దొరికింది కాబట్టి, ధాన్యం ధర పెంచడానికి loans కూడా తోడ్పడుతున్నాయని అభిప్రాయపడుతున్నాను. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మార్కెట్టులోకి రావలసి ఉంటుంది, కనీసం 70 లక్షల పట్టణాలు, పారిశ్రామిక కేంద్రాలలో పనిచేస్తున్న ప్రజలకు సరసమైన రేట్లను ప్రభుత్వం నడిపించే cheap grain shops ద్వారా విడుదల చేయడానికి చర్యలు తీసుకోవలసి ఉంటుంది. తరువాత గవర్నరుగారు 16 వేల పంచాయతీలతో పంచాయతీల ఎలక్షన్లు జరిగిన పద్ధతికి సంతోషాన్ని ప్రకటించారు. అల్లర్లు రౌడీయిజం జరుగలేదని సంతోషాన్ని ప్రకటించాడు. కాని ప్రశాంతంగా జరిగినా యనే screen కి వెనుకఉన్న ఘోరమైన దుస్థితి చూస్తే భయం కలుగుతోంది. ఒకటి రెండు ఎలక్షన్లు ఇదేపద్ధతిలో జరిగితే ఈ దేశంలో డెమోక్రసీ పుణాదులు లేకుండాపోతాయని నేను అభిప్రాయ పడుతున్నాను. ఎలక్షన్లులో ఒక పార్టీని విందించడంలేదు. అన్ని పార్టీలు కాంపిటీషను పడ్డాయి. డబ్బు పాతాయి మాత్రమే ఎలక్షనులో పనిచేశాయి. రెండూ పున్నవాళ్ళే గెలిచారు. ఈ రెండింటితో రాజకీయ పార్టీలవారు దురదృష్టవశాత్తు పోటీపడ్డారు. ఎలక్షన్లమందు వార్డు విభజన అఫీషియలు కుంభకోణంతో జరిగిందని అంటున్నారు. అది ఎమో తెలియదు కాని చేను విన్నంతవరకు 4-5 votes తో balance sheet పస్తుందంటే ఆ ఒక్క సీటు పంచాయతీ మెజారిటీ విత్డ్రయిపోతే కాంగ్రెసు తప్ప

రించి దాచి ఎలక్షనునాడు తెచ్చి వోటు వేయించడం ఒక పథకంగా జరిగింది. ఎలక్షను జరిగిపోయిన తరువాత మెంబర్సు అవుతారు. ఒకటి రెండు మెంబర్సుతో నాయిష్టంవచ్చిన అతనిని ప్రెసిడెంటు చేయదలచుకుంటే కావలసినంత డబ్బు, (అక్కడ పొలిటికల్ పవర్ ఉన్నాసరే) సారాయి, ఎక్కడ నుంచి వచ్చిందో గాని ఊరంతా గబ్బుపట్టిపోయింది. కల్లుతో డబ్బు ఇచ్చి తీసుకువచ్చి దాచి వోటు చేయించడం జరిగిపోయింది. ఇది అయినతరువాత రెండవ phase ఎలక్షను అయిన తరువాత ప్రెసిడెంటు మాయమవుతాడు. ఈ పద్ధతిలోపోతే సోషలిజము, planned economy, దీనితోపాటు underneath this layer ఒక కొత్త ధనికవర్గం తలెత్తుతోంది. క్రొత్త ధనికవర్గం పాత ధనికవర్గం ఏకమయినారు. వారికి దేశభక్తిలేదు. లక్షలాది దుర్మార్గాలుచేసి వోటర్లనుదాచిపెట్టి గెలిచిన వారికి ఏ ఆశయాలుంటాయి? డెమోక్రసీఅనే ఆశయంగాని పాలసీగాని వారికి ఉంటుందా? తమ అధికారాన్ని ఆస్థులను సుస్థిరం చేసుకుంటారు. డీసెంట్రలైజు చేసి పవరు ప్రజలకు అందించాలని ఏదయితే ఆశించామో అదిలేకుండా ఎగిరిపోతుంది. దాని తరువాత రాజకీయ పార్టీలు అధికారం కొరకే నిలబడిఉన్నాయి. పార్టీలు దిక్కులేక సీట్లు సంపాదించడానికి డబ్బు కుమ్మరించ గలిగిన, సారాయికి ఖర్చు పెట్టగలిగిన వారి మీదనే అధికారం కొరకు ఆధార పడవలసిన దుస్థితి పట్టింది. ఈ పద్ధతిలో పడిన దేశం ఏమయిపోతుందో అర్థంకావడంలేదు. తాహతునుబట్టి అన్ని రాజకీయపార్టీలు ఇదే దుర్నీతిలో దిగుతున్నాయి. దేశం ముందున్న సమస్య, దేశంలో ఒక నైతిక పునరుద్ధరణ జరుగవలసి ఉంది. రాజకీయ వెల్లువతో ప్రచారం జరుగవలసి ఉంది. ఇదేమీ administrative acts వల్ల జరుగదని భయంనాకున్నది. దీనిని ప్రభుత్వం పరిష్కారం చేయవలసి ఉంటుంది. ఎన్నో చట్టాలు చేస్తున్నాం, Amendments వస్తున్నవి. అన్నీ defeat అవుతున్నాయి. Price control పెట్టాం. అగ్రికల్చరు మినిస్టరుగారు చాల శ్రమపడి నిబంధనలు తెచ్చారు. కాని నిబంధనలు తెచ్చిన అయిదు నిమిషాలలో పెరుగుతుంది మార్కెట్టులో. ఎందుకని ఈ విధముగా జరుగుతోంది. ఏదో ఒక వర్గం wheels of power, wheels of property స్వాధీనం చేసుకుని ప్రభుత్వ చట్టాన్ని ఆశయాలను defeat చేస్తుంటే basic గా ఆర్థిక వ్యవస్థని, తరువాత రాజకీయ ప్రజాస్వామ్యాన్ని ఆక్రమించి power స్వాధీనం చేసుకుని దేశాన్ని భ్రష్టం పట్టించడానికి చూస్తున్నారు. ఈ విషయాన్ని గవర్నరుగారు విస్మరించారు. తప్పులు వారికి తెలియజేయడమో, ఇది దృష్టిలో పెట్టుకొని

ప్రభుత్వము not చేయడము అనేది, ముందు ముందు [illegible] చేయడానికి ప్రయత్నము చేయడము అత్యవసరమని మనవిచేస్తూ [illegible] టున్నాను.

శ్రీ యమ్. రామగోపాలరెడ్డి (నైదారం) : అధ్యక్షా గవర్నరుగారు తమ ప్రసంగములో శరణార్థులు ప్రభుత్వమునకు సహకరించలేక పోయినారుఅనిఅన్నారు. కాని వారు ఆవిధముగా అనే బదులు ప్రభుత్వము శరణార్థులతో సహకరించలేదు. ప్రభుత్వ సహకారము శరణార్థులకు లోపించినది అంటే బాగుండేది. ఎందుకంటే శరణార్థులు మామూలు పరిస్థితిలోలేరు. భయంకరమైన అగ్నిపర్వతాలకు గురిఅయి, జీవితేచ్ఛతో పుట్టి, పెరిగిన గడ్డను వదులుకొని తూర్పు పాకిస్తాన్ నుంచి మన ప్రాంతాలకు వచ్చారు ఏదో మనవారు కదా, ఆదుకుంటారు కదా అని వచ్చారు. వారి విషయములో ప్రభుత్వము చాల నిర్లక్ష్యముగా ప్రవర్తిస్తుందని చెప్పాలి. వారికి బెంగాలీ భాషతప్ప ఇంకొక భాష రాదు. అక్కడున్న డాక్టరుకు బెంగాలీ భాష రాక తలనొప్పి అంటే కడుపునొప్పికి, డీసెంట్రీ అంటే డయ్రియాకి మందు యిచ్చే ప్రమాదము వుంది కనుక వారు చాల బాధపడుతున్నారు వారు చాల మానసికబాధ పడివచ్చారు. కనుక వారికి ధైర్యము చెప్పవలసిన అవసరము ఎంతైనావుంది. అందుకోసము లేదురు వెల్ ఫేర్ ఆఫీసరుగాని, యితర ఆఫీసర్లు కాని బెంగాలీ భాష తెలిసినవారే కావాలి. వారి కష్టనిష్టురాలు విని ఓదార్చే వారు లేరు. ఎందువల్ల అంటే వారికి ఆ భాష తెలియదు. ఇందులో ప్రభుత్వము విఫలమైనదని చెప్పాలి. ఏదో 28 వేల ఎకరాల బీడు భూమిని ఇస్తాము అని ఈ బీడు భూమిని సాగుచేసుకొనేదానికి సెంట్రల్ గవర్నమెంటు రు. 608/- ఆ చొప్పున ఇస్తుందని పత్రికలలో వచ్చింది. ఆవిషయము ఏమిచేసినట్లు? కృష్ణా గోదావరి, గుంటూరు, ఆదిలాబాద్ ప్రదేశాలలో వారికి భూమి ఇస్తాము అని వారికి ఏదయితే వాగ్దానంచేశారో అది నిలబెట్టుకోవాలి. ఒక శరణార్థి అయినా ఇక్కడినుంచి తిరిగిపోతే అంతమట్టుకు మనప్రభుత్వము విఫలమైనదని చెప్పాలి. ఎందుకంటె ఇది పూర్తిగా చేయ వలసిన కార్యము. వారు గురి అయిన ఆపదలకు వారు కారకులు కాదు వారిని పూర్తిగా అప్తులుగా స్వీకరించాలి. తగుమర్యాదచేసి పునరావాసం కొందరగా కల్పించాలని కోరుతున్నాము. ఈ విషయములో ఏమీ అలక్ష్యము చేయకూడదని విజ్ఞప్తిచేస్తున్నాము. ధరలు ఆకాశాన్ని అంటుతున్న వని ప్రతిపక్షము చెబుతున్నారు. మంత్రులు మాట్లాడుతున్నారు. మాట్లాడినంత మాత్రాన వారి కార్యము పూర్తి అయిపోదు. ధరలు పెరగడానికి కారణం

ఉత్పత్తి లోపించడమే, ఉత్పత్తి బొటాబొటిగా వున్నపుడు మన వర్తకులు తెలివైనవారు కాబట్టి, దీనిని లోటుగా మార్చేశక్తి వారికి వుంది. వర్తకులు లోటుగా మార్చారు అని కొంతవరకు చెప్పవలసివుంటుంది. మన మంత్రులు అప్పుడప్పుడు వర్తకులకు నీతి బోధలుచేస్తూ వుంటారు. "నాయనా ఇది మంచిది కాదు ఇట్లా చేయకండి" అవి, కాని వర్తకులకు తెలుసు. వర్తకుల లక్ష్యము లాభము సంపాదించడమేకాని సంఘసేవకాదు. వారు సదాచారసమితి మెంబర్సు కాదు. కొన్ని హెచ్చరికలుచేస్తూ వుంటారు. ఆచరణలో శూన్యము. అవి అప హాస్యం పాలు అయిపోతాయి. ప్రతిసారి హెచ్చరికలు చేస్తున్నారు. ఏమీ చర్య తీసుకొన్నట్టు కన్పించడంలేదు. టోకు వ్యాపారస్థులలో ఎవరైతే ధాన్యమును దాచిపెట్టారో, పెద్ద పెద్ద భూస్వాములు దాచిపెట్టారో వారిని ఎవరినైన Defence of India Rules క్రింద పట్టుకొన్నట్లు కన్పించదు. దానికంతకు కారణము ఉత్పత్తి లోపించడమే. దీనికి 2,3 కారణాలున్నవి. దేశములో ఉత్పత్తి పెరగడము ముఖ్యము. దేశములో సేద్యముచేసే రైతులున్నారు. వారి చేతుల్లో 3,4 కాసులు వుండాలి. ఎందుకంటే చేతిలో పైకములేనపుడు ఉత్పత్తిని సాధించడానికి వీలు వుండదు. మూడు సంవత్సరాలనుంచి రైతులవద్ద వున్న పైకాన్ని ప్రభుత్వము లాగేసినది. రైతులు పైకములేనివారయినారు. చేతిలో మైనావుంటే చేసులోనుంచి తిరిగివస్తుంది అనే ఒక సామెత చెబుతారు. అసలు ఈ పరిస్థితి ఎందుకువచ్చింది? కొత్త ప్రభుత్వము ఏర్పడగానే నిర్దాక్షిణ్యముగా 20 సంవత్సరాలనుంచి ఏవైతే బాకీలున్నవో, రైతులు ఇవ్వవలసి వున్నదా, లేదా అవే విచక్షణలేకుండా 9 కోట్లు రూపాయలు వసూలు చేసేసారు. అధిక వున్నలక్రింద 10 కోట్లు వసూలుచేశారు. NDF క్రింద 3,4 కోట్లు వసూలు చేశారు. ఈవిధముగా రైతులదగ్గరనుంచి 23,24 కోట్లరూపాయలు పోయినవి. అదిదువల్ల రైతులవద్ద పైకంలేదు. కోఆపరేటివ్ సొసైటీలనుంచి అప్పులు తెచ్చుకొంటున్నారు. బాకీలి చెల్లిస్తూ మరల తెచ్చుకోవాలి. అందువల్ల ఆహారోత్పత్తి పెరగాలి అంటే విధించిన అదనపు శిస్తును రద్దుచేయాలని మనవి చేస్తున్నాను. లేకపోతే గట్టము వెనుకకు నడిచినట్లు తయారవుతుంది. వెనుక ఇక్కడ టాంగాలు వుండేవి. ఈ టాంగాలకువున్న గుర్రాలు నాంపల్లిలో కాచిగూడ స్టేషన్‌కు పోవాలని ఎక్కితే నాంపల్లి స్టేషన్ వైపుకు వెనుకకు నడిచేవి. అలాగే ఉత్పత్తికూడ ఎక్కువకాక తగ్గిపోయే పరిస్థితి వర్తడుతుంది. 1952నుంచి 1961 వరకు 4 శాతము ఉత్పత్తి పెరుగుతూ వచ్చింది.

(Mr. Speaker in the Chair).

మొదటి ప్రణాళికలో, రెండవ ప్రణాళికలో 40% కొనవ 10 సంవత్సరాల లోను 40% అధిక ఉత్పత్తిని సాధించాము అని వ్రాసుకొన్నాము నిజమే. కాని పోయిన 2 సంవత్సరాలలో అధిక వర్షాలవల్ల ఉత్పత్తి తగ్గినది. పరిస్థితులు ఇలాగేవుంటే 10 సంవత్సరాలక్రితము ఎక్కడైతే వున్నాము అక్కడే వుంటాము అని మనవి చేస్తున్నాను. 1951 లో 5 కోట్ల టన్నుల ఉత్పత్తి చేసుకొన్నామని అనుకొన్నాము ఇప్పుడు 8 కోట్ల టన్నులకు వచ్చాము. వచ్చే 10 సంవత్సరాల లోపల మరల 5 కోట్ల టన్నులకు వాయువేగముగా చేసుకొంటాము. రైతుల స్థితిగురించి ఇంతమంది చెబుతున్నారుకదా అని అదవము విధించిన 5 కోట్లను తీసి వేయడానికి ప్రయత్నించరు. ప్రతి సంవత్సరము 145 కోట్లరూపాయలు విలువగల ధాన్యాన్ని import చేసుకొంటున్నాము, గతసంవత్సరము 185 కోట్ల విలువగల ధాన్యాన్ని దిగుమతిచేసుకొన్నాము. 4th plan కి పోతున్నాము. 185 కోట్లరు. ల విలువగల ధాన్యము అంటే నాగార్జునసాగర్ ప్రాజెక్టు కట్టేదానికి ఎంత ఖర్చుకో అంతకన్న 15,20 కోట్లు ఎక్కువ అన్నమాట. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి అయితే 20 లక్షల ధాన్యము ఉత్పత్తి అవుతుందన్నారు. ఇంతపెద్ద ఎత్తున foreign exchange వృధా అయిపోతోందంటే ఎవరికి సీమ కుట్టవట్లుకూడ లేదు. ఈ సమయాన్ని అయినా పురస్కరించుకొని, అహోరాత్రాలము ఎక్కువగా ఉత్పత్తిచేయాలి కనుక పెంటనే అవసరమైనదాన్ని రద్దుచేయాలి. లేకపోతే ఉత్పత్తి పడిపోతుంది అని మనవి చేస్తున్నాను. ఆకలిగొన్నవానికి అన్నముతోపల దేముడు కనపడతాడు అని గాంధీమహాత్ముడు అన్నారు. అందుకోపము ఆకలితో వున్న మనిషి ఏ రాజకీయాన్ని అయినా తలక్రిందులు చేయగలుగుతాడు. పదయితే democratic socialism అని పెద్ద వివాదాలు చేస్తున్నామో దానికంటా ముప్పురాబోతోంది, కీడు రాబోతోంది అని ఊహించుకోవాలి. గౌరవసభ్యులు లంకా చెప్పినట్లు మొన్నటి ఎన్నికలలో ఆకలి ఎక్కువగా కనిపించింది. ఎన్నికయిన బీద వర్గంవారిని పెంటనే మాయముచేశారు. వారు ఎప్పుడూ రు. 100/- లను చూపివుండరు. అటువంటి వారికి రు. 500/- లు, రు. 1000/-లు ఇవ్వడము అని గింది. ఏ ఆధారముతో అంటున్నారని అవసరము. నుల్లాబాద్ కాలూ కాంగ్రెసు అభ్యర్థి 2 1/2 సంవత్సరాలక్రితము 18,500 ఓట్ల తేడాతో ఓడిపోయాడు. ఈ 2 1/2 సంవత్సరాలలోపల మరల అదే మనిషి అక్కడకు వెళ్ళి పెద్దమొత్తంగా ఎన్నికయ్యాడు. ఈ 2 సంవత్సరాలలోపల అయిన కోల్పాయిన ప్రతి

బోటివాడి దృష్టికి కనుపించేది పంచాయితి, వ్యవస్థలో ఒక దానికొకటి జతచేసిన పద్ధతి కారణంగా కన్పిస్తున్నది. పంచాయితి కనిటి సభ్యుడు, తరువాత సర్ పంచ్, పంచాయితి సమితి ప్రెసిడెంట్ ఈ ఎధంగా ఏర్పరచిన సంబంధంవల్ల లింక్‌వల్ల పంచాయితి సభ్యునియొక్క ఎన్నిక విశేషమైన ప్రాధాన్యమైనది. ఏ మార్గాన్ని అవలంభించి అయినాసరే కొంతమంది సభ్యులను చేతుల్లో పెట్టుకోవాలనే ఆతురత వివరీతంగా కన్పిస్తున్నది. వివరాలలో కొండయ్య మొదలైన వారు చెప్పారు. ఇది సర్వే సర్వత్రా జరిగిన విషయము. దీనిని సంస్కరణ చేసి నుంచి పద్ధతులలో తీసుకు వెళ్ళకపోతే ప్రజాస్వామ్యానికి తీరని నష్టం కల్గుతుందని మనవి చేస్తున్నాను.

ఇక—విద్యారంగంలో అనేక Schools తెరుస్తున్నాము. ఏడాదికేడాది వెచ్చు కోట్ల ఖర్చువడుతున్నాము. చదువుకొనేవారి సంఖ్య ఎక్కువయింది. సమీక్ష జలోచిస్తే స్పష్టంగా కనపడేది విద్యాప్రమాణాలు చాలావరకు తగ్గిపోతున్నాయని. విద్యారంగానికి ఎక్కువ ఖర్చు పెడుతున్నామని ఊరికే లెక్కలు చెబితే ఈ సమాజానికి ఎంతవరకు లాభంవుంది. గవర్నమెంట్ స్కూల్స్, జిల్లా పరిషత్తు స్కూల్స్, సమితుల క్రిందవున్న స్కూల్స్‌లో విద్యాప్రమాణాలు చాలా సన్నగిల్లుతున్నాయి. ఆందుకోసం రాష్ట్రస్థాయిలో విద్యాధికులైనటువంటివారి సలహాలతో అటువంటివారిని సభ్యులుగా చేరుస్తూ ఒక బాడిని ఏర్పాటుచేసి వారి యొక్క యాజమాన్యంలో ఈ విద్యారంగాన్ని నెలకొల్పి వారి యాజమాన్యము నంతనూ కూడా ఈ యొక్క సమితుల జిల్లా పరిషత్తుల క్రింద లేకుండా అది ఒక అటానమస్ బాడీగా చానిక్రింద ఈ యొక్క పరిపాలననంతా ఒప్పజెప్పినట్లయితే ఏ యొక్క రాజకీయాలకు గాని మరివేటికిగాని తావులేకుండా ఉంటుంది. వాళ్ల విద్యా ప్రమాణాలు పెంచుతాయనేటటువంటి విశ్వాసం ఉన్నది కాబట్టి ఈ సూచనను ప్రభుత్వం గమనించవలసినటువంటి అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వాన్ని ఒక విషయానికి అభినందించవలసి ఉంది. కులాలు ప్రాతిపదికైన కాకుండా ఆర్థిక స్థోమతలైన వారికి స్కాలర్‌షిప్‌లు ఇచ్చే విషయంలోగాని, ఫీస్ తీసుకోనే విషయంలోగాని, హాస్టల్సులో చేర్చుకొనే విషయంలోగాని చేసిన ఏదైతే నిర్ణయం ఉన్నదో అభినందించతగిన విషయం. అధ్యక్షా, ఆహార సమస్య ఉన్నది. ధరల విషయం ఉన్నది. ప్రభుత్వం ఏటువంటి సత్సంకల్పంతో ఈ ఆహారధాన్యాల యొక్క పెరుగుదల ఏదైతే ఉన్నదో వాటిని ఆపుదల పెట్టాలని

ఆలోచించినప్పటికిని ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నప్పటికిని పరిస్థితి మాత్రం యథాతథంగా కనబడుతున్నది. గడచిన సంవత్సరం, ఈ సంవత్సరం వర్షాలు మొదలు కాకముందు 8 మాసాలు తరువాత మొదటి వర్షం పడింది. అయితే ఈ రోజువరకు సరైన వర్షం అటూ ఆంధ్రప్రదేశ్‌లో పడలేదు. మేము చూస్తున్నంత వరకు ఫసాస పైరులు ఇంతవరకు సకాలంలో పండలేదు. ముందు మట్టుకు చాలా భీభత్సమైనటువంటి పరిస్థితులు ఏర్పడేటటువంటి ప్రమాదం ఉన్నది. అందుకని ఈ ఆహార సమస్యను త్వరగా పరిష్కరించవలసినటువంటి అవసరం ఉంది. మనకు దీనికి ఒకటే పరిష్కారమార్గం కనబడుతూ ఉంది. అది ప్రభుత్వం ఈ ఆహారధాన్యాలవ్యాపారాన్ని, టోకు వ్యాపారాన్ని, అమ్మకాన్ని ప్రభుత్వం స్వయంగా నిర్వహించి మిల్లులను స్వాధీనంచేసుకొని వ్యవహారాన్ని నడిపించకపోయినట్లయితే ప్రభుత్వానికి ఇది ఒక అసాధ్యమైన సమస్యగా ఎదురవుతుందేమో ప్రభుత్వం పరిష్కరించలేదేమో అనేటటువంటి భయం ఉంది. అందుకని ప్రభుత్వం సత్వరమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాము. మరో విషయంలో ప్రభుత్వాన్ని అభినందించాలి. పరిపాలనా సంస్కరణల సంఘాన్ని ఏర్పాటుచేశారు. చాలా సంతోషం. ఇంతవరకు ఈ 15,16 సంవత్సరాలనుండికూడ అనేక పర్యాయాలు ఇటువంటి సూచనలు చేయడం జరిగింది. ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నందుకు అభినందిస్తున్నాను. అయితే ఈ పరిపాలనా విచారణ సంఘం వాటి పరిధులు ఏమిటి? ఏయే విషయాలను పరిశీలిస్తారు. ఎంతవరకు సమూలంగా ఈనాడు పరిపాలనలో ఉన్నటువంటి లోపాలను పరిచేయడానికి ప్రయత్నంచేస్తారు అని ఆ సంఘంయొక్క నిర్ణయాల కోసం వేచి చూడవలసినటువంటి అవసరం ఉన్నది. ఆదే కాకుండా ఒక విషయాన్ని ఈ సందర్భంలో మనవిచేయదలచుకున్నాను. ఈ పరిపాలనావ్యవస్థలో రెవిన్యూ పరిపాలన చాల లోపభూయిష్టంగా అయినటువంటి వ్యవస్థ ఎప్పటికప్పుడు తయారవుతూ ఉంది. ఈ రెవిన్యూ పరిపాలనను అసలు ఇది ఎక్కడ మొదలౌతుందో ఎక్కడ అంతమౌతుందో దానికి ఏ విధులున్నాయో ఏ కార్యక్రమాలున్నాయో ఎవరుకూడ నిర్వచించి చెప్పేటటువంటిదానికి కష్టంగా ఉంది. రెవిన్యూ వర్ధతిని ఈ భూమిశిస్తు వర్ధతిని మిగతా అదాయ వర్గాంచారికైవే పీమూ(శాలనుబట్టి పన్ను వసూలుచేసేవిధానం ఉన్నదో అదేమూ(శాన్ని వ్యవసాయదారులపైనకూడ వర్తింపచేసి ఈ రెవిన్యూ విధానాన్ని కాస్త సరళీకరించి ఒక కొత్త ఆలోచనతో ప్రారంభంచేసి ఈ రెవిన్యూ పరి

పాలనపై ఉండే భారాన్ని తగ్గించినంతవరకు ఈ పరిపాలనా వ్యవస్థలో తీవ్రమైన మార్పు పెచ్చి ప్రజలకు మేలుకలుగుతుందనేటటువంటి విశ్వాసం కలగడంలేదు. అందుకని ఆవిధమైనటువంటి ఆలోచన చేయవలసినటువంటి అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను.

వైద్య ఆరోగ్య విషయాలలో విశేషమైనటువంటి కృషి జరుగుతూనే ఉన్నా నా నియోజకవర్గంలో కల్వంచెరువు, కోదాడలలో రెండుప్రైమరీ హెల్తు సెంటర్సు ఉన్నాయి. ప్రారంభోత్సవాలు జరిగినాయి. వాటికి వెనువెంటనే డాక్టర్లను నియామకం చేయవలసినటువంటి అవసరం ఉంది

బంజరుభూముల విషయంలో ఇదివరకు మనవిచేశాను. ఏదైనా ఒక నిర్ణీతమైన తేదీలోగా ఇదిగో ఇంత భూమి ఉంది, ఇంత పంపకం జరిగింది, ఇక ఈ తేదీ తరువాత పంచే భూమి లేదు అనేటటువంటి పద్ధతిలో ప్రభుత్వం వెంటనే ఇది ఒక ఎమర్జెన్సీ సమస్యగా తీసుకోవలసినటువంటి అవసరం ఉన్నది. రాజకీయ బాధితులున్నారు. వారికి కొన్ని సౌకర్యాలిస్తామన్నారు. భూములిస్తామన్నారు. దరఖాస్తులు పెట్టుకొన్నారు. ప్రశ్నోత్తరాల సందర్భంలోకూడ ఈ ప్రస్తావన వచ్చింది. అసలు ప్రభుత్వం ఫలానా తారీఖులోగా ఎంతమందైతే రాజకీయ బాధితులున్నారో వారి విషయం మేము పరిష్కారంచేశాము. ఇక రాజకీయ బాధితుల విషయంలో పరిష్కారంచేయగలిగినది ఏమీలేదని ప్రభుత్వం ఏదైతే నిర్ణయం చేసిందో ఆ నిర్ణయాన్ని వెనువెంటనే అమలు పరచడానికి కావలసినటువంటి కృషి గట్టిగా చేయవలసినటువంటి అవసరం ఉన్నదని మనవిచేస్తూ ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రాఘవులు : అధ్యక్షా, ఇప్పుడు ఈ గవర్నరు ప్రసంగంమీద చాలమంది గౌరవ సభ్యులు మాట్లాడారు. ఈ గవర్నరు ప్రసంగం సంత్సరానికి ఒకసారి పర్యవసించడం జరుగుతుంది. కాని దానిపైన సభ్యులు తుచ్ఛంగా చర్చించడంకొరకు టైమ్‌చాల తక్కువ ఇవ్వడం జరుగుతూ ఉంది. మీరు 3 రోజులు 4 రోజులు అనుకుంటాను దీనికి వ్యవయం ఇవ్వడం జరిగింది. కాని 300 మంది గౌ॥ సభ్యులున్నారు. ఇంతపెద్ద ఆంధ్రరాష్ట్రంలో నలుమూలలలో ఏ ఇబ్బందులు జరుగుతున్నవో ఈ ప్రసంగంపైన చర్చ చేసేటటువంటి అవకాశం కలిగించడం లేదని నా అభిప్రాయం. కనీసం వారంరోజులు ఈ గవర్నరు ప్రసంగంపైన మాట్లాడే అవకాశం సభ్యులకు కలిగించాలని మనవిచేస్తున్నాను. ఇంక ఈ గవర్నరు

ర్నరుగారు తమ ప్రసంగంలో—ఎ దుకంటే ఈ ప్రసంగం ప్రతిసారీ ఉన్నదో ఈ సమస్యను చాల కుదింపుచేశారు. ఈ ప్రసంగంమీద సభ్యులు మాట్లాడే దానికి కొంత మందికి ఎక్కువ మాట్లాడే వారికి 30 నిమిషాలు, ఆ తరువాత 20, నిమిషాలు, 10 నిమిషాలు, 5 నిమిషాలు ఈవిధంగా తగ్గించడం జరుగుతూ ఉన్నది. అయితే ఇప్పుడు పంచాయతీసమితులలో కనీసం ప్రతి సభ్యుడు 7 నిమిషాలు మాట్లాడే అవకాశం ఉన్నది. ఆవిధంగా ఒక చట్ట రూపంలో దీనికికూడ ఒక బిల్లు తీసుకొని వచ్చి ప్రతి సభ్యుడు 20 నిమిషాలు లేక 10 నిమిషాలో మాట్లాడేటటువంటి అవకాశం కల్పించాలని అలాంటి బిల్లు తీసుకురావాలని మనవిచేస్తున్నాను. అయితే గవర్నరుగారు పేర్కొనగించిన దానిలో పంచాయతీ ఎన్నికలు చాల ప్రశాంతంగా జరిగినవి ఏకగ్రీవంగా 7117 పంచాయతీలలో జరగడం చాల సంతోషం అని వారు సంతోషాన్ని ప్రకటించారు. కాని ఈ పంచాయతీలు మొట్టమొదలు లంచాలతోనే పెట్టుకోవడం జరిగింది. ఇక్కడ ఈ ప్రజాస్వామ్యంలో ఈ పంచాయతీలు అందరకు పంచాయతీలకు నిలబడేదానికిగాని ఓటు సద్వినియోగం చేసుకొనేదానికిగాని అవకాశం ఉన్నదని చెప్పుకోబడేదానికి మొట్టమొదలే ఈ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఇక్కడనుంచి ప్రారంభం అయినది. ఏకగ్రీవంగా వచ్చినవారికి లక్షల రూపాయలు మేము ఉచితంగా గవర్నమెంటు ఇస్తుందని చెప్పడం జరిగింది. అలాంటప్పుడు అక్కడ ఏకగ్రీవంగా నిలబడాలంటే ఎవరు నిలబడాలనే సమస్య వచ్చింది. నిజంగా ప్రజలకు సంబంధించినటువంటి పనులు జనానికి సంబంధించినటువంటివారు వచ్చే అవకాశం లేకుండా కాము కోరినటువంటివారే వచ్చేటటువంటి ఈ అంత గొండివారు ఇచ్చేటటువంటి వ్యవహారం దీనివల్ల బోధపడుతున్నది. ఉదా హరణగా నేను, వరంగల్ తాలూకాలో ముప్పారం అనే గ్రామంలో చాలమంది నిలబడ్డారు. నిలబడ్డవాళ్ళమ విత్‌డ్రా చేసుకోడానికి చాల ప్రయత్నాలుచేశారు. ఏకగ్రీవంగా వచ్చినట్లయితే మన గ్రామాభివృద్ధికి ఎంతో డబ్బు వస్తుందని చెప్పారు. ప్రజలను రెచ్చగొట్టారు. ఆయన నేమ విరమించుకోను మీరు విర మించుకోండి. మనకు ఎట్లయినా వస్తుందికదా మీరు ఎందుకు పోటీచేస్తారని చెప్పి వందలూ ఆయనను విరమించుకొనేందుకు ఇది కాదని కొంతమందిని కాగించి ప్రజలను రెచ్చగొట్టి మవ్వు గ్రామానికి తచ్చే డబ్బును ఉడగొట్టారు. ఉడగొట్టి మన్నాకూడా మవ్వు విరమించుకోవాలని పెద్ద ఎత్తున ఒత్తిడితెచ్చి బాంబులు చేయించడంవల్ల అయన తట్టుకోలేక కాము విజయదుందుభి విరమించుకోవడంజరిగింది అయితే ఇప్పుడు ఈ పంచాయతీల [illegible]

పెట్టారో అది సుమారు 60– 61 అప్పుడు ప్రింట్ అయినది. అప్పటికి ఇప్పటికి ఎంతమంది ఓటర్ల లిస్టులో పేర్లొచ్చివుంటారు. వాళ్ళందరు ఓట్ లేకుండా పాత లిస్టునే ఈ పంచాయతీలలో ఉపయోగించడం జరిగింది. దీనివల్ల 300, 400 మంది గ్రామానికి ఓట్ చేయలేకపోయినటువంటి ఘటనలుకూడ ఉన్నవి. అయితే వారు ప్రకటనచేశారు. కొద్దిరోజులు ఉన్నదనగా మీరు ఓటర్ల జాబితాలో లేనట్టిది ఉన్నట్లయితే మీరు చేర్పించుకోవాలని. కాని స్టాంపులు పెట్టాలంటే స్టాంప్సులు దొరకవు. ఇక్కడ ఈ ఓటర్ జాబితాను ఎందుకు ఈవిధంగా పేర్లు లేకుండా చేస్తున్నారు అని ఓటర్ జాబితాను రాపేటటువంటి పటేల్ పట్వారీలకు గాని ఏమైనా ఇన్స్ట్రక్షన్సు ఇచ్చినారా? వారిపైన చర్య తీసుకున్నారా అంటే మాత్రం లేదు. చాలమంది పెద్దవాళ్ళకు ఓట్‌చేసే హక్కులేకుండా ఓట్ జాబితాలో ఉంది. అయితే ఇక ఈ లంచాలు, ప్రోగించుట ఇవి చాలవరకు జరిగినాయి అని ఓటువైపు ఉన్న సభ్యులుకూడ చెప్పడం జరిగింది కాని ఈ లంచాలు, ప్రోగించడం ఎవరివల్ల సాధ్యమౌతుంది అనేదికూడ గమనించాలి. దీనిలో ఈ లంచాలు ఇవ్వడం, ఒక పంచాయితీకి మెంబర్లు ఎన్నిక అయినప్పటినుంచి సభ్యుని తీసుకొనిపోయి ఒక దొడ్డిలో కూర్చోపెట్టి ఆయనను అక్కడనుంచి రాను స్వేచ్ఛగా తన ఓట్‌ను సమితిచేయకుండా జరిగింది ఇదేవిధంగా కరీంనగర్ జిల్లాలో హుజూరాబాద్ తాలూకాలో ఎల్వాకుర్తి సర్పంచ్ బుచ్చిరెడ్డి అనే ఆయనను అన్నారెడ్డి అనే ఒక కాంగ్రెస్ వ్యక్తి ఆయనే తన జీప్‌లో తీసుకొని ఆయన గారు తని కాంప్‌కు తీసుకుపోతుంటే అక్కడనుండి జనార్ధన్‌రెడ్డి అనే ఇంకో కాంగ్రెస్ గ్రూప్ ఆయన 4 జీప్‌లలో వెంటాడి వానిని గీరావేసి ఆసభ్యుని తీసుకొని—మళ్లీ అక్కడ రాతిపల్లి అని సుల్తానాబాద్ తాలూకాలో ఆయన కాంప్ చేశాడు. అక్కడకు ఈ సంగతి తెలుసుకుని ఈ అన్నారెడ్డిగారు వెంటనే 4 తుపాకులు. 4,5 వందల మందిని కర్రలు కట్టెలు తీసుకొని అక్కడకు వెళ్ళి ఆ గ్రామంమీద దాడిచేసి మళ్లీ ఆ సభ్యుని పట్టుకొనిరావడం జరిగింది. ఇలాంటి ఘట్టనలు జరుగుతూ ఉంటె, గవర్నరుగారు తమ ప్రసంగంలో చాలా ప్రశాంతంగా ఎన్నికలు జరిగినాయని చెప్పారు. ఇంకొకటి వరంగల్ జిల్లాలో బర్కాల్ తాలూకాలో, ఇప్పుడే రాంగోపాలరెడ్డిగారు చెప్పినట్లు, వరంగల్ జిల్లా పరిషత్తు chairman గా ఉన్నటువంటి ధర్మారెడ్డి తన గ్రామములో deposit కూడా పోయింది. పంచాయితీలో ఆలాంటివారిని సమితికి తీసుకురావలెనని, అక్కడ కొంతమంది పోలీసు బందోబస్తు కూడ ఆయనకు రక్షణఇప్పించి, అక్కడ

కె. నరసింహారెడ్డి ఇంకొక గుంపువారిని, వారి సభ్యులను ఎత్తుకొనివచ్చి తమ ఇంటిలో పెట్టుకోవడం జరిగింది. సమితి election నాడు ఆయన తమ జీప్ ముందు వెనుక పోలీసు van నడిపించుకొంటు ఆ సభ్యులను తీసుకువచ్చి, వారిని ఆ గదిలోకి తీసుకు వెళ్లేటప్పుడు, 'ఏమయ్యా మా సభ్యులను మాకు ఎందుకు ఇవ్వరు, ఇదేమి ప్రజాస్వామ్యము అని వారు అడిగినందుకు, వారిని విపరీతంగా బూతులు తిట్టారు. వెంటనే వారికి కోపమువచ్చి, చెప్పులతోను, కర్రలతోను కొట్టుకోవడం తటస్థించినది. ఆలాంటి ఘట్టనలు జరుగుతూ ఉంటే, ఇది చాలా ప్రశాంతంగా, ప్రజాస్వామ్య పద్ధతుల ప్రకారంగా ఎన్నికలు జరిగినాయి అంటే చాలా అన్యాయం. నిజంగా ఇక్కడ ఉండే 800 మంది సభ్యులు, తమతమ నియోజక వర్గాలలో ఏమేమి జరిగినాయో చెప్పాలంటే ఇక్కడ సమయము చాలా తక్కువ ఇస్తున్నారు. ఈ సమయాన్ని ఒక బిల్లు రూపంలో ఇవ్వాలని మనవి చేస్తున్నాను. తరువాత విద్యావిధానంలో లోపము ఉన్నదని చాలా మంది గౌరవ సభ్యులు చెప్పారు. నిజంగా ఈ లోపము ఏమిటి? మొదటి లోపము గవర్నమెంటు దగ్గర నుంచే జరుగుతున్నదని నేను భావిస్తున్నాను. ఈవేళ పిల్లవాళ్లకు పుస్తకములు అందించడంలో school open చేసి నెల అయినా కూడా ఇంకా అవి press లోనే ఉంటున్నాయి. ఎందుకు ఈ అవ్యవస్థ ! గవర్నమెంటుకు డబ్బులేకనా ? లేక ప్రెస్ కాకనా? యంత్రంలేకనా ? అది మాపాల తరువాత కూడా కొన్నపుస్తకములు అందించలేని పరిస్థితులు మనగవర్నమెంటులో ఉన్నవి, అంటే అసలు లోపము ఇక్కడ కనిపిస్తున్నది. ఒక సిద్ధాంతి తన పంచాంగమును ఆరు మాసములలో వ్రాస్తాడు, భవతి భిక్షాందేహి అని అడుగుకొని అతడు అచ్చువేయించి సంవత్సరానికి మూడుమాసాల ముందే దానిని అందిస్తాడు.

కనుక, అంతకంటే హీనమైపోయిందా గవర్నమెంటు? ఈ గవర్నమెంటుకు డబ్బు లేదాఎందువల్ల ఈ జాప్యము జరుగుతుందని అడుగుతున్నాను. తరువాత, విశాలాంధ్ర కావాలని మనమంతా పాటు పడ్డాము. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రము ఎందుకు కావాలని ప్రజలు అడిగారు? మనభాషా సంస్కృతులన్నీ కాపాడుకోవాలని. ముక్కలు ముక్కలుగా అయిపోవటంటే తెలుగుజాతి ఏకము కావాలని విశాలాంధ్ర కావాలన్నాము కాని, ఈ వేళ మళ్లీ ఇంగ్లీషు ఇక్కడ మన రాష్ట్రములో ఉండాలని, ఇంగ్లీషు బిల్లును తీసుకురావడం జరుగుతున్నది. నిజంగా చాలా కాలం, దాని పరిమితి ముగిసిపోయింది. కాబట్టి దానిని పునరిద్ధరించడానికి ఇంగ్లీషు బిల్లును తీసుకొనివస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ :- ఆ బిల్లు వచ్చినప్పుడు, ఆ విషయం మాట్లాడవచ్చు.

శ్రీ కె రాఘవులు : ఈ ప్రసంగంలో అదికూడా ఉన్నది. అందువల్ల, మనవిచేస్తున్నాను. అయితే విశాలాంధ్ర కావాలనడం, భాషాసంస్కృతి బాగు పడాలి అన్నప్పుడు, తెలుగులోనే ఈ చట్టాలన్ని చేసుకోవాలి. మనం తెలుగు బిల్లు తీసుకురావడానికి ఎందుకు ఆలస్యము జరుగుతున్నది ? దీనిని ఎందుకు ఇంత కించవరుస్తున్నారో నాకు ఏమీ అర్థం కావడంలేదు. కనుక ఆ బిల్లును మాత్రం ఇప్పుడు తీసుకురావడం అన్యాయమని నేను భావిస్తున్నాను.

శ్రీ పి. గున్నయ్య (కొత్తూరు) :- అధ్యక్షా, గవర్నరుగారి ఉపన్యాసము 25వ తేదీ, 4 గంటలకు సభ్యులందరికీ అందజేశారు, దాంట్లో చాలా మంచి విషయాలు సద్భావాలు ఉన్నందుకు వారికి హృదయపూర్వకంగా వందనాలు అందజేస్తున్నాను తదుపరి ఇప్పుడు ప్రజాస్వామ్య దేశములో, 1959 నుంచి అనుకొంటాను పంచాయతీరాజ్ ఏర్పడింది. ప్రముఖ ప్రజాస్వామ్య వాదులు, విశ్వమానవకోటి ప్రముఖ ఉదార స్వభావులు అయినటువంటి జవహర్లాల్ నెహ్రూ, గారు ఈనాడు మన మధ్య లేరు. అయినప్పటికినీ. వారు ఈ 40 కోట్ల జనుల హృదయంలో ఆశాజ్యోతి అయి ఎల్లప్పుడు వెలుగుతున్నాడు. అందుకని, ఈ మధ్యను జరుగుతున్న పంచాయితీ ఎన్నికలు, సమితి ఎన్నికలు సందర్భంలో మన మిత్రులు జి, సి. కోదండయ్యగారు చెప్పిన ప్రకారంగా ధనవంతులే ఇప్పుడు పంచాయితీ సమితి అధ్యక్షులు అయ్యారు. ధనవంతులే ఇప్పుడు గ్రామాలలో పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్లు అయ్యారు, మన రాష్ట్రములో సుమారు 1 లక్ష 50 వేలు పంచాయతీ ఎన్నికలు జరిగినాయి. 15,223 పంచాయితీలు ఎర్పడినాయి, అందులో 7117 పంచాయితీలు పోటీలేకుండా జరిగినాయి. అందుకు గాను గవర్నరుగారు మన రాష్ట్రములో ఇంచుమించు సగానికి సగం elections సద్భావంతోటి జరిగినాయని చెప్పారు. అది చెప్పక తప్పదు. కాని, కీర్తిశేషులైనటువంటి పండిట్ జవహర్లాల్ నెహ్రూ, మహాత్మాగాంధిగారి ఆశయాలు తీసుకుంటే ప్రజాస్వామ్య రోజులలో గ్రామాలలో ఉన్నటువంటి ఒక వేదవాడు కూడా పంచాయితీబోర్డు ప్రెసిడెంటు కావాలని, ఆ సమితిలో ఉన్నటువంటి ఒక సామాన్య మానవుడు, ఒక హరిజనుడు పంచాయితీ సమితి ప్రెసిడెంటు కావాలని ఆనేటటువంటి ఉద్దేశంతో చేశారు. అది ముమ్మందుగా, మొదటలోనే మన ప్రియతమ నాయకులైన సంజీవరెడ్డిగారు మన దేశంలోనుంచి

సం. నుంచి అమలు జరిపారు. అది ముమ్మాటికి ఎంతో అప్రజాస్వామికంలోకి వస్తుంది. అయినప్పటికి కూడా ఈ జరిగేటటువంటి ఎన్నికలలో పంచాయితీ ప్రెసిడెంటు జరిగే ఎన్నికలో గ్రామస్తులంతా అతనిని ఎన్నుకున్నప్పుడే ఎవరూ హరిజనుడు రావడానికి అవకాశం ఉంటుంది. అలాగే పంచాయితీలో కూడా సమితిలో ఉన్నటువంటి గ్రామాలన్నీ సమితి ప్రెసిడెంటును ఎన్నుకొన్నప్పుడు ప్రజాస్వామ్యం అని పించుకొంటుంది. కాని ఈ వాదు చూస్తే ఈ 15223 పంచాయితీలలోను 11 పంచాయితీలలో మాత్రమే వచ్చారు. ఆ గ్రామ ప్రజలు సద్భావముతో అలాగేమరి హరిజనులు ఎక్కడికూడా ఒక పంచాయితీబోర్డు ప్రెసిడెంటు అయినా కాలేకపోయినారు. కారణం, ధనవంతులు ఓట్లు కొంటున్నారు. అలాగే ఈ మద్యపాన పిశాచాన్ని ప్రతి 5 సంవత్సరములు పిల్లవాడు మొదలుకొని 90 సంవత్సరముల ముసలివాడు వరకు కూడా, ప్రజలలో బాన్ని అభివృద్ధి చేస్తున్నది ఈ ప్రభుత్వము-కాబట్టి ఈ సారా విషయములో తగిన కట్టు దిట్టాలు చేయవలెనని నేను ప్రార్థిస్తున్నాను. ప్రతి గ్రామంలోను సారాదుకాణాలు ఉన్నటువంటి వారే ప్రెసిడెంట్లు అయ్యారు. ఖంచుమించు ఒక్కొక్క సమితి election కు ఒక లక్ష 50 వేలు కనీసం 30 వేలు తక్కువ లేకుండా ఖర్చుపెట్ట పంచాయితీ సమితి ప్రెసిడెంటు అయ్యారు అన్నమాట. కాబట్టి లంచగొండితనం, అరాచకము, దినదినము పెరిగిపోతున్నది. కాబట్టి దీనిని అరికట్టడానికి ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకొంటుందో నాకు తెలియదు. ఇప్పుడు మన సందాగారు ఈ అవినీతిని తప్పకుండా అరికట్టుతామని అంటున్నారు. ఓటుకు 10 వేలు రూపాయలు ఇచ్చారని తెలుస్తున్నది. మరి ఈ U. I. U. పోలీసు నిబ్బంది ఎక్కడ ఉన్నారు. ఏమిచేస్తున్నారని, పీరంతా తగిన కట్టుదిట్టాలు ఎందుకు చేయలేదు? అలాంటప్పుడు ప్రజాస్వామ్యం అని ఏ విధంగా అనిపించుకొంటుందని అడుగుతున్నాను. కాబట్టి ప్రభుత్వమువారు పంచాయితీ elections లో పంచాయితీ ప్రెసిడెంటును గ్రామస్తులందరు కలసి ఎన్నుకోవాలి. ఆ విధంగా నే సమితి ప్రెసిడెంటును గ్రామాన్ని కలిసి ఎన్నుకోవాలని ఆ విధమైనటువంటి చట్టాన్ని ఏర్పాటు చేయాలని ప్రార్థిస్తున్నాము. వీటుంటే జిల్లాపరిషత్తులలో కూడా అదేవిధంగా చేయాలని ప్రతిమితికే 1½ లక్ష రూ. వేలు అయితప్పుడు జిల్లా పరిషత్తుకు 50 లక్షలు అవుతాయి. ఈవాంటి పరిస్థితులలో ఈ ఖర్చులు చూస్తే తీవ్ర గాంభీర్యం కట్టించడానికి చర్యలు తీసుకోవాలి. అలాకాకుండా దొంగలకు దొరలు ధనము నిపతీయముతో ఉన్నటువంటిది ఇది ఎవరికి ప్రయోజనకారి

సిటీలో రు, 100ల జీతగాడు బ్రతుకుట కష్టంగా ఉన్నది 4 మాసాల క్రిందO-1-0కు ఇచ్చే చింతపండు ఇప్పుడు 0-6-0 ఖరీదు అయినది.ఒక అణా తోటకూర10 మందికి వచ్చేటటువంటిది ఇప్పుడు 0-4-0 పెట్టి కొనవలసి వస్తోంది. సామాన్య ప్రజానీకంలో రు, 40, రు. 45లు జీతంతెచ్చుకునేవారుకూడ ఉన్నారు, వారు ఏ విధంగాజీవిస్తారు? పెద్ద పెద్దషావుకార్లు రైతులనుండి ధాన్యం రు. 20లుచొ॥ కొన్నారు. ఇప్పుడు బియ్యం రు. 75 లకు అమ్ముతున్నారు. ప్రతి వస్తువ బ్లాక్ మార్కెట్ చేసి అమ్ముతున్నారని అందరూ ఓపెన్‌గా అంటున్నారు. దీనికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటోంది, మనకు 15 మంది మంత్రులున్నారు. దయచేసి ఈ బ్లాక్ మార్కెటింగ్ కట్టించడానికి, లంచగొండితనం కట్టించడానికి ఇంకొక మంత్రిగారిని సృష్టించండి. ఇంకొక మంత్రిని వేసి ప్రత్యేకంగా వారు ప్రతి దుకాణానికి వెళ్లి ఎవరు ఎలా అమ్ముతున్నదీ చూడాలి. ఈ ఊరిలో కాఫీ 0-4-0 అయినందున నా బోటివాడు మానివేశాడు. బడ్డీ దుకాణంవద్ద 0-2-0 కు అమ్ముతున్నారు. మరి వీధవాడు ఏవిధంగా బ్రతుకుతాడు ? కనుక వినయపూర్వకంగా చెబుతున్నాను —ధరలు విపరీతంగా పెరగకుండ చూడటానికి, అవినీతి, లంచగొండితనం కట్టించడానికి ఒక మంత్రిని తప్పకుండ వేయండి. ఇదివరకు 10 బస్తాలు పండించేవాడు ఇప్పుడు 20 బస్తాలు పండిస్తున్నాడు. కాని. పండించే వానికి తినడానికి తిండి లేదు, కట్టడానికి ఒట్టలేదు. ఎడ్లబండిలో వెళ్లే షావుకారు ఈ నాడు చిన్న కారులో వెళ్లుతున్నాడు. ఈ లాభం ఎక్కడనుంచి వస్తోంది ? ప్రభుత్వం చేస్తున్న పనిఏమిటి ? మన గవర్నరుగారుకూడచాలా ఉత్సాహవంతులు, వారి పర్యటనలో, విశాఖపట్టణం చల్లగా ఉంటుందని అక్కడ camp వేసుకుంటారు. వారు లుంగీకిట్టుకొని బంగళానుంచి వెళ్లి ఒక బ్లాక్‌మార్కెటిరునే పట్టుకొని అరెస్టు చేయించివట్లయితే ఎంత బాగుంటుంది, గవర్నరుగారికి ఎంత పేరు వస్తుంది ? కాని ఏ విశాఖ పట్టణంలోనో, మధురలోనో వెళ్లి కూర్చుంటె ఏమిలాభం ? అలాగె మంత్రులు పర్యటనచేసేటప్పుడు గ్రామాలకు వెళ్లండి. ఆరోగ్యశాఖ మంత్రిగారు ఉన్నారు. హాస్పిటల్సులో కరప్షన్ జరుగుతోందని చెబుతున్నాము. వారు విశాఖపట్టణంలో కాకుండ గ్రామాలలో కేంపువేసుకొని అక్కడ ప్రజల ఆరోగ్యం ఎలా ఉన్నదీ కనుక్కుంటే తెలుస్తుంది. వ్యవసాయశాఖ మంత్రిగారు ఉన్నారు. ఎరువులు వగైరా విపరీతముగా ఇస్తున్నారు. విశాఖపట్టణం ఎరువులు అటు ఒరిస్సా కార్డర్లకు, ఇటు ఎరువులు మైసూరుకు వెళ్తున్నాయి. మా పల్లెలో ఆకులు అలమలు వేసి పండిస్తున్నారు,

వ్యవసాయ మంత్రిగారు ఎల్లెట్టూర్లిలో కేంప్ వేసి రైతులకు ఏమీ చేస్తారో తెలుసుకొని వారికి ఏమి కావాలో ఇప్పించాలి. అలాగే ఇండస్ట్రీస్ మంత్రిగారు కూడ చేయాలి. రోజూ ఎంతో బ్లాక్‌మార్కెట్ జరుగుతోంది. ఒక ఇల్లు కట్టుకోవటానికి రెండు లేక మూడు లారీలు కావాలంటే దొరకటం లేదు. ప్రస్తుతం బ్లాక్‌మార్కెట్‌లో రెండు లారీలు తెచ్చాడు. సంపన్నుడు అయినాడు. గత అసెంబ్లీలో ఈ బ్లాక్‌మార్కెట్ గురించి అరగంట డిబేట్ జరిగింది, ఆదరదర మాట్లాడాము. 1 టన్ను 5 వేల రూపాయల బ్లాక్‌మార్కెట్ జరుగుతోంది, ఒక యం. యల్. ఏ. కు 5 లారీలు దొరకనప్పుడు ప్రక్కన వాహనకారుకు రెండు లారీలు ఎలా వచ్చాయి? కనుక మంత్రులు పర్యటనకు వెళ్లినప్పుడు పట్టణాలలో కేంప్ చేయకుండా గ్రామప్రజలతో టచ్ పెట్టుకొని వారి కష్టసుఖాలు స్వయంగా తెలుసుకోవాలి. ధరలు తగ్గించడానికి, బ్లాక్‌మార్కెట్ కట్టించడానికి అదే పనిమీది తొంగుటకు ఒక క్రొత్త మంత్రిని నియమించాలని వినయపూర్వకంగా పూజ్యులు బ్రహ్మానందరెడ్డి గారిని ప్రార్థిస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదములు అర్పిస్తున్నాను.

శ్రీ బి.ఎచ్. నాగభూషణరావు (వరంగల్): అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంలో కొన్ని ముఖ్యమైన విషయాలు ఎదిలిపెట్టేశారు. ప్రజా హేతుకరమైన పెక్కు విషయాలమీద తమ ఖచ్చితమైన అభిప్రాయం చెప్పకపోవడం చాల నిరుత్సాహం కలిగింప జేసింది. ముఖ్యంగా ధరల విషయంలో వారు యిచ్చిన సమాధానం, చెప్పిన విషయాలు ఏమాత్రం అంగీకారంగా లేవు. దినదినం ధరలు పెరిగిపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో మూడవ మహాపట్టణమైన వరంగల్ విషయం చెబితే గవర్నమెంటు కాదు, ఇక్కడ ఉన్న శాసన సభ్యులందరు విచారపడక తప్పదు. వరంగల్ జిల్లా సర్‌ప్లస్ ధాన్యం పండించే జిల్లా. ప్రతిదినం నాలుగయిదు వేగనులకు తక్కువలేకుండా కేరళకు, హైదరాబాదుకు ఎగుమతి అవుతుంటాయి. క్వింటల్ బియ్యం రు. 90, 95, వరకు అమ్ముతున్నారంటే చాల విచారకరమైన విషయం. అక్కడ సెంట్రల్ కన్స్యూమర్స్ లో అవసరమైన సొసైటీస్ పెట్టారు. దాని క్రింద 17 fair-price shops పెట్టారు. కాని ఒకదానిలో కూడ గవర్నమెంటు సప్లయి చేసే బియ్యం దొరకవు. అదేమాదిరిగా 17 అమ్మకాలు మార్కెటింగ్ సొసైటీకి బియ్యం కొనమని యిచ్చారు. కాని వరంగల్ నగరంలో బియ్యం దొరకుట లేదంటే ఎంతో విచారపడవలసి యున్నది. 1 కిలో బియ్యం కావాలంటే దాదాపు 3 గంటలసేపు క్యూలో నిలబడాలి. పనిపాటలు వదిలేసి ప్రతినిత్యం మూడువాలుగు గంటలు బియ్యం కొరకు నిల

బడటం, చివరకు 30 మందికి మాత్రం ఇచ్చి, బియ్యం అయిపోయాయని మిగిలిన వారిని వెళ్లగొట్టుతున్నారు సర్ప్లస్ జిల్లా అయిన వరంగల్‌లో ఈ పరిస్థితి ఉన్నదంటే చాల ఘోరకరమైనటువంటి పరిస్థితి ప్రభుత్వం దాని ఆచూకీతీసి fair-price shops ఎక్కువ చేయాలి. వరంగల్‌లో బియ్యం దొరకడంలేదు అంటే ఫోపడాల్సి వస్తుంది.

కన్జూమర్స్ కో—ఆపరేటివ్ సొసైటీస్‌లో బియ్యం ఉండవు. సెంట్రల్ స్టోర్స్‌కు 3 లక్షలు, మార్కెటింగ్ సొసైటీకి 17 లక్షలు ఇచ్చారని చెబుతారు, కాని సెంట్రల్ స్టోర్స్ బియ్యం ఇవ్వదు. మార్కెటింగ్ సొసైటీ బియ్యం ఇవ్వదు. అవినీతికరమైన పనులు అక్కడ సొసైటీలు చేస్తున్నవి; వ్యాపారస్థులు చేస్తున్నారు. ప్రజలుమాత్రం ఇబ్బందులు పడుతున్నారు వారి ఇబ్బందులను ప్రభుత్వం ఏ తీరుగా తీరుస్తారో తెలుసుకోవాలని ఉంది. మా ప్రాంతంలో లేబర్ కన్జూమర్స్ కో—ఆపరేటివ్ సొసైటీ ఉంది. మాకు 9 నెలలునుండి ఫిక్సెడ్ ఉన్నప్పుడు సుఖమనిపించింది, ఎక్కడో అక్కడ బియ్యం తెచ్చుకోనేవారము; అమ్ముకోనేవారము. ఈ ఫిక్సెడ్ ఫిక్సేషన్ జరిగినతర్వాత ఏ హోల్‌సేల్ డీలర్ దగ్గరకు పోయినా బియ్యం లేవని చెబుతున్నారు. గతనెల నేను సి.టి.ఒ, కలెక్టర్ దగ్గరకు కనీసం 10 తడవలుపోతే. 800 బస్తాలు ఖర్చయ్యేచోట్ల, 130 బస్తాలుమాత్రమే సప్లయిచేశారంటే, అది వారి అసమర్థతను. ప్రభుత్వముయొక్క అసమర్థతను బయటపెడుతున్నది. ఐదువేల కార్మికులకు మేము ఇచ్చేదే కొద్ది. 800 బస్తాలు మేము ఖర్చుపెడుతున్నాము. అటువంటిచోట 130 బస్తాలు ఇచ్చి వర్దుకోమంటే వాడు ఏతీరుగా నెలరోజులు గడుపుకొంటారో చూడవలసిఉంది. బియ్యం సంగతి ఇట్లా ఉంటే—ఇక పంచదార సంగతి ఎట్లా ఉన్నదో చూద్దాము. మే నెలలో కోటా రాలేదు. ఏమిటి సంగతి అని అడిగితే, వరంగల్ జిల్లాకు తనుకు కోటా ఫిక్స్‌చేశారు; తనుకు ఫ్యాక్టరీనుండి రావాలి అంటారు. అక్కడ నుండి రవాణాలేదు; పంచదారరాదు; 30వ తారీఖున పంచదార వచ్చింది. 30 వ తేదీ రెండుగంటలు మాత్రము పంచిపెట్టారు, తరువాత మొత్తము బ్లాక్ మార్కెట్‌లో అమ్మివేశారు. అది కలెక్టర్‌గారికి ఎన్నోసార్లు చెప్పబడింది. కలెక్టర్ దానిమీద ఏమాత్రం శ్రద్ధతీసుకోలేదు. ఈనెల ఇంతవరకు కోటా రాలేదు. మే పోయింది, జూన్ పోయింది, యీ రెండునెలల కోటా ఏమయిరా అని అడిగితే అదేదో రిజర్వ్‌లో పెడుతున్నామంటారు. ప్రజలకుమాత్రం పంచదార దొరకలేదు. ప్రభుత్వం కంట్రోలు అనే పేరు పెడుతున్నది. కంట్రోలు

పేరుతో ఇంత అన్యాయం జరుగుతుంటే ప్రజలు ఎన్నిరోజులు ఈ ప్రభుత్వాన్ని సహిస్తారో చెప్పలేము ఇప్పుడు ఇసుముకు డి—కంట్రోలు అన్నారు. కంట్రోలు ఉన్నప్పుడు అసలు సరుకు దొరకలేదు. డి—కంట్రోలు అన్నప్పటికి—టన్నుకు 100 రు.లు పెరిగింది. సిమెంట్ బస్తా ధర రు. 7—8—0 ఉంటే వరంగల్‌లో 13 రు.లకు కూడ దొరకటంలేదు ప్రభుత్వం ఒక్క ఖచ్చితమైన పాలసీ లేకుండా కంట్రోలుపేరుతో ప్రజలను దోచుకొనే పెత్తందార్లను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని చెప్పవలసి ఉన్నది. కనుక ప్రభుత్వం ఆహారధాన్యాలు, బియ్యానికి ఒక ఖచ్చిత మైన పాలసీ ఏర్పాటుచేసి మళ్లీ ఫ్రీట్రేడ్‌కు అవకాశం ఇచ్చినట్లయితే పదో ఒక ధరకు బజారుకు బియ్యం దొరుకుతాయి. ఈరోజున బజారులో కొనటానికి బియ్యం దొరకటం లేదు. వరంగల్‌లో బియ్యం దొరకటంలేదంటే చాలా విచారకరమైన విషయమని మనవిచేస్తున్నాను. గవర్నర్‌గారి ప్రసంగంలో ఆయుర్వేదంగురించి రెండు మాటలు చెప్పారు. కొత్త కోర్సు పెడుతున్నామని చెప్పారు. ఒక విషయం మరచిపోయారు. 480 మంది జి.పి.ఐ.ఎమ్‌లో ఇదివరకు చదువుకొని పరీక్ష ఇచ్చారు. వారు వృత్తిలోకి రాబోతున్నారు. వారికి హౌస్‌సర్జరీకి ఎదైనా స్టయిఫెండ్ గ్రాంటుచేయమంటే, వారికి ఇంతవరకు ఒక పైసాకూడ ఇవ్వలేదు. ఎం.బి.బి.ఎస్. స్టూడెంట్స్‌కు 120 రు చొప్పున ఇస్తున్నా రట పిరి కోర్సుకూడ మంచి కోర్సు, వీరు ఆరు సంవత్సరాలు చదువుకొని ప్రజలకు వైద్యసహాయము చేయడానికి రాబోతున్నారు. అటువంటి వారికి కొంత స్టయిఫండ్ఇచ్చి వారిని అభివృద్ధిలోకి తీసుకువస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఎయిడెడ్ స్కూల్స్‌లో ఫీజు ఎంత అయినా వసూలుచేసుకోవచ్చు నని కొంతమందికి చెబుతున్నారు. అందువల్ల ఎన్నో ఇబ్బందులు కలుగుతున్నవి. ఒక స్కూలులో ఒక ఆడపిల్ల మగపిల్లవాడు చదువుకోవాలంటే నెలకు 15 రు॥ ఖర్చుపెట్టవలసివస్తున్నది. ఏస్కూలులో అయినా 10వ క్లాసువరకు ఆడపిల్లలకు ఫీజు లేకుండా చదువు చెప్పాలని గవర్నమెంట్ గ్యారంటీ ఇచ్చినా, ఎయిడెడ్ స్కూల్సు వసూలుచేయటము విచారకరమైన విషయము. ప్రభుత్వం దీని విషయంలో ఖచ్చితమైన పాలసీచేసి, ఎయిడెడ్ స్కూల్సులోగాని, గవర్నమెంట్ స్కూల్సులోగాని ఎక్కడైనాసరే ఆడపిల్లలకు ఫ్రీ ఎడ్యుకేషన్ ఇవ్వాలనే విషయం ఫండమెంటల్‌గా పెట్టకపోతే, విద్యాభివృద్ధి దెబ్బతింటుంది. [illegible] ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాము. [illegible] చెప్పవలసిన అవసరం ఎక్కువగాలేదని

చెప్పాలి. పరిజ్ఞాస్వామ్యం పేరుతో మనదేశంలో బూర్జువాలు వ్యాపించి పోతున్నారు. డిక్టేటర్‌షిప్ అభివృద్ధి అవుతున్నది. పోటీలేకుండా ఎన్నికైన వారికి కొన్ని వేల రూపాయలు ఇస్తామని ఒక ఆశ పెట్టినట్లుగా కనుపిస్తున్నది. ఇది ప్రజాస్వామ్యాన్ని నష్టపరుస్తుందని చెప్పక తప్పదు. సామాన్యమైన పౌరుడు, విజ్ఞానవంతుడైన పౌరుడు ఆ ఎన్నికల తరీఖాను చూసినట్లయితే—యీ దేశంలో ప్రజాస్వామ్యం ఇంకా ఎక్కువరోజులు ఉండదని వెంటనే అర్థం చేసుకొంటాడు. విజయవాడ అగ్నిప్రమాదాలనుగురించి నిష్పక్షపాతమైన విచారణ జరపవలెనని ఏ ఒక పార్టీమీదనో అవి తోస్తి, దుండగీళ్ళను వదలిపెడితే యీ అరాజకాలు ఇంకా పెరుగుతాయని చెప్పక తప్పదు.

(శ్రీ పి. శ్యామసుందరరావు (ఆచంట): అధ్యక్షా. ఇటీవల కాంగ్రెస్ పార్టీ లీడర్ ఎన్నిక జరిగినపుడు సంజీవరెడ్డిగారు మనరాష్ట్రం ఏ ఇతర రాష్ట్రాలకు ఏవిషయంలోనూ తీసిపోదని చెప్పారు. అయితే మన గవర్నర్‌గారి ప్రసంగము చూస్తే. మనరాష్ట్రాన్నే ముఖ్యంగా ఎదుర్కొంటున్నటువంటి విషయాలలో వారికి ఏమీ నిర్దిష్టమైన అవగాహనలేదని చెప్పక తప్పదు. పాకిస్తాన్ మొదలైన చోట్లనుండి భారతదేశానికి వస్తున్నటువంటి కాందిశీకుల సమస్య అందరికి తెలిసినదే. అలాగే ఇప్పుడు బర్మానుండి వస్తున్నటువంటి కాందిశీకుల సమస్య వారి ప్రసంగంలో ఎక్కడా తడవలేదు. నేను దీన్నిపై ఒక ప్రశ్న ప్రభుత్వానికి పంపిస్తే, అది మన రాష్ట్రానికి ఏవిధంగాను సంబంధంలేని విషయమని త్రిప్పి పంపించటం జరిగింది. అది మన రాష్ట్రానికి సంబంధంలేని విషయమైతే—బర్మా నుండి భారతదేశానికివస్తున్న భారతీయులలో ఆంధ్రులుకూడ ఉన్నారు. మద్రాసు రాష్ట్రంలో—అక్కడ వస్తున్నటువంటి తమిళులకు ఆ ప్రభుత్వం కొన్ని సౌకర్యాలు చేస్తున్నప్పుడు—ఆసమస్య మనరాష్ట్రానికి ఏవిధంగానూ సంబంధంలేదని చెప్పటం చాలా శోచనీయమైన విషయమని చెబుతున్నాను. బర్మాలో ఉన్న ఆంధ్రులవిషయం వాకు ప్రత్యక్షంగా తెలుసు. అనేకమంది మిత్రులు ఉత్తరాలు వ్రాశారు. అక్కడ వ్యాపారం జాతీయంచేసిన తర్వాత, 100 రు.ల నోట్లు 50 రు.ల నోట్లు చెల్లవని ప్రభుత్వం ప్రకటించి ఏడురోజులలో ప్రభుత్వానికి స్వాధీనంచేయమని చెప్పినతర్వాత—ఒక మిత్రుడు వ్రాశాడు. నలుగురు మనుష్యులవస్తే భోజనం పెట్టటానికి ఏమీ బాధ లేనటువంటి మాకు ఇవాళ బొయ్యి మీద కుండ ఎక్కటానికికూడ కష్టంగా ఉందని వ్రాశాడు. భారతదేశంలో అటు

వంటివారికి ఏమీ పరిచయములేదు. వారు అక్కడే పుట్టి పెరిగారు. కాని వారు భారతీయులుగానే ఉన్నారు. వారు ఇవాళ గత్యంతరంలేక భారత దేశానికి తరలివస్తున్నారు. లక్ష 50 వేలమంది వరకు భారతదేశం వస్తున్నారని అందులో ఆంధ్రులుకూడ ఉన్నారని పత్రికలలో వచ్చింది. పార్లమెంటులో చెప్పిన విషయంబట్టి అర్థం అవుతుంది. అయినప్పటికీ, మనకేమీ సంబంధంలేదని మన రాష్ట్రప్రభుత్వం చెప్పటం విచారకరమైన విషయము. మద్రాసురాష్ట్రంలో మద్రాసుకు 20 మైళ్ళదూరంలో శ్రీపెరంబదూరు అనేచోట 500 కుటుంబాలకు ఒక క్యాంప్ నిర్మాణంచేసి, కాలనీ కట్టి అక్కడ వారికి వృత్తులు ఏర్పాటుచేయటానికి మద్రాసుప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నట్లు పత్రికలలో వార్తలు వచ్చినవి. అటువంటప్పుడు మనకు సంబంధంలేదని చెప్పటం కార్యకారణహితమైనది. దానినిగురించి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. ఇవాళ ధరలు పెరుగుదల మనకు చాలా ఆందోళన కలిగిస్తున్నవి. ధరలు పెరుగుదలకు ప్రభుత్వం ఏవో కారణాలు చెప్పవచ్చునుగాక. మేము కొన్ని జి.ఒలు ఇస్యూ చేశామని గవర్నర్‌గారు తమ ప్రసంగంలో చెప్పటం జరిగింది. ఎన్ని జి.ఒలు ఇస్తూ చేసినా, చట్టాలుచేసి, అవి ఏవీ అమలు జరగటంలేదన్న సంగతి ఇంతకుముందు మాట్లాడిన మిత్రులు చెప్పినదానినిబట్టి అర్థం అవుతుంది. ఈ ధరలు పెరుగుదల ఎట్లా ఉన్నదో చూడండి. పర్వతీ వీటు 1963లో క్వింటల్ 62 రు. అయితే ఇప్పుడు 92 అయినది. బన్సీ వీటు 1963 లో క్వింటల్ 68 రు. అయితే ఇప్పుడు 105 రు. అయినది. చిట్లిన్ కిలో 1963 లో 2.80 ఉంటే ఇప్పుడు 2.45 బియ్యం (వరంగల్) 63 లో క్వింటల్ 75 ఉంటే, ఇప్పుడు 88 రు. నెల్లూరు బియ్యం 63 లో 77 రు. ఉంటే ఇప్పుడు 98 రు. అక్కుళ్లు 50 రు. అయితే ఇప్పుడు 88 రు. జవారు గత సంవత్సరం 44 రు. అయితే యీ సంవత్సరం 61 రు, గ్రౌండ్‌నట్ అయిల్ కిలో 1,80 అయితే ఇప్పుడు 2.30, టిల్ అయిల్ కి.లో 2.35 గత సంవత్సరమైతే 3.15 యీ సంవత్సరం పప్పులు క్వింటల్ గత సంవత్సరం 92 రు. అయితే యీ సంవత్సరం 125 రు. క్లాక్ గ్రామ్ గత సంవత్సరం 98 రు. అయితే యీ సంవత్సరం 105 రు. ధర అయినది. ఈ విధంగా ధరలమట్టి చూస్తే గత సంవత్సరం కన్నా, యీ సంవత్సరం రెండు మూడు రెట్లు కూడ ధరలు పెరిగినట్లు కనిపిస్తుంది. ఆ ధరలు పెరుగుదలమీద ప్రభుత్వం తీసుకొంటున్న తీవ్రమైన చర్యలు ఏమిటో గవర్నర్‌గారి ప్రసంగంలో మాత్రం చెప్పలేదు.

బజారులోకి వెళ్ళిన ప్రతి మానవుడు అర్థంచేసుకుంటున్న విషయం దీనిని గురించి శీఘ్రమైన చర్యలు ఏవీకూడ నిర్దుష్టంగా గవర్నరుగారి ప్రసంగంలో చెప్పలేదు. ఏవో కొన్ని G O. లు issue చేశాము. ధరల పట్టి పంపించాము అని చెప్పడంతో సరిపోదు. ధాన్యాగారమైన పశ్చిమ గోదావరి జిల్లాలో తీవ్రమైన ఆహార సంక్షోభం ఉన్నది. స్త్రీలు పిల్లలు బుట్టలు పట్టుకొని బియ్యం దొరకక బజారులో కొట్ల దగ్గరకు మిల్లులు దగ్గరకు తిరుగుతున్నట్లుగా పత్రికలలో వార్తలు వస్తున్నాయి. నర్సాపురం తాలూకాలో బియ్యం కొట్లవాళ్ళు మాకు ప్రభుత్వం వారు నిర్ణయించిన rates కు దగ్గరగా ఉండడంలేదు మిల్లులో వాళ్ళు యిచ్చే బియ్యం అందుచేత ప్రభుత్వం రేటుకు మేము యిక్కడ అమ్మవలెనంటే అమ్మలేము అని కొట్లు మూసివేయడానికి సిద్ధం అయితే ఆయన రక్షణ ఆయన చేసుకుంటున్నారు. కొట్లు మూసి ఉంచకండి తెరిచే ఉంచండి అని చెపుతున్నారు. అది బహిరంగ రహస్యం అందరకు తెలిసిన విషయమే, దీని గురించి ప్రభుత్వం మీన మేషాలు లెక్కపెడితే చాల ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతుందని చెపుతున్నాను. N.G Os విషయం. మన రాష్ట్రం ఏ విషయంలోను తీసిపోదు. ఇతర రాష్ట్రాలలో కమీషను చేసిన సదుపాయాన్ని అయినా N. G Os కు చేయలేదు. ఇటీవల కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు మొత్తం అంతా కూడ ఈ ధరల పెరుగుదలను దృష్టిలో పెట్టుకొన్నప్పుడు తమ జీవనభృతి పెరగవలసి ఉన్నదని ఏకగ్రీవంగా చెపుతున్న విషయం అందరికీ తెలుసు. ఈ ధరల పెరుగుదల విషయంలో ప్రభుత్వం తయారుచేసే పట్టికలలో కూడ అనేకలోపాలు తీసుకవచ్చి చూపించిన సంగతి అందరికీ తెలుసు. ఆ లోపాలు జరిగినాయని కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది ఇవన్నీ జరిగిన తరువాత ధరలు విపరీతంగా పెరిగిపోతున్నప్పుడు మరీ మధ్య తరగతి ఉద్యోగులు, వెనుక మరొక ఆధారం ఏమీలేకుండా కీతంమీదే ఎలా జీవిస్తారు! ధరల పెరుగుదల ప్రకారంగా తమ జీవనభృతి పెరగాలి అనే సూత్రాన్ని ప్రభుత్వం అంగీకరించవలసిన సమయం ఏర్పడింది. ఆ రకంగా ప్రభుత్వం దానిని గురించి ఆలోచించవలెనని చెపుకున్నాము. Localization విషయం రెండు ఏళ్ళనుంచి అంతు బొంతు లేకుండా యిలాగే నడుస్తున్నది. Localization జరిగినా విపరీతమైన వ్యత్యాసాలవల్ల అక్కడ ఉన్నట్టువంటి డెల్టా రైతాంగం ఎంతో బాధ పడుతున్నారు. గత సంవత్సరం విపరీతంగా పెనాల్టీలు వేస్తే ఆందోళన వచ్చినప్పుడు, ఆ మంత్రిగారు శాసనసభ్యులను సమావేశపరచి అందరితో ఆలోచించి మళ్ళీ మార్పు చేస్తామని

చెప్పడం జరిగింది. ఆ మార్పు ఏమి చేశారో ఏమైనా ఇబ్బందులు వచ్చాయో వాటిని పరిష్కరించాలి. ఈ సందర్భంగా నేను ఒక్క విషయం మనవి చేయదలచుకున్నాను. పశ్చిమ గోదావరి జిల్లాలో ఉన్న గ్రామంలో సీసు తోటలు కోటిపల్లి తోటలు గత 50 సంవత్సరాలుగా ఉన్నాయి. ఆ తోటలకు ఘాసులకు సీసు వెళ్ళడానికి, రవాణాకు, పైర్, ఇతర వాటికి కొన్ని localization ప్రకారంగా ఏర్పాటు చేయడం జరిగింది. గత 50 ఏళ్ళ నుంచి ఎన్నడూ కూడా పడలేదు. ఈ తోటలకు ఎప్పుడూ నీరు పెట్టడం ఉన్నది. నిమ్మకాయ సంగతి కొబ్బరికాయ సంగతి అందరికి తెలుసు. ఇతర రాష్ట్రాలకు, ఇతర చోట్లకు కూడ ఎగుమతి చేస్తున్న ప్రాంతం. ఆ ప్రాంతంలో ఉన్న 7వ నంబరు తోటలన్నీ కూడ, localization వచ్చిన తప్పనిసరి, పైర్ నిర్మాణం వల్ల మొత్తం ఆ తోటలన్నీ తడిచిపెట్టి పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ పదు విధించిన పెనాల్టిలు అన్నిటిని కూడ రద్దు చేయడమే కాకుండా ఆ పైపును తొలగడం, localization కోసం వచ్చిన కేడాను సరిచేయడంకోసం ప్రయత్నాలు చేయాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పుడు జూలై, ఆగస్టు నెలలో విపరీతంగా వర్షాలు ప్రారంభం అవుతాయి. వశిష్ట గోదావరి జిల్లాలో ఆగస్టు నెలలో గోదావరి వరదలు వస్తాయి. సరిగా వరదలు వచ్చినప్పుడు వర్షాలు విపరీతంగా కురిసిన అనంతరం ఆ నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి అవ్వడే కలరా ప్రారంభం అవుతుంది. ఇటీవల పత్రికలలో ఒక వార్తకూడ వచ్చినది. నాకు తేది సరిగా గుర్తులేదు. మనదేశంలో కలరా వచ్చే ప్రమాదం కనిపిస్తున్నది. అందుచేత అన్నిచోట్ల కూడ తగినంత నివారణ చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం హెచ్చరికచేస్తూ ఒక ప్రకటన పత్రికలలో నేను చూశాను. ఇటీవల కలరావచ్చి hospital లో join చేసిన తరువాత ఎక్కువమందిగురు చని పోయినట్లు ఒక వార్త వచ్చినది. ఇక ముందు వచ్చేనెల కలరా వచ్చేప్రమాదం వచ్చిన తరువాత మేము ఏదో చర్యలు తీసుకున్నామని ప్రతి సంవత్సరం ఆరోగ్య శాఖ మంత్రిగారు చెపుతూ ఉంటారు. కేంద్ర ప్రభుత్వం హెచ్చరించిన తక్షణమే కూడ దీనిని నివారించడం కోసం ఇప్పటి నుంచి తగినచర్యలు తీసుకోవాలనిమని చేస్తున్నాను.

శ్రీ టి. వి. కాళ్ళకూరి : అధ్యక్షులవారు గవర్నర్‌గారి ప్రసంగాన్ని అభినందిస్తూ తెచ్చిన తీర్మానమును బలపరుస్తూ ఒకటి రెండు మాటలు మాట్లాడదలచుకున్నాను. సభ్యులు అనేకమంది ఆహార సమస్య గురించి ప్రస్తావించడం జరిగింది. అదొక తీవ్రమైన సమస్య అందోళన కలిగించే సమస్య. ఈ సమస్య గురించి ప్రభుత్వం [illegible]

ముఖ్య ఆలోచన చేయడం, దానిని నివారించడానికి ధరలను స్థిరీకరించి అదుపులోకి తేవడానికి వివిధ స్థాయిలలో సంప్రతింపులుచేసి తీర్మానాలు చేసుకోవడం, కావలసిన చర్యలు తీసుకోవడం జరుగుతూ ఉన్నట్లుగా చూస్తున్నాము. దురదృష్టవశాత్తు వీటి ఫలితం మాత్రం శూన్యం అయిపోతున్నదని ఒప్పుకోక తప్పదు. ధరవరలను గురించి వివరాలలోకి అంకెలలోకి నేను పోను. కాని ఒక విషయం అందరికి తెలిసిన నగ్నసత్యం. వాస్తవికమైన విషయాన్నిమాత్రం మనం మరుగు పరచలేము. ఈ రోజు సామాన్యుడు అయినవాడు, కేవలం రెక్కలమీద బ్రతికేవాళ్ళు అన్నంతినే స్థితివేరు. రెండుపూటలు గంజి త్రాగేపరిస్థితి లేదు అనేనంగతి మాత్రం ఒప్పుకోవాలి. కేంద్రప్రభుత్వంగాని రాష్ట్రప్రభుత్వంగాని ఈసమస్యకు hotch potch solution యిస్తూ వెళ్ళారుతప్ప సమగ్రమైన ఆలోచనచేసి శాస్త్రీయంగా ధరలు స్థిరీకరించడానికి planned economy ఉన్న సంక్షర్షంలో ఆలోచనచేయక పోవడం చాల విచారకరమైన విషయం. ఆధునిక దేశాలలో prices stabilize చేసిన మెషినరీ సృష్టించడం, దానిని నిడిపించడం చాల క్లిష్టమైన వ్యవహారం. అదికాక పోయినప్పటికిని మనదేశానికి అనుగుణ్యంగా ఉండే వ్యవహారం ఏదైనా ఆలోచించి ఈ ధరవరలను గురించి ఆలోచన జరిగిందా అంటే ఆలోచన జరగలేదు. సానుభూతి చాల ఉన్నది. కృషి చేస్తున్నారు. చాల time వినియోగిస్తున్నారు. అయినప్పటికి కూడ ఈ సమస్య పరిష్కారానికి చేసినటువంటి ఆలోచన సరైనటువంటిది కాదు ఇప్పుడైనా ఆలోచిస్తే చాల సంతోషిస్తాము. ఎంత కాలం వైద్యం చేసినా మంచం మీద నుంచి రోగి మాత్రం బైటికిరాడు, చిన్నప్పుడు నేను చదువు కొన్నాము. వైద్యుడికి యిచ్చిన చెయ్యి, watch maker కు repair కు యిచ్చిన watch కూడ ముందుచూపే గాని, వెనకచూపు చూడదు. ఆ రకంగా మన పరిష్కార మార్గం ఉన్నది. ఇప్పటికైనా కొంచెం ఆలోచించవలసిందిగా నేను ముఖ్యమంత్రి గారికి చెపుతున్నాను. 1946లో మనకు ప్రకాశం పంతులుగారు Chief Ministerగా ఉండగా Producer-cum-Consumer Co-operative Societies స్థాపించాలని ప్రయత్నం చేశారు. జపాన్ దేశంలో producer-cum-Consumer Co-operative Societies ప్రతి గ్రామంలో ఉన్నాయి. చీపురు పుల్ల మొదలు సిల్కు చీరవరకు కూడ అక్కడే ఉంటాయి. Producer అక్కడే ఉంటాడు. వినియోగం చేసుకొనేవాడు అక్కడే ఉంటాడు. అధికమైన లాభాలుగాని, జోప్రిడిదారులుగాని, మధ్యదళారీలుగాని లేనటువంటి విధానాన్ని

చక్కగా రూపొందించి, వారు రైతాంగానికి ఎంతో సేవ చేస్తున్నారు. వారు సేవ చేసుకోవడమే కాకుండా అక్కడ ఉన్నటువంటి మిగులు ద్రవ్యంతో అనేకమైన పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. Producer cum-consumer Co-operative Socities ఎంత కృషిచేసినవి అంటే వాటి apex banks యొక్క పరిశ్రమలకు, Commercial bank కు కావలసిన డబ్బు యిస్తున్నటువంటి స్థితిలో ఉన్నవి, మంత్రిగారుకూడ జపాన్ వెళ్ళి చూచి వచ్చారు ఇందులో నేను యదార్థం చెపుతున్నాను. అటువంటి ప్రయత్నం మన దేశంలో ఎందుకు చేయకూడదు? ఈ రోజున ధరలు పెరిగినాయి అని చెపుతున్నాము నిజమే. కాని చెప్పేటప్పుడు మాత్రం వారు half truth చెపుతున్నారు అని మనవి చేస్తున్నాను. అవశ్య దినుసు ధర పెరగడానికి కారణం ఏమిటి అనే సంగతి కూడ మనం రైతు దృష్టి నుంచి చూడాలి. మొదటి producer రైతుకు ఉత్పత్తి ఖర్చు ఎంతవరకు తగ్గించడానికి ఏమేమి సదుపాయాలు చేశాము, నిర్దుష్టమైన ధరలకు, ఖచ్చితమైన ధరలకు రైతు కొనుక్కొనే వ్యవసాయ పనిముట్లుగాని, యితర పనిముట్లు గాని అందించగలిగామా అనే సంగతి కూడ ఆలోచించారా అంటే అది శూన్యం.

ఇవ్వాళ టింక్‌పిటో కావాలంటే దొరకదు. సిమెంటు బస్తా ఏడు రూపాయిలైతే, ఇరవైమూడు రూపాయిలు అమ్ముతున్నది జి కిటో కావాలంటే చదరపు అడుగు రు. 1—14—0 లు అయితే ఆరు రూపాయిలు అమ్ముతున్నది. ఈ రకంగా వుంటే మనం పండించే వస్తువులను పరమైన ధరలకు యిచ్చి ఉత్పత్తిదారు ఎలా బ్రతుకుతాడు? ఇక కన్‌స్యూమర్ గురించి వచ్చినప్పుడు అతని స్థితిగతులను కూడా ఆలోచించాలి. ఈ దేశంలో 'రైతు' అనే రెండక్షరాల పేరుతో కేవలం పెద్ద పెద్ద మిల్లర్సుగా వ్యవహరిస్తున్నవారు ఈ దేశానికి దొలా ఉపద్రవాన్ని తెచ్చిపెడుతున్నారని మనవి చేస్తున్నాను. అప్పుడప్పుడు పత్రికలలో ప్రకటనలు చేస్తున్నారు, పెద్ద పెద్ద హెడింగులు మాత్రంచేస్తున్నారు మేము ఉరితీస్తాం, కాల్చేస్తాం, పేల్చేస్తాం అని చెబుతున్నారు. ఇది కేవలం వాగాడంబరాలుగా మాత్రమే మిగిలిపోతున్నాయి. ప్రజలు వీటిని చదువుతూనవ్వుతున్నారు. ఆకలిమంటలతో అలమటించే వారికి దహనం గూర్చి చెప్పడం చాలా కష్టం. ఈ సంగతి మన మంత్రులు ఎంతో శీఘ్రంగా, ఎంతో శ్రద్ధగా గ్రహిస్తే అంతమంచిదని మనవి చేస్తున్నాము. గోధుమలు కూడా [illegible]

ఈ విషయంపై వారు చక్కగా ఎన్నో suggestions యిచ్చారు. ప్రతి గ్రామంలోనూ ప్రొడ్యూసర్ కం కన్స్యూమర్ కో-ఆపరేటివ్ సొసైటీలు పెట్టు కోవాలి, ప్రతి గ్రామంలో కూడా ప్రాసెసింగ్ ఆపరేటన్ చిన్న స్కేల్‌పై పెట్టుకోవాలి అప్పుడు మధ్య దళారీ దోపిడీ కొంతవరకు వదిలిపోతుంది, అనే మొదలైన సూచనలు యివ్వడం జరిగింది. కన్స్యూమర్ దగ్గరనుండి, ప్రొడ్యూసర్ దగ్గరనుండి ఎకరానికి యింత అనే పద్ధతిలో షేర్ కాపిటల్ కలెక్ట్ చేసి సుదీర్ఘంగా యీ సమస్యను ఎదుర్కొనడానికి కావలసిన ఆలోచనచేస్తే చాలామంచిదని మనవిచేస్తున్నాను. ఈ సందర్భంలో మరొక విషయాన్ని మనవి చేయాలి. ఈ మధ్య సమితులు, పంచాయితీల ఎన్నికలు జరిగినవి. దీనిపై రెండురకాలైన వాదనలు, పరస్పర విరుద్ధమైన వాదనలు. ఒక్కొక్క వాదం ఒక్కొక్కరికి సరిపోయేట్లుగా రావడం జరిగింది, 40% గ్రామాలలో ప్రశాంతంగా, ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగినవి. దానికి గవర్నరుగారు అభినందిస్తే అది చైతన్య రహితమైన వ్యవహారం, ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు, ప్రజాస్వామ్యానికి సమాధికట్టారు అని చెప్పారు. ఎన్నికలు జరుగకపోతే చైతన్యరహితం, జడత్వంలోకి పోతున్నాం, నిరంకుశత్వంలోకి దిగజారిపోతున్నాం అనివ్యాఖ్యానం, కాగాసేవున్నది. ఎన్నికలు జరిగిన చోటమాత్రం అదంతాకూడా డబ్బు ప్రభావం, సారాతిత్తుల ప్రభావం దానితోనే గెలిచారు అని చెబుతున్నారు. ఈ రెండు వాదనలు ఎంత వరకు సబబో మీరే ఆలోచించండి. డబ్బుకు ప్రభావంలేదని నేను అనడంలేదు. సారాలకు ప్రభావంలేదని నేను చెప్పడంలేదు. ఇటువంటి ఉపన్యాసాలు ప్రతిసారి ఎన్నికల అనంతరం వింటున్నాం. ప్రజాస్వీకరంపై యీ డబ్బు ఎంతవరకు పనిచేసింది అంటే—కేవలం డబ్బుతోనే యీ వ్యవహారం జరిగింది అంటే నేను నమ్మేవాడినికాదు. తమ కందరికీ తెలిసిన విషయమే. 120, 150 ఓట్లు మాత్రమే ఒక సభ్యునికి వస్తాయి. దానిలో, యిద్దరు ముగ్గురు నిలబడేటప్పుడు పది, పదిహేను ఓట్ల తేడాతో అన్నిచోట్ల గెలవడం జరిగింది. ఎన్నికలు జరిగినచోట్ల, డబ్బు ఎంతో ఖర్చుచేసినవారు కూడా ఓడిపోయారనే విషయం కూడా మనం జ్ఞాపకంవుంచుకోవాలి. ప్రత్యక్షంగా మన యిరుగు పొరుగు, చుట్టం, బంధువులపై కూడా డబ్బు పనిచేసిందా ? అంటే—పల్లెలలో చైతన్యం వచ్చినచోట డబ్బు ఏమాత్రం పనిచేయదని మనవిచేస్తున్నాను. రెండవది, శాసన సభ్యులుగా మనం చేయదగిన వ్యవహార ఏమిటో కూడా ఆలోచించుకోవాలి. శాసనం చేసేప్పుడు—సీక్రెట్ బాలెట్ పద్ధతి

మనం పెట్టుకున్నాము. అది ఎంత అధ్వానంగా ఉన్నదంటే ఆ పథకం కక్కుర్తి పడినవారుకూడా లోపలకువెళ్లిన తర్వాత స్వేచ్ఛగా బయటకు చేశారు. వందలు, వేలు ఖర్చు పెట్టిన తర్వాత కూడా మీమీద చెంగుచెరుపుకుని వెళ్ళిపోయినవారిని మనంచూసాము. అందువల్ల డబ్బుతో ప్రజాస్వామ్యం నాశనం అయిపోతున్నదని సిద్ధాంతరీత్యా చెప్పడం న్యాయంకాదు ఈ ఎన్నికలలో ఉద్యోగులు చాలా ప్రముఖమైన పాత్ర వహించారు. ఎక్కడపొరపాటుకూడా వారు చాలా జాగ్రత్తగా, నిర్దుష్టంగా, నిస్పక్షపాత బుద్ధితో నడిపించారు. గవర్నరుగారు తమ ప్రసంగములో చెప్పినట్లుగా, వారికి మనంకూడా అభినందనలు సమర్పించ వలసివున్నదని మనవిచేస్తున్నాను.

తరువాత, ఆహార సమస్యను నశింపచేసి పరిస్థితిని మెరుగుపరచడానికి ధరలను స్థిరీకరించడానికి తగిన చర్యలు పునాదులనుంచి ఆలోచించాలని నేను ఆశిస్తూ యిక విరమిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. వెంకటస్వామి : అధ్యక్షా, గవర్నరుగారి పరిభాషణంపై చాలా మంది సభ్యులు మాట్లాడారు. ముఖ్యంగా ఆహార సమస్యపై గవర్నరు గారు తమ ప్రసంగములో చాలా సంతృప్తిని వెల్లడించినట్లుగా మనం చూశాము. అందులో, కొట్ల ఎదుట ధరల పట్టిక కట్టమని, వ్యాపారం చేసేవారు లైసెన్సు తీసుకోవాలని ఇలాంటి చర్యలు తీసుకున్నామని. తద్వారా పరిస్థితులు అదుపులోకి వచ్చాయని సంతృప్తి వెల్లడించడం ఆత్మవంచనకు వుపయోగపడుతుంది, తప్ప వాస్తవపరిస్థితిని వివరించడం కాజాలదని మనవిచేస్తున్నాను. ఎందుకంటే—జిల్లాలలో యీ రూల్సు పట్టుకుని కలెక్టర్సు రేట్సు నిర్ణయించారు. కిలోగ్రాము 60, 61 పైసలు అని నిర్ణయిస్తే 60, 65 పైసలకు కూడా ఎక్కడా దొరకడంలేదు. హోట్లల్సు నడిపేవారికి బియ్యం దొరకడం చాలా కష్టమై పోయినది. ఉదాహరణకు గుంటూరు జిల్లా బాపట్లలో గవర్నమెంటు హాస్టల్‌లో బియ్యంలేవు. కలెక్టరు వద్దకు పోతే కోటా యివ్వడానికి నాకు పవర్స్ లేవు అంటారాయన. బాపట్ల చుట్టూ మాగాణి ప్రాంతంవున్నా తొన్న యితర పదార్థాలు తినే అలవాటు వారికిలేకపోయినా ఆ హాస్టల్‌లో పసిపిల్లలచేత తొన్నలు తినిపిస్తున్నారు. 5, 6 పైసలు ఎక్కువయితే ఎలాగో ధర్మం అడిగి తీసుకొని పెట్టగలంగాని, 60, 90 పైసలుపెట్టి ఎట్లా తీసుకురావాలో అర్థంకావడంలేదు అని వారు ఎంతో యిబ్బంది ఎదుర్కొంటున్నారు. ఇదేమిటి అంటే—పర్మిట్లు జారీచేయడం చేతకాదో

తున్నా అంటారు. ప్రజలకు సహాయం చేయడానికి యిది చేస్తున్నారని అనుకోవడానికి వీలులేదు. 'మేము బస్సులను జాతీయం చేశాం Text books ప్రచురణను జాతీయం చేశాము దానితో మిమ్మల్ని అవస్థపెడుతున్నాము మీరింకా ఆందోళనచేస్తే, మేమింకా వాటిని జాతీయంచేస్తాం. యీ ప్రాయశ్చిత్తం తప్పదు' అని చేస్తున్నట్లు వున్నది తప్ప ప్రజాస్వామ్య విధానాలను సక్రమంగా అమలు జరపడానికి చేస్తున్నట్లు లేదు.

కారెన్ పొగాకు విషయం కూడా పెద్ద సమస్యగా తయారయినది, వ్యవసాయ మంత్రిగారు కూడా ఫిబ్రవరి, మార్చి నెలలో రెండు సార్లు గుంటూరులో పర్యటించి రైతుల ఆందోళన, అవస్థ గమనించారు. కావలసిన ఎగుమతుల సౌకర్యం కల్పిస్తాం అన్నారు.

అయితే, అంతకుము దు ఎగుమతులకు వచ్చిన ఆర్డర్లు తప్ప ఆ తర్వాత ఏమీ ఆర్డర్లు రాలేదు. పొగాకంతా నిండిపోయింది. వ్యాపారస్తులను వెళ్లి అడిగితే డబ్బు లేవు యిస్తాము, ఎల్లుండి యిస్తాము అని చెప్పడం కాదు, అమ్మిన తర్వాత యిస్తాము అంటున్నారు వారు. వ్యవసాయ తరుణం దగ్గరకు వచ్చింది. మరల వ్యవసాయదారులు పెట్టుబడి పెట్టుకోవాలి. డబ్బు యిచ్చే దిక్కులేదు. ఏమిచేయాలో తెలియక వారు అయోమయ పరిస్థితిలో వున్నారు. పోయినసారి పొగాకుకు సంబంధించి కంకరెంట్ సబ్జెక్టుగా పాస్‌చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాము. దానిపై ప్రభుత్వం ఏం చేసినదో తెలియదు. ఈ తరుణంలో రైతుకు అదనంగా రుణ సౌకర్యాలను ఏర్పాటుచేసి తోడ్పడడానికి కృషిచేయవలసినదిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మంత్రిగారు ఏమిచేశారో తెలియదుకాని, నిరంతరం పొగాకు clear చేయడానికి తప్పనిసరిగా కృషిచేయవలసిన అవసరం ఎంతో వుంది, చేస్తారని ఆశిస్తున్నాము. పంచాయితీ ఎన్నికల సంగతి చాల మంది చెప్పారు. పంచాయితీ ఎన్నికలలో యిదివరకు జరుగుతున్నవన్నీ కుడ జరిగాయి. మంత్రి చెన్నారెడ్డి గారు చెప్పినట్లు యీ కొత్త చట్టంవల్ల యిదివరకు జరిగిన పొరపాట్లు తగ్గుతాయేమో కొన్నాము కాని ఏమీ తగ్గలేదు. గ్రామాలలో చిన్న చిన్న నియోజక వర్గాలు, 50, 60 ఓట్లతో పరిపడుతున్నాయి. అటువంటిచోట్ల ఓట్లు కొనడం వంటి చెడు పద్ధతు లవలంబించేవారే రావడానికి అవకాశం వుంటోంది. Multiple constituencies గ్రామాన్నంతనూ ఒక నియోజక

వర్గంగా చేసినట్లయితే కర్ణాటకకు ఎక్కువగా అవకాశం వుండదు. అంచే ఆ నాడు అంగీకరించలేదు కాని దాని ఫలితం యీవాడు చూస్తున్నాము. Multiple constituencies యీసారి ఎన్నికలకైనా పెట్టడానికి వీలుంటుందేమో అలోచించవలసి ఉంటుంది. Blocks ను reorganise చేశారు. పాదుపు కోసం 430 Blocks ను 320 కితగ్గించామని అన్నారు. కాని యీ delimitation వల్ల చాలా అన్యాయం కనుపిస్తోంది. ప్రతి బ్లాకు కుడా ఒక వ్యక్తి, ముఖ్యకోసం ఏర్పాటు చేసినట్లు వుంది. అనుకులంగా వున్నవాటినట్టే పెట్టుకొని మిగతావాటిని వేరుచేసినట్లున్నది. గుంటూరు జిల్లా బాపట్ల తాలూకాలో 4 బ్లాకులను 3 గా చేస్తే బ్లాకు headquarters ఒకచోట, గ్రామాలు వేరొక చోట దూరదూరంగా వచ్చాయి. వేటపాలెం బ్లాకుకు 30, 40 గ్రామాలకు link up చేసి, 3—4 మైళ్ళ దూరములో వున్నవాటిని వేరే బ్లాకుకు కలిపారు. బాపట్ల headquarters పెట్టారు. వర్కాడు ఒక headquarters వుంచే 10 మైళ్ళ radius లోని 40—44 గ్రామాలను తెచ్చి ఒకరిద్దరి ప్రయోజనంకోసం బాపట్లలో కలిపారు. బొన్నూరు బ్లాకు వున్నది. బొన్నూరుకు 3 మైళ్ళ దూరంలో ఉన్న నంకుపాలెం, కోడూరు మున్నగు గ్రామాలను వేటపాలెం బ్లాకులో కలిపారు. బొన్నూరులో బస్సు ఎక్కి బాపట్లలోకూడ దిగకుండా యింకా 20 మైళ్ళ పోయి వేటపాలెంలో చర్చలలో పాల్గొనవలసి వుంటుంది. ఈ బ్లాకు గ్రామాల సౌలభ్యంకోసం పెట్టారా లేక ఏ వ్యక్తినో ప్రేమిడెంటుగా తేవాలని అదృష్టితో ఏర్పాటుచేశారా? ప్రజాధనాన్ని వ్యక్తులకోసం వినియోగించడానికే సమాలోచనచేస్తున్నామా అనేది కూడ పునరాలోచించవలసి వుంటుంది. అవసరమైతే దీనిమీద చర్చచేసి, పక్షపాతమైన delimitation చేయవలసిన అవసరం వున్నది. గ్రామాలలో బండ్లు, డొంక, వాగు పోరంబోకులు సాగుచేసుకుంటూవుంటే యీ పంచవర్షం 2½ శిస్తు పెనాల్టీలు వేశారు. ఆపలు రేటు 15-20 రు.లు వున్నప్పుడు ఎకరానికి 200-300 రు.ల వరకు వేశారు. సెంటు భూమిలేని విదుపేదలకు ఎకరానికి 200-300 రు.లు పెనాల్టీలువేస్తే—యిది ఎవరికోళ్ళ కొరకు? ఉపయోగపడుతున్నదా? భూమిని ఉపయోగించివప్పుడు penalties లేకుండా, eviction notices యిచ్చి అయిదు మంచివి ప్రకటిస్తే కాపాడుకోవడానికి ఉపయోగించుకోవచ్చు. [illegible] the manager అనిచెప్పి [illegible] వేయడానికి [illegible]

చేస్తున్నారు. కొన్ని చోట్ల eviction notices కూడ యిచ్చి బొమ్మంటున్నారు, వారు కొన్ని వందలు ఖర్చుచేసి అదే వారి జీవిత సర్వస్వం అనుకొని సేద్యం చేస్తున్నప్పుడు అవిధంగా బయటకు వెళ్ళగొట్టడం మంచిదికాదని మనవి చేస్తున్నాను.

(శ్రీ జి. పి. వెంకన్న : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం చూస్తే రాష్ట్ర పీడిత ప్రజల జీవిత విధానాల picture సక్రమంగా కనపడటంలేదు. సోషలిస్టు భావాలు కలిగిన పట్టంతాను పిళ్ళేగారు మనకు రాష్ట్రగవర్నరుగా రావడం ముదావహం. వారి ప్రసంగం ఉద్యోగస్థులు తయారుచేసినట్లుగా కనిపిస్తోంది. వారు క్రొత్తగా రావడంవల్ల రాష్ట్ర పరిస్థితులను అవగాహనచేసుకుని ప్రసంగించ లేకపోయారేమోననుకుంటాను. అయితే, ఆ ప్రసంగంలో సంతోషించవలసిన విషయాలు కొన్ని వున్నాయి. మనరాష్ట్రానికి సంబంధించి 4 వ ప్రణాళికలో గ్రామీణరంగం పరిపుటుచేయడం ఒకటి. స్వాతంత్ర్యంవచ్చి 16 సంలు అయినప్పటికీ కాంగ్రెసు ప్రభుత్వాలు శాశ్వత కరువు నివారణకు ఏమీ ఆలోచించిన పాపాన పోలేదు. ప్రణాళికలలో అయినా, out of plan లో నైనా దీనిని గురించి కార్యక్రమాలున్నాయా అంటే లేదని చెబుతూ వచ్చారు. ఇప్పటి గవర్నరుగారి ప్రసంగంలో శాశ్వత క్షామనివారణ కార్యక్రమాలు తలపెట్టడానికి 4 వ ప్రణాళికలో పెద్దమొత్తం కేటాయించడానికి, కేంద్రరంగంలోకూడ యీ పథకానికి తగు విధులు కేటాయించాలని భావించడం జరిగినందుకు చాల సంతోషిస్తున్నాను. 16 పేజ్లలైనా ఆలోచనకు వచ్చింది. ఇది కార్యరూపందాల్చి శాశ్వత కరువు నివారణ ఎప్పుడవుతుందో ఊహాతీతంగా వుంది. గవర్నరుగారు యీ కార్యక్రమంలో పూర్తిగా నిమగ్నులై శాశ్వత కరువు నివారణ కార్యక్రమాలు వెంటనే ప్రారంభించాలని కోరుతున్నాను.

ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయితీల చట్టం 64 జనవరి 18వ తేదీన అమలు లోకి వస్తుందని మనందరికీ తెలుసు. రాఘవులుగారు "యీ ఎలక్షనులలో డబ్బుతో విజయాలు వస్తున్నాయన్నారు, కాని, అది పొరపాటు" అని చెప్పారు, వారు గ్రామాలకువెళ్ళి విచారిస్తే అర్థం అవుతుంది. గ్రామాలలో వార్డుల విభజనలో 50-60 ఓట్లతో వార్డు వస్తే, యిద్దరు పోటీచేస్తే 400 నుంచి వేయి రూపాయలవరకు పెట్టిపోవడం జరిగింది. ప్రతిగ్రామంలోకూడా జరిగింది. గ్రామాలలో 2-3 వేలు యిస్తాము, మమ్మ అధ్యక్షుని చేయండి అంటారు. పోటీలు

లేకుండా ఎన్నుకొంటున్నారు. సమితి అధ్యక్షుని ఎన్నికలలో నేను 3 వేలిచ్చి అధ్యక్షుడినయ్యాను యిప్పుడా 3 వేలు యిస్తే 6 వేలు యిస్తాను అని చెబుతున్నాడు. ఇది బేరాలకంద తయారైంది. పంచాయితీసమితి అభ్యర్థులలో 50% డబ్బు ఖర్చుపెట్టి వచ్చినవారే. వేలు ఖర్చుచేయకుండా ఎన్నికైనవారు లేరని వినడం చేస్తున్నాను. పంచాయితి అధ్యక్షులను గ్రామాలలో [illegible]. యూనియన్లకు తీసుకు పోయారు. బండిఖానాలకు పంపించారు. ఈవిధంగా ప్రజాస్వామ్యం దిగ జారిపోతుంటే పెద్ద పెద్ద పెట్టుబడిదారులే ఎన్నికలలో రావడానికి అవకాశం వుంటోంది కాని, ప్రజాసేవచేసేవారు వచ్చే అవకాశంలేని పరిస్థితి వస్తోంది. శాసనసభ్యులు ఆపైపునుంచి యీపైపునుంచి చెప్పేది వాస్తవమా కాదా అని పరిశీలించడానికి ఒక పరిశీలన సంఘంపేసి నిజానిజాలు తెల్సుకొని చెడుపద్ధతులనరి కట్టడానికి ప్రయత్నంచేయాలని కోరుతున్నాను.

ఉచిత విద్య అంటున్నాము. సెకండరీ ఎడ్యుకేషన్‌వరకు ఉచితవిద్యకు ఏర్పాట్లుచేసాము అంటున్నారు. నేము ఒకటివఫారము చదివేటపుడు ఒకటిన్నర రూపాయిలు ఫీజు ఉండేది. ఎనిమిది నెలలు పట్టినా రు 12లు ఉండది, ఇప్పుడు స్పెషల్ ఫీజు రు. 12 లు చిల్లర అవుతోంది, ఇది ఏమి ఉచితం విద్యావిధానమో నాకు అర్థంకాకుండా ఉంది. రు. 1500 లు లోపు ఆదాయం వుండేవారికి స్పెషల్ ఫీజు లేకుండా చేస్తేనే పేద విద్యార్థులు చదువుకోడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వం దీనిని ఆలోచించాలి అని కోరుతున్నాను. జిల్లాపరిషత్తుల హైస్కూల్సుతో విద్యా ప్రమాణం చాలా తగ్గిపోతోంది, ఏండ్లతరబడి పంగాము వారు ఆగ్రామంలోనే ఉంటూ అక్కడ హెడ్మాస్టర్ల పెత్తనం కూడా కొనసాగనివ్వకుండా చేస్తూ వారిని transfers చేయించడం, రాజకీయ ముఠాలలో చేరడంవల్ల విద్యాస్థాయి తగ్గే అవకాశం ఉంది. సెకండరీ ఎడ్యుకేషన్ జిల్లాపరిషత్తులతో లేకుండా చేస్తేకాని విద్యాస్థాయి పెరుగదు. అవంతపురంజిల్లాలో జిల్లా పరిషత్తు హైస్కూల్సు రిజల్టుచూస్తే ఏంతవరకు విద్యాప్రమాణం పెరిగిందో అర్థం అవుతుంది. ఒక్కొక్క మార్కులతో చెప్పులతో కొట్టుకోవడం, రగడలు పెట్టుకోడం, క్రిమినల్ కంప్లెయింట్సువరకు వచ్చే పరిస్థితి వస్తోంది, వారిపై జిల్లాపరిషత్తుపాలన [illegible] తీసుకోలేకుండా పోతున్నారు. దీనిని జిల్లాపరిషత్తుల చేతులనుంచి తీసివేసి విద్యలో స్థాయి పెరగడానికి ప్రయత్నంచేయాలని కోరుతున్నాను. భరణం పెంపుదలకు సంబంధించి గవర్నరుగారి ప్రసంగంలో 1963 ఆంధ్రప్రదేశ్ [illegible] భరణం కంటోలు ఉత్తర్వులు, 1963 ఆంధ్రప్రదేశ్ [illegible] భరణం [illegible]

నల ఉత్తరువు, 1964 ఆంధ్రప్రదేశ్ ఆహారధాన్య వర్తకుల లైసన్సు ఉత్తరువు గురించి చెప్పారు. పిటిషన్లు అన్నీ సరిగ్గా జరుగుతాయి, ధరలు అందరికి అందుబాటులోనికి వచ్చాయని భ్రమించారు. వాస్తవ పరిస్థితులు మంత్రులకు, శాసన సభ్యులకు అందరికు తెలుసు, ఈ చట్టాలేవీ చేయకమునుపు అనంతపురంజిల్లాలో రు. 30లు ఉండే బెల్లబొన్నలబస్తా రు. 50లు అయినది, రు. 20లు ఉండే కొర్రలు రు. 40 లు అయినాయి రు. 25లు ఉండే సజ్జలు రు. 40లు అయినాయి. రూపాయికి ఒకటిన్నరసేర్లు ఉండే బేడలు ఇప్పుడు రూపాయికి సేరు కంటె తక్కువే ఇస్తున్నారు, బియ్యం రూపాయికి ఒకటిన్నరసేర్లు ఉండేది; ఇప్పుడు మంచి బియ్యం రూపాయికి ఒక సేరు ఇస్తున్నారు, చట్టాలవల్ల ఫలితం ఏమిటంటే ఉద్యోగులు వ్యాపారస్థులనుంచి లంచం తీసుకునే అవకాశాలు పెరిగాయి, చిన్న వ్యాపారస్థులను ఏడిపించడానికి అవకాశం పెరిగింది; wholesalers, బ్లాక్‌మార్కెటు చేసేవాళ్లు వంద్లలు వేలు సంపాదించుకునే అవకాశం పెరిగింది-అంతకంటే ఏమీ లేదు, ధరల పెరుగుదలను అరికట్టి సరియైన ధరలకు ధాన్యాన్ని ప్రభుత్వం అందించగలదనే నమ్మకం ప్రజలలో పోయింది. ఎన్ని చట్టాలుచేసినా ఈ ప్రభుత్వం ఇది చేయలేదని అనుకుంటున్నాను, ఎవరికైనా నమ్మకం ఉందేమోకాని నాకు నమ్మకంలేకుండా పోయింది. రెండవ ప్రపంచయుద్ధం వచ్చినతరువాత పండిట్ నెహ్రూ చెప్పారు—బ్లాకుమార్కెట్ చేసేవారిని మ్రానుకు ఉరిపేసి వేలాడేసి వాడు చచ్చేవరకు కొట్టినా నేను మాత్రం పాపం అనను అన్నారు. కాని బ్లాకు మార్కెటుచేసేవాణ్ణి ఎవరు అరికడుతున్నారు, ఏ ఆఫీసరైనా అరికట్టడానికి ప్రయత్నంచేస్తే ఆయనను వెంటనే transfer చేస్తారు; వెంటనే సస్పెండు చేస్తారు, బ్రహ్మాండమైన influence తీసుకు వెడతాడు. ప్రభుత్వ యంత్రాంగంలో ఉండే ప్రజానాయకులు చేత నాయకులు అనుకునే మనం తప్ప వేరెవరూ దీనికి కారకులుకారని చెబుతున్నాను. పట్టుకుంటే నష్టం వస్తుంది కాబట్టి ఉద్యోగి కూడా వచ్చినంతవరకు డబ్బు సంపాదించుకుని సుఖంగా జీవించవచ్చునుకదా అనుకుంటున్నాడు, అందువల్ల బ్లాకుమార్కెటు అంతంచేయడానికి వీలులేకుండాపోతోంది. ప్రభుత్వం వెంటనే చర్య తీసుకుని సక్రమమైన ధరలకు కనీసం వాడుక వస్తువులనైనా అందించలేకుండాపోతే ఈ ప్రభుత్వం ఉండి ఒకటే, లేక ఒకటే అనే భావం వస్తోంది. ఏ పరిస్థితులలోనికి ప్రజలు వెడితారో అర్థంకాకుండా పోతున్నది. రుతువుల పరిస్థితులు, సహాయనిష్ఠితులు, కలెక్టర్ల దర్యాప్తులు, శాస్త్రజ్ఞులైన రివెన్యూ ఉద్యోగుల ధరల కమిటీలు, ఇవన్నీ ఎందుకు ఉపయోగపడి ఉంటున్నాయో, వీటిలో ఎవరు

పండాయా, లేదా అనే విషయమై ప్రభుత్వమే ప్రత్యేకంగా వాస్తవ పరిస్థితులను బైటకు తీసుకురావాలంటే చాలా కష్టతరమైనది. మేము మొదట్నుంచీ పంటలు పండాయని ప్రభుత్వం కాబట్టి ఎట్లా ప్రభుత్వంలో వారు బదులు చెబుతున్నారు రివెన్యూ మంత్రిగారు ఒక్కడలేరు, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత తెలంగాణాలోని మంచిని తీసివేసి ఆంధ్రలోని చెడ్డను, ఆంధ్రలోని మంచిని తీసివేసి తెలంగాణాలోని చెడ్డను రెండు ప్రాంతాలలోను ప్రవేశపెట్టడం జరుగుతోంది ఈ ప్రభుత్వం వచ్చినప్పటినుంచి, తెలంగాణాలో experimental పద్ధతిని అనుసరించి పంటను ఎస్టిమేటు వేసేవారు. అప్పుడు వాస్తవ పరిస్థితులు తెలిసేవి, ఆంధ్రలో eye estimate పద్ధతి ఉంది, దానిని ఇపుడు అనుసరిస్తున్నారు, విలేజి ఆఫీసరు రెండు అణాలని ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను తెలుసుకునే వారిస్తారు, దానిని రివెన్యూ ఇన్స్పెక్టరు మూడు అణాలు అంటాడు, తహసిల్దారువద్దకు వచ్చేసరికి నాలుగు అణాలు, ఆర్.డి.వో వద్దకువచ్చేసరికి ఆరు అణాలు అంటారు, అప్పుడు ఎట్లా రిమిషన్ ఇస్తుంది? ఉరవకొండ సబ్ తాలూకాలో inquiry conduct చేయండి అని నేను ఛాలెంజిచేసాను, ఉద్యోగులను support చేసుకుంటూనే వచ్చారు కాని వాస్తవ పరిస్థితులను బైటకు తీసుకురాలేదు.

శ్రీ జె. నరసింగరావు (సిరిగిళ్ళ) : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంలో జవహర్లాల్ నెహ్రూగారినిగురించి చాలా ఉదాత్తంగా ప్రస్తావించారు, ఇటువంటి గొప్పవాయకునికి నేను జోహార్లు అర్పిస్తున్నాను, వారి ప్రసంగంలో ప్రజాంవారిగా లేక ఆర్థికస్థోమతనుబట్టి సౌకర్యాలు ఇవ్వబడతాయని చెప్పారు; ఇది చాలా పరిశీలనీయమైన విషయం, అందుకు నిజంగా అభినందించవలసిఉంది, కాని ఇది అమలు జరుగునపుడు జాగ్రత్తగాలేనట్లయితే ఇందులోకూడా లోపాలు జరిగే అవకాశం ఉందని చెప్పదలచుకున్నాను, పబ్లిక్ లిబరరీలగురించి ప్రస్తావించడం గురించికూడా చెప్పారు, బాగార్జునసాగర్, పోచంపాడు, రుగిత మిడియం సైజు ప్రాజెక్టులు చాలావరకు చేస్తున్నారు, మైనర్ ఇరిగేషన్ పనులు విషయంలో 10 ఎకరాలుకంటె ఎక్కువ తడిపే అధికారం ప్రభుత్వానికి లేదు, దీనివల్ల చెయ్యి ఎకరాకైనా పొగుడని కారణంచే కనీసం 20 ఎకరాలకు ఇరిగేషన్ అధికారం కేంద్రీకృతమవ్వడంవల్ల తీసుకోవాలని మనవిచేస్తున్నాను, ప్రతి ప్రాజెక్టులో పోతేకు rehabilitative అవుతా, కాబట్టి చూసి తీసుకోవాలి, కొన్ని సందర్భాలలో rehabilitative కాకపోయినా

ప్రజల తిండికి నిత్య అవసరాలకు కావాసినపుడు చేట్టాలనే మనవిచేస్తున్నాను. లేకపోతే ఒక ప్రాంతంలో ఏర్పడిన ఒట లేకుండా పోతుంది. ఇది తప్పకుండా చేయాలని కోరుచున్నాను. addition l assessment నర్దీనాళాలు, పర్రెకాలువ గురించి ఉంది. అవి ఒ registered source. కొన్ని అభిప్రాయభేదాలు వచ్చాయి. నైజాం కాలంలో ఉర్దూ మాట్లాడితే గొప్ప అనుకునేవారు ఆరోజులలో ఒట్వారీలు పహాణి వ్రాసేటప్పుడు నర్దీనాళాలు, పర్రెకాలువలు ఏమీ వ్యత్యాసం లేకుండానే వ్రాసేవారు అని నేను అభిప్రాయపడుతున్నాను. ఇపుడు perco. lated water కాని సీప్ము అంటూ distinction తీసుకువచ్చి రు. 14—7లు కడుతున్నారు, దీనిని రివెన్యూ మంత్రిగారి దృష్టికికూడా తెచ్చాము. నర్దీనాళాలు అనేవి ఉండవు. పర్రెకాలువలక్రింద కే పస్తాయనేది ఆలోచించి పరిష్కారం చేయాలని కోరుతున్నాను. పంచాయితీ ఎన్నికలుగురించి చాలామంది గౌరవ సభ్యులు చెప్పారు. కొంతవరకు నిజమే, అవినీతి పనులు జరిగాయి. ఇటు వంటివి జరుగకూడదనే చట్టం తెచ్చుకున్నాము. ఇటువంటి విషయాలు కొన్ని జరిగాయి. చెన్నారెడ్డిగారు ఈ శాఖకు మంత్రిగా ఉండగా పంచాయతీ ఎన్నికలు జరిగిననాడే సమితి ఎన్నికలు జరగాలనే సూచన ఉండేది. ఆవిధంగా జరిగితే, ఓట్లు కొనడంవంటి అవినీతి చర్యలు రాకపోయే వేమో అని భావిస్తున్నాను.

అదేవిధముగా విద్యాసమస్యగురించి గవర్నరు ప్రసంగంలో ఉన్నది. సెకండరీ ఎడ్యుకేషనువరకు ఆడపిల్లలకు ఎలాంటి ఫీజు తీసుకోవడంలేదు అన్నారు, బాగానే ఉంది. కాని ఇప్పుడు జరుగుతున్నది ఏమిటి? ఫీజు హెడ్డింగు క్రింద తీసుకోరు fund హెడ్డింగు క్రింద, వేరే హెడ్డింగుక్రింద డబ్బు వసూలుచేస్తున్నారు. ఆవిధముగాచేయడం బాగుండదు. ఎయిడెడు స్కూల్సులోకూడా ఈనిబంధన. అమలు జరుగుతోందవి అన్నారు. కాని ఎయిడెడు స్కూళ్ళలోమాతర్రం మాకు ఎయిడు అవసరంలేదు తప్పకుండా చార్జిచేస్తాం అనే ధోరణిలో ప్రవర్తిస్తున్నారు. ఎయిడెడు స్కూళ్ళకు ఇతర స్కూళ్ళకు ఒకే శాసనం ఉండి తీరాలి, దానికోసం గట్టిచర్యలు తప్పకుండా తీసుకోవాలని విజ్ఞప్తిచేస్తున్నాను. స్కూళ్ళలో అడ్మిష మను విషయంలో క్రిష్టియను మిషను స్కూళ్ళు కాన్వెంట్సు దొనేషను (లంఖ్యా నికి వేరువేరు) యివ్వవిదే మిషను స్కూలులో అడ్మిషను దొరకడంలేదు. ఇది చాల శోచనీయం. జిల్లాపరిషత్తు స్కూల్సు, సమితి స్కూల్సులో తరగతుల్ని పెంచుతున్నాం గాని టీచర్లను యివ్వడంలేదు. కేవలం తరగతుల్ను పెంచివేస్త మాత్రాన స్థాయి పెరుగదు. పెంచిన తరగతులకు టీచర్లను యివ్వకపోతే తరగతుల

లను పెంచడం అవసరంలేదని భావిస్తున్నాను. రివెన్యూడిపార్ట్‌మెంట్‌లో చాల లోపాలున్నవని తెలుసును.

రివెన్యూ డిపార్టుమెంటు కేవలం ఒక టాక్సు కలెక్షను డిపార్టుమెంటుగానే ఉంచే బాగుంటుంది. ఎందుచేతనంటే పంచాయత్‌రాజ్‌లో పంచాయతిసమితులుగాని, జిల్లాపరిషత్తులుగాని, పంచాయతులుగాని టాక్సు కలెక్షను ప్రభుత్వ ప్రతినిధి చేయాలంటే యిబ్బందులుంటాయి. కలెక్షను చేయలేకపోతున్నారు. ఆ కార్యభార రివెన్యూ డిపార్టుమెంటుకి అప్పచెబితే సుకరమైన పద్ధతిలో వసూలు చేస్తారు. ధరల పెరుగుదలనుగురించి చాలమంది మాట్లాడారు. ధరలు పెరుగుతూనే ఉన్నాయి. కాదని ఎవరూ అనలేరు, ఎంత ధర పెరిగినా రైతుకి సరియైన ధర రావడంలేదు. రైసుమిల్లులను నేషనలైజు ఎంతవరకు చేయవో అంతవరకు ధరలను ఆపలేము. కష్టసాధ్యమవుతుంది. రైతుకుమాత్రం ఏవిధముగానూ లాభంలేకుండా పోతుంది. Middleman కి పోతుంది. కన్యూమరుకి నష్టం అవుతుంది. వండించినవారికి నష్టం అవుతుంది. ఆవిధముగా జరగకుండా స్కీము తీసుకువస్తే యిబ్బందిలేదు. వాకి ఆవకాశమిచ్చిన తమకు నమస్కరిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎం. లక్ష్మణస్వామి : అధ్యక్షా, సమావేశానికి ముందు గొప్ప దేశభక్తుడు ప్రజాతంత్రవాది అయిన మన ప్రధాని మరణానికి విచారాన్ని తెలియ జేస్తున్నాను. ఈ సమావేశంలో ప్రధానంగా మన గవర్నరుగారి ప్రసంగాన్ని దృష్టిలో పెట్టుకుని చర్చలు చేస్తున్నాం. గతవారం పదవతేదీనుంచి విజయవాడలోను చుట్టుప్రక్కల చాలా అగ్నిప్రమాదాలు జరిగినవవేవిషయం అందరికీ తెలుసును. అవిషయమే గవర్నరు ప్రసంగంలో ఉన్నది కాని ఆ ప్రమాదాలు ఎలా జరిగినాయి, దీనికి కారణం ఏమిటి అనేదిటువంటి పరిశీలన పరిగ్గా జరిగించాలేదు. అవేవి పత్రవారు ఆలోచించవలసివటువంటి విషయం. పదవతారీఖున ప్రమాదాలు వీరాగ్రంచేత జరిగినవని విమర్శాపాతంగా పూర్వాపరాలు ఆగ్రత్తగా ఆలోచించవలసిన బాధ్యత సభకుందన్నమాట, ఎక్కడెక్కడా ఈ ప్రమాదాలు వగళ్ళే జరిగాయనే విషయం ప్రత్యేకంగా ఆలోచించవలసి ఉంది. రెండవది వేసవికాలంలో అగ్నిప్రమాదాలు పెరుగుతూ ఉంటాయని విన్నాము. వర్షాలు ఆలస్యంగా పడడంవల్లనో మరేవో మీదాధ్వులు పొరిగాయిలో అతడంవల్ల ప్రమాదం ఇంతగా పెరుగుతుందని ఎవరికీ తెలియదు. అంతే ప్రమాదాలు ఎందుకు

జరిగాయి? పోలీసు బందోబస్తు బాగాచేశాము, నివారణకి జాగ్రత్తలు తీసుకున్నాము అని గవర్నరు ప్రసంగంలోఉంది. కాని 24—25 తేదీలకు పూర్వం వచ్చినటువంటి వర్షాలే ఈ ప్రమాదాలనుంచి ప్రజలకు భయాన్ని తగ్గించడానికి తోడ్పడ్డాయి, యితర బందోబస్తు కార్యక్రమంకంకెకూడా. ఎందుకంటే అసలు ఈ గ్రామాలలో కొన్ని ప్రమాదాలు జరిగాయి, పొర్దుటూరు గ్రామం, కంకిపాడు గ్రామం, పోరంకి, మా నియోజకవర్గంలో ఈమధ్యగల్లు గ్రామాలలో జరిగాయి. మా నియోజకవర్గంలో ప్రక్కన కాకాని వెంకటరత్నంగారి ఊర్లో ప్రమాదం జరిగింది. పట్టపగలే జరిగాయి. ఎవరు బాధ్యులయినది? ఎట్లా జరిగాయి అనే ప్రశ్న ప్రజలకు తేలలేదు. ఈ ప్రశ్నకు ఎక్కడనుంచో ఎవరో వచ్చి తగులబెడుతున్నారనే ఒక భావం వస్తోంది. పేదవారు ఉన్నటువంటి ఇళ్ళలోంచి వారికి ఉన్న ఆస్థిపాస్తుల నిలువతక్కువకాబట్టి ఇంటిదర్వాజా బకాసు విఱుపై. నది కాలట్టి అది తీసుకొని వెళ్ళి వేరే పెట్టుకోవడం సామాన్లు జేరవేసుకోవడం కొంతమంది బండ్లమీద పెట్టుకొని ఊరి బయటికి తెచ్చుకోవడం, మరల పగలు తీసుకొని వళ్ళడం, వర్షం ఎప్పుడు వస్తుంది, అని ఎదురుచూస్తూ ప్రాణం గుప్పెట్లో పెట్టుకుని కాలక్షేపం చేసుకుంటూ వచ్చారు. వారి భయాన్ని నివారించడానికి ఎవరికీ చేతకాకిపోయింది. అందువల్ల దానికి కారణం ఎవరు ఎలా వివరిస్తారు.

సామాన్యంగా గ్రామీణ ప్రజలలో ఉన్న భావం ఏమిటి? ఎవరో బయటినుంచి వచ్చి తగలపెడుతున్నారనే భావమే ప్రధానంగా ఉన్నది. దానికి ప్రభుత్వం చెప్పిన పరిష్కారమార్గం ఏమిటి అనేది మనం చూడవలసిన పరిస్థితి ఉన్నది. 24 వ తేదీన ఇక్కడికివచ్చికతరువాత 25 వ తేదీ పత్రికలో ఒక వార్త వచ్చింది. విజయవాడలో ప్రమాదాలకు కమ్యూనిస్టులమధ్య తగాదా కారణం అని, ప్రక్కనే ఇంకోవార్త ఉంది. ఆంధ్రపత్రికలో. ఐ. జి. గారితో ఇంటర్వ్యూ అనే వార్తలో పొర్దుటూరు గ్రామంలో పంచాయతీ ఎన్నికలు దృష్ట్యా ఇది జరిగిందని ఇల్లు తగులబడినటువంటిది కాంగ్రెసువారిదేశ తగులబెట్టినటువంటివారు కమ్యూనిస్టు సానుభూతిపరుడనే వార్త రెండు పేపరులో చూశాము, ఆవార్త చూసినతరువాత నిజంగా సత్యం వధ చేయబడినదని అనుకున్నాము, పొర్దుటూరుగ్రామంలో గత రెండు పంచాయతీ ఎన్నికలలో కమ్యూనిస్టు ఎన్నిక అవడం జరిగింది. అయితే ఆరెండు ఎన్నికల్లోకూడా బలప్రదర్శనంవల్ల పంచాయ బలంతోనే జరుగలేదు. కొంత ఇతర పార్టీవున్నవారుకూడా బలపరచడంవల్ల పంచా

యతీ అధ్యక్షుడు కమ్యూనిస్టు కావడానికి ఎన్నికలలో సాధ్యమైనది అయితే ఎన్నికలలో కమ్యూనిస్టు ఓడిపోయినందువల్ల అక్కడ గృహదహన కార్యక్రమానికి దిగారనే భావాన్ని ప్రచారంచేయడం చాలా దురదృష్టకరం. ఈ విషయంగురించి ఆలోచించేటప్పుడు ఇంతకుముందు పుట్టనలు జరిగాయా అనే విషయాన్ని పరిశీలించవలసిన అవసరం ఉంది. పంచాయతీ ఎలక్షన్లముందు ఏలాంటి complaints లేవే; ఎవరిమీద ఏలాంటి ఆరోపణలు ఎవరూ చేయలేదు; పంచాయతీ ఎలక్షను చాల శాంతంగా జరిగిందే, పోలీసువారికి ఏలాంటి రిపోర్టుదా చేసుకోలేదే, కమ్యూనిస్టులకు ఓడిపోతామని తెలుసును. ఎందుకంటే అవతలవారు 10 వేల రూపాయలు ఖర్చుపెట్టారు, ఓటుకి 50 రూపాయలు, వందరూపాయలు, రెండువందలు మూడువందలు ఖర్చుపెట్టారు. Principle కోసం contest చేయడం జరిగింది. ఓడిపోతామని తెలిసికూడా. సిద్ధాంతంకోసం పోటీచేయడం జరిగింది. ఎన్నికల వ్యవహారాలు పోర్టర్స వేయడాలు అలాంటి వాటికి 200 రూపాయలు ఖర్చుతోనే కమ్యూనిస్టులు ముగించారు. ఓటమిని స్వీకరించారు. Chance తీసుకొనడానికి అంగీకరించారు. కాని ఇతర పద్ధతులకి దిగజారేరు, సంకుచితమైన దృష్టిలో కమ్యూనిస్టులు లేరు. మంచిగానే ఓటమిని తీసుకున్నారు అని సభవారికి ఆ గౌరవనీయ కమ్యూనిస్టుల తరపున నేను తెలియజేస్తున్నాను.

ఇలాంటి వార్తను ఆధారముగా తీసుకొని కమ్యూనిస్టుపార్టీపైన మరొక పూయవద్ద అని మరొకసారి మనవిచేస్తున్నాను ఎందుకంటే ఒక రిపోర్టుతో వారి యొక్క కక్షలను సాధించడానికి, రెండవవారిమీద నింద వేయడముకోసం ఈకార్య క్రమము సాగింది అని చెబుతూ, ఒక పోట కాంగ్రెసువారిమీద కక్ష సాధించడము కోసము ఎన్నికలలో ఓడిపోయినందుకు కమ్యూనిస్టులు చేసినవని అనే భావాన్ని తీసుకొని రావడము తప్పు. అంతకుముందు ఏమైన ఆధారాలు వున్నాయా? రిపోర్టులు వున్నాయి తే దానిని అధారముచేసుకొని I.G. of Police మాట్లాడవచ్చును. ప్రభుత్వము దానిని సమర్థించవచ్చు. అలాంటిదానికి అవకాశము వుందా అని ప్రభుత్వము పరిశీలించాలి I.G of Police reports ను బట్టి కాకుండా judicial enquiry ని ఏర్పాటుచేయాలని, ప్రజలు తమ అభిప్రాయం అను చెప్పుకోడానికి అవకాశము ఇవ్వాలని కోరుతున్నాను. దొగ్గుటూరులో ఉదయము 9 గంటలకు ఒక సంఘటన, మధ్యాహ్నం 2 గంటలకు ఒక గృహదహనము జరిగిందని. ఈ రెండింటికి వెనుకనున్న కారణము ఏమిటో తరువాత చెబు

తున్న సందర్భములో దానినుంచి నిప్పు పుట్టినదని అక్కడున్నవారి అభిప్రాయము. సాయంత్రము జరిగినదానికి కారణము పుణుకులు అమ్ముకొనే అతని ఇల్లు కాలిపోయి, గాలికి ఇతర ఇళ్ళకు వ్యాపించినదనే అభిప్రాయము వుంది. దానిని అంతా కారని, దీనికి ఒక వ్యక్తి కారణము అని చెప్పబడుతున్నది. మొదటిసారి అగ్నిప్రమాదము జరిగినపుడు ఆవ్యక్తి ఒక చిల్లరకొట్టుదగ్గర కూర్చొని వున్నాడు. అతనితోపాటు ఇంకొక ముగ్గురు వున్నారు. వుంటే ఈ సంఘటన మనుచూసి అతడు పరుగెత్తాడు. ఒక చావిడిలో ఎడ్లు కట్టివేయబడి వున్నవి. అవి చచ్చిపోతాయేమో అని గోడదూకి చావిడిలోకి వెళ్ళడానికి ప్రయత్నము చేశాడు, ఈ దూకడం చూసిన ఒక వ్యక్తి ఫలానావారు నిప్పుపెట్టివస్తూవుండగా చూశాను అని చెపితే దానిని ఆధారముచేసుకొని ఈ సృష్టి అంతా చేయడము జరిగింది. వాస్తవాన్ని భూనిచేయడముతప్ప మరొకటి కాదు. ఇతర గ్రామాలలో జరిగినదానికి ఏమీ basis లేదు. దీనికి రాజకీయ కారణాలులేవు అని I.G. of Police చెప్పారని అన్నారు. ఇతర గ్రామాలలో ఫలానావారు చేశారని ఎవరూ రిపోర్టుచేయకపోవడమేనా కారణము అంతకంటే వేరే వుందా లేదా అని పరిశీలించవలసివస్తుంది. పొగ్గిడుటూరులో 35 ఇళ్ళు పోయినది. 50 ఎకరాలలోని 10 మంది గడ్డివాములు పోయినవి. 30 బళ్ళ ఉనపగడ్డి పోయింది. గొడ్ల చావిళ్లు 8 పోయినవి. పసుపు వితనము 59 పుట్లు పోయినవి. నారాయణరెడ్డి అనే కమ్యూనిష్టుపార్టీకి సంబంధించిన వ్యక్తికి ఎక్కువ నష్టము జరిగింది. ఇది రాజకీయమైన చర్యగా చూపించడానికి ప్రయత్నముచేయవద్దు. దీనిపైన judicial enquiry కోసము ఉత్తర్వులుచేయాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి. వీరారామయ్య (మదనపల్లి) : అధ్యక్షా, చిత్తూరు జిల్లాలోని మదనపల్లి, వాయల్పాడు తాలూకాలు శాశ్వతముగా కరువుతో బాధ పడుతున్న తాలూకాలు. 1963లో ఈ రెండు తాలూకాలలోను మెట్ట పంటలు పూర్తిగా ఎండిపోయినవని అక్కడున్న సమితులు ప్రభుత్వానికి తెలియచేసినవి. జిల్లా పరిషత్తులో కూడ ఒక తీర్మానము ప్రవేశపెట్టబడి అది ప్రభుత్వానికి పంపబడినది, కాని ఏలాంటి చర్య ప్రభుత్వము తీసుకొనలేదు. కిస్తు రిమిషన్ ఇచ్చారా అంటే లేదు. కరువు నివారణ పనులు ప్రారంభించారా అంటే లేదు. ఈ సంవత్సరము పనులులేక వ్యవసాయ కూలీలు, చేదరైతులు బాధ పడుతున్నారు. తిండి గింజలు లేక అవస్థ పడుతున్నారు. జ్వరా

సాయ కార్మికులుగా వున్న హరిజనులు, వడ్డెవారు, ఎరుకలు, యానాదులు, పోరం బోకులను సాగుచేసుకొని ఆరబస్తా. కాలుబస్తా ఏర్పరచుకొని జీవనము చేయ డానికి ప్రయత్నము చేస్తున్నారు. ఇటీవల మదనపల్లి ఇలాకాలో ఏర్పరిచి జమా బంది శైములో పోరంబోకులను సేద్యము చేసినదానికి లక్ష రూపాయల వరకు పెనాల్టీలు విధించబడింది. ఈ పెనాల్టిలు కట్టుకోవలసినవారు తిండికే గుడ్డకు లేనివారే. ఇటువంటి బీద ప్రజలు పెనాల్టీలు కట్టుకోవలసిన పరిస్థితి రావడము చాల శోచనీయము. జమాబందీల ఆఫీసరుకు ఎంతో చెప్పాను. అతడు కొద్దిగా అయినా తగ్గించేదానికి ప్రయత్నము చేయడము లేదు. ఆ ఆఫీసరు ప్రభుత్వానికి ధనమును వసూలు చేయడానికి ఇది ఒక ఆధారముగా భావిస్తూ మాకు తెలియ చేశారు. ఈ రకముగా బీదల కడుపుకొట్టి ప్రభుత్వానికి ధనము సేకరించడము మార్గమేనా అని అడుగుతున్నాను. ఇక పెనాల్టీలు విధించడములో కూడ తగ్గులు పాటించలేదు. ఒక భూస్వామి ప్రభుత్వ ఆ ఆధారమునుంచి వీటిని ఉపయోగించుకొని పంట వండించుకొంటే nominal water rate కి 5 రెట్లు పెనాల్టీ విధించడము జరిగింది. అలాగే పాగల వాగవ్వ అనే హరిజనురాలు పెంచుపాడు గ్రామములో తన భూమిలో బీటువడ్లు వేసి, చావనీటితో పండించుకొంటే ఆమెకు 5 రెట్లు పెనాల్టీ విధించడము జరిగింది. ఇది చాల అన్యాయముగా వుందని జమాబందీ ఆఫీసరుకు తెలియచేస్తే అయన ఖాతరు చేయలేదు. పెనాల్టీలు విధించడము, వాటిని గ్రామాధికారులు వసూలు చేయడానికి వ్యవసాయ కూలీలను దూడలను ఉప్పు చేసి, వారా ఇబ్బందులు పెడుతున్నారు. వాటిని అమ్మివేసి పెనాల్టీలను కట్టాలని నిర్బంధము చేస్తున్నారు. మదనపల్లి జాలూరు కరువు ప్రాంతము దీనికి famine pilot project అనే scheme ను తయారుచేసి, దానిని అతర ణిలో పెట్టుక జాగు చేస్తున్నారు. గవర్నరు ఉపన్యాసములో ఈ విషయమును గమనించవలసి వున్నది.

"My Government are prepared to take any further relief measure which may be necessary in other drought affected areas."

అది ఒక పాయింటు ఇవ్వబడింది. [illegible] [illegible] [illegible]

scheme ని 4వ ప్రణాళికలో ప్రవేశ పెడతాము అని చెబుతున్నారు. ఎండ మావులను చూపించి దాహాన్ని తీర్చుకోమని చెప్పిన రీతిగానే వుంది. 4వ ప్రణాళికలో ఇంకొక ఇబ్బంది వస్తుంది. ప్రణాళికకు బయట ఖర్చు చేయాలని కేంద్ర ప్రభుత్వము చెబుతుందేమో! ఆ ఇబ్బంది ఏస్తే మన ప్రభుత్వము వాయిదా వేసే ప్రమాదము వుంది అని భయపడుతున్నాను. కొన్ని డిపార్టుమెంట్సు ద్వారా కొన్ని సౌకర్యాలను ఈ కరువు ప్రాంతాలకు చేస్తామని ప్రభుత్వము హామీ ఇచ్చి వుంది. ఎటువంటి సౌకర్యము కలుగచేయలేదు. ముఖ్యముగా rural electrification scheme క్రింద electricity ని supply చేస్తే కొంతవరకు కరువు నివారణకు అవకాశము కలిగేది. అలా చేయలేదు. మదనపల్లి తాలూకాలో ములకల చెఱువు దగ్గర sub-station ప్రారంభిస్తామని ప్రభుత్వం ప్రపోజల్ పెట్టింది. కాని అక్కడ నుండి power దగ్గరున్న గోళ్ళపల్లి, తుమ్మనం గుట్ట, గొరకాయల గుట్ట అనే గ్రామాలకు కాకుండా దూరంగా ఎక్కడో అనంతపురం జిల్లాలో కదిరి తాలుకాలో వున్న గ్రామాలకు సప్లయి చేయడానికి పథకాలు వేశారని తెలుస్తున్నది. అలాకాక ములకల చెరువుకు దగ్గర గోళ్ళపల్లి, తుమ్మనం గుట్ట గొరకాయలగుట్ట గ్రామాలకు సప్లయి చేయించాలని మనవి చేస్తున్నాను

ఇక, బావుల సబ్సిడీ విషయం చూస్తే 1963 మార్చి లోపల 750 రూపాయలు సబ్సిడిగా ఇచ్చారు. కాని వేరే అప్పు ఏమీ ఇవ్వలేదు. 750 రూపాయలతో బావి త్రవ్వుకోవటం రైతులకు కష్టం అయింది. అందువల్ల ఆ పనులు పూర్తి కాకుండా అట్లాగే విలిచి పోయాయి. కాని 1963-1964 సంవత్సరంలో 750 రూపాయల సబ్సిడితో పాటు 1050 రూపాయలు అప్పు క్రింద కూడ ఇస్తున్నారు. అందువల్ల ఈ సంవత్సరం పనులు జరిగాయి. కనుక 1962-63 సంవత్సరంలో కూడా ఆ అప్పు ఇప్పించే సౌకర్యం కలుగ చేస్తే వారికి కూడా త్రవ్వుకొనే అవకాశం కల్గుతుంది కనుక ఆ అప్పు ఇప్పించాలని మంత్రిగారిని కోరుతున్నాము

ఇక, ఎలక్ట్రిసిటి వర్కర్స్‌కు చాలా అన్యాయం జరిగింది. మారి శాస్త్రీ యూనియన్ ఇట్టివలనే ప్రభుత్వంతో సంప్రదింపులు సాగించింది. విధిశేక రెండు నెలల క్రింద సమ్మె చేయవలసి వచ్చింది. గవర్నమెంటు క్రింద పని చేస్తున్న మిగిలిన ఉద్యోగులకు, వర్కర్స్‌కు 5 రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం వచ్చింది. కాని ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటులో, బోర్డు క్రింద పని చేస్తున్న వర్కర్స్‌కు

ఎలాంటి ఎన్‌హాన్స్‌మెంట్ ఇవ్వబడలేదు. వారు సమ్మె నోటీసు ఇచ్చి ఏప్రిల్ 25, 28 తేదీలలో సమ్మె చేశారు. అప్పటికీ ప్రభుత్వం కదలలేదు. చీఫ్ ఇంజనీరును, గవర్నమెంటు ప్రతినిధులను యూనియన్ ప్రతినిధులు కలుసుకొని చర్చించారు. అక్కడ వీరు చేసిన సిఫార్సులను కూడ ఈ రోజు వరకు కూడా ప్రభుత్వం ఆచరణలో పెట్టలేదు. ఒక్క నెలలో ఎన్‌హాన్స్‌డ్ డి. ఎ. 5 రూపాయల ప్రకారం ఇస్తామని చెప్పి కూడా చాలినింతవరకు అమలు జరపలేదు. ముఖ్యమంత్రిగారి దృష్టికి ఈ విషయం తీసుకువచ్చారు. వారు ఫైనాన్స్ డిపార్టుమెంటుకు పంపించామంటున్నారు. ఈ విధంగా ఒక డిపార్టుమెంట్ ఆవి ఒక రోకరు చెబుతూ కాలయాపన చేస్తున్నారు. ఇకనైనా వెంటనే కాబినెట్ ఈ విషయం చర్చించి ఆ వర్కర్స్‌కు 5 రూపాయల చొప్పున ఇవ్వాలని కోరుతూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను.

(శ్రీ జి. సూర్యనారాయణ : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి అభినందనలు తెలుపుతూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ కొన్ని విషయాలను ప్రభుత్వదృష్టికి తీసుకురావలచాను. దేశంలో ఆహారధాన్యాల ధరలు పెరుగుతున్నాయి. వాటిమూలంగా సామాన్య ప్రజలకు చాలా కష్టం కలుగుతున్నది. ముఖ్యంగా వందరూపాయల లోపు జీతం తెచ్చుకొనే వారంతా చాలా కష్టపడుతున్నారు. అనేకమంది ఈ ధరల పెరుగుదలవల్ల ఆహారపదార్థాలను కొనుక్కోలేని పరిస్థితిలో వున్నారు. అందువల్ల ప్రభుత్వం తక్షణం ధరలను అదుపులో పెట్టాలని కోరుతున్నాను. ధరలను తగ్గించి ప్రజలకు ఊరట్లు చేయాలని కోరుతున్నాము.

ఇక, పంచాయితీ ఎన్నికలు క్రమంగా, శాంతియుత పద్ధతులలో నడిపించినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాము. ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన పంచాయితీలకు ప్రభుత్వం కొంత సహాయం చేస్తుందని ప్రకటించటంవల్ల చాలా చోట్ల ఏ తగవులు లేకుండా, ఐకమత్యంతో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిపించినందుకు ప్రభుత్వాన్ని, ప్రజలనుకూడా అభినందిస్తున్నాము. దీనివల్ల ప్రభుత్వానికి మంచి పేరువచ్చి అభివృద్ధికి ముందడుగు వేస్తుందని తలస్తున్నాము.

ఇక, ప్రియతమ [illegible] గుంటూరు [illegible]

కల్లోలాలు జరుగుతున్న సమయంలో మనదేశంలో ఇటువంటి ప్రమాద పరిస్థితిని తీసుకురావటం విషాదకరమైన విషయం. దేశంలో ఒక పక్క అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు మరోపక్క దేశ విచ్ఛిన్నకరమైన పనులు, అగ్ని దహనాలు జరిపినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. కనుక దీనికి ఒక కమిటీ వేసి, ఎంక్వయిరీ చేయించి దోషులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మన రాష్ట్రంలో హరిజనులకు సంబంధించిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నా కొన్ని చురుకుగా జరుగుతున్నా మరికొన్ని చాలాదీర్ఘకాలం పడుతున్నది. 1960—61 సంవత్సరంలో హరిజనులకు బంజరుభూములు పంచి పెట్టారు. నేను కూడా 16 వేలు, 20 వేల ఎకరాలకు ఉచితంగా పట్టాలు ఇచ్చినప్పుడు వున్నాను. కాని పట్టాలుకావు అవి, ప్రొవిజనల్ ఆర్డర్లు అంటారు వాటిని. చెంపరరీ పట్టాలు ఇచ్చారు. హరిజనులకేమో ఆ సర్వే నంబరులు తెలియక, భూములు ఎక్కడఇచ్చారో తెలియక కొన్నిగ్రామాలలో ప్రవేశించలేదు. అధ్యక్షా, అది నేను జిల్లాకలెక్టరుగారికి, తాలూకా అధికారులకు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుకు నేను రాశాను, రాస్తే సర్వే డిపార్టుమెంటునుండి ఆ ప్లైలులో లేదండి అని చెప్పుకొస్తున్నారు. ఇక్కడ డైరెక్టరు ఏమిచేస్తున్నారంటే కొన్ని సంవత్సరాలనుంచి సర్వే డిపార్టుమెంటు ఉన్నది. ప్రత్యేకంగా సిబ్బంది ఉంది, ఒక డైరెక్టరు, ఇంకా అనేకమైన అధికారులు ఉన్నారు. దీనిని కూడ ఒక విశాఖపట్టణం జిల్లా ఫైల్ ఎక్కడ ఉన్నదో తెలుసుకొని పంపించి తక్షణం సర్వేచేయించి వాళ్ళకు పట్టాలివ్వడానికి పంపించండి అని మా తాలూకా తహశీల్‌దారు 10 సార్లు అయినా రాస్తే దానికి సమాధానం లేదు.

అందుచేత ఇటువంటి పరిస్థితులలో అంత దీర్ఘకాలం ఎందుకు పట్టాలి, ప్రత్యేకమైన డిపార్టుమెంటు ఉన్నది. నిజంగా కాగితానికి ఇద్దరు, ముగ్గురు గుమాస్తాలున్నారు. ఆఫీసుకు ఇద్దరు, ముగ్గురు డైరెక్టర్లున్నారు, ఒక సర్వే ఆఫీసరు ఉన్నారు. ఫీల్డ్ మెన్ ఉన్నారు, ఇది అంతా ఉండి పనిచేస్తున్నారంటే పైనుంచి క్రిందిమంచి రాస్తూఉంటే పైనుంచి కాగితాలు కదలకపోతే చాల ఆలస్యం ఎందుకంటే మనం చురుకుగా పనులు జరిపించే సమయంలో మన ఉద్యోగస్తులు చురుకుగా పనులు జరిపించే బాధ్యత ఉద్యోగస్థులపైన ఉన్నది. కాబట్టి ఇటువంటి దీర్ఘకాలం పట్టకుండా తక్షణమే అధికారులకు ప్రత్యుత్తరం ఆదేశించి తక్షణం

ఆ పైల్ తక్షణం తెప్పించి గ్రామ ప్రాంతాలలో హరిజనులకు పట్టాలు తక్షణమే సర్వేచేయించి ఇచ్చి తక్షణం ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇదేకాక వన్ మోర్ పాయింట్ సర్. ఇండ్ల స్థలాలు నాకుతెలుసు, మద్రాస్ ప్రభుత్వం లగాయతు కొన్ని వేలదరఖాస్తులు విజయనగరం తాలూకాలో, విశాఖపట్టణం జిల్లాలో, విజయనగరం శృంగవరపుకోట భీమునిపట్టణం వగైరా తాలూకాలు, ఒక 4, 5 తాలూకాలు నేను ఎక్కువగా శ్రద్ధతీసుకొని హరిజనులకు ఎక్కువగా సహాయంచేదామని ఆదుర్దాపడినా ఎంత ఉత్సాహంగా వెళ్ళినాసరి ఈ హరిజనులకు పట్టాలు ఇవ్వడం తరువాత ఈ హరిజనులకు ఇండ్లస్థలాలు, ఆపలు భూమిని చేకరించడం కూడ చాల దీర్ఘకాలం అవుతున్నదికాబట్టి ఇటువంటి పరిస్థితులు రాకుండా శ్రద్ధవహించి మన గౌ. బ్రహ్మానందరెడ్డిగారు వారి ఆధ్వర్యమున తప్పకుండా జరిపించి ఒక ఉన్నత స్థాయిలోకి మన ఆంధ్రప్రదేశ్‌ను తీసుకొచ్చి తప్పకుండా హరిజనులకు సాధ్యమైనంతవరకు సహాయం. ఇండ్లస్థలాలు వగైరాలు కూడ హరిజన అభ్యుదయ కార్యక్రమానికి ముందంజవేసి ముందుకు తీసుకొనివస్తారని ఆశిస్తున్నాను. ఈ రాష్ట్రములో హరిజనులు తరతరాలుగా అంటరానితనంచేత కుగ్రామాలలో మూలపడి ఉన్నారు. నిజంగా చూస్తే కూటికి ఒక పలుగురో, ఐదుగురో ఉద్యోగస్థులున్నారు, విద్యార్థులున్నారు. కారణం ఏమంటే నిన్న జిల్లాపరిషత్తు ప్రశ్నలో విశాఖపట్టణం జిల్లాపరిషత్తులో ప్రశ్నకు సమాధానంగా ప్లానింగ్ మినిష్టర్‌గారు వాకు ఇచ్చారు. ఎవరు కాండిడేట్‌లులేరని. ఆ పరిస్థితులున్నప్పుడు విశాఖపట్టణం జిల్లాలో ఏరకంగా విద్యారంగంలో పైకి వస్తున్నది, ఏరకంగా ఆర్థిక పరిస్థితులలో హరిజనులు పైకి వస్తున్నారు, ఏరకంగా అభివృద్ధి కార్యక్రమాలలో వస్తున్నారనేది ప్రభుత్వంవారు ఆలోచించి తక్షణం విశాఖపట్టణం జిల్లాకు ప్రత్యేకంగా కొంత నిధి సహాయంచేసి విశాఖపట్టణంలో హరిజనులకు సహాయం చేస్తారని ఆశిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. రామచంద్రారెడ్డి: అధ్యక్షా, గవర్నరుగారి ఎడ్రస్‌మీద గత 2, 3 రోజులనుంచి చర్చ సాగుతున్నది. అయితే గవర్నరుగారిమీద ఈ [illegible] ప్రశంసలతో ఎన్నికలు చాల ప్రశాంతంగా జరిగినట్లు [illegible] ఈ ఎన్నికలు ప్రశాంతంగా [illegible] మా ప్రాంతమందలి [illegible] [illegible]

ఏమైన అభ్యంతరాలు వస్తేనేమో 22 వరకు పెట్టుకోవాలని నికరమైన జాబితా 26వ తారీకున ప్రకటించడం. అయితే ఎన్నికలు ఎప్పుడుఅంటే 29వ మేకే, ఈ మధ్యన మిగిలిపోయినది 3, 4 రోజులు మాత్రమే. అయితే ఈ 3, 4 రోజుల లోపల ఈ ఎన్నికలు నికరమైన జాబితా 26 కే ప్రకటిస్తూ 27 నాడు ఎన్నికల గుర్తులివ్వడం. మరి ఎన్నికలగుర్తులైనా పార్టీ బేసిస్‌మీద ఎన్నికలు జరగకూడదని ప్రభుత్వం నిర్ణయించినది. ఒక బజారులో కమ్యూనిస్టుకు ఒక గుర్తు వస్తే మరొక బజారులో అదేగుర్తు కాంగ్రెస్‌కు, మరి ఈ కాంగ్రెస్‌కు వచ్చిన గుర్తు మరొక బజారులో కమ్యూనిస్టుకు. ఇట్లా గ్రామాలలో గందరగోళాలు కలిగించడానికి ఈ ఎన్నికల చిహ్నాలు ఇవ్వడం జరిగింది. ఒక గ్రామంలో పోనీ ఒక గ్రూప్‌కు సంబంధించిన వారికి ఒకేరీతైన గుర్తు ఇస్తే అది ఒకవిధంగా బాగుండేది. అట్లా ఇవ్వకుండా ఒకవిధంగా చిక్కుకలుగచేయడానికి ఈ విధంగా గుర్తులు పనిచేశాయి. రెండవది 29 కే ఎలెక్షన్ పూర్తిఅయితే 3, 4 రోజులలోపలనే ఇచ్చే గుర్తులు అచ్చు వేయించుకొని వెళ్ళి ప్రచారం చేసుకోవడానికి ఏమాత్రం వ్యవధిలేకుండా పోయింది. ఈ 3, 4 రోజులలోపలనే పార్టీవారు అందరు ప్రచారం చేసుకోవడానికి వీలులేకుండా ఉన్నది. ఈ సందర్భంలోనే ఈవిధంగా హడావుడితోటి ఎన్నికల నామినేషనులుగాని ఎన్నికలుగాని జరిపి చడం, తరువాత ప్రధానంగా మా నల్లగొండజిల్లాలో రామన్నపేట తాలూకా మోతుకూరు బ్లాక్‌లో అక్కడ కొన్ని ప్రభుత్వ అధికారులెవరైతే కొన్ని అన్యాయాలు చేశారో అవి ప్రభుత్వ దృష్టికి తేవాలనుకొంటూ ఉన్నాను. అక్కడ సమితి అధ్యక్షుడు ఎందుకంటే అక్కడ ఆ మోతుకూరు బ్లాకులో ఈ ఎన్నికల నిర్వహణ అంతా ఆ యొక్క సమితియొక్క అధికారులు నిర్వహించారు. ఆ అధికారులు, ఆ సమితి అధ్యక్షుడు ఆ ప్రాంతంలో ఉన్నారు. అయితే సమితి అధికారులను ఆ ప్రాంతంలోపలనే పోలింగ్ ఆఫీసర్లుగా, ఎన్నికల అధికారులుగా ప్రభుత్వం నిర్ణయించినది. ఆ యిసప్పుడు ఏమాత్రం మరే ఇతర పరిణామాలకు న్యాయం కలగడంలేదు, చాల అన్యాయమే జరిగింది. ప్రధానంగా మోతుకూరు కేంద్రం అక్కడ ఎన్నికల అధికారి ఏమిచేశాడంటే ఒక ఆంజాల అనే గ్రామ పంచాయతీ బోర్డు అక్కడ 9 సీట్సు ఉంటే 5 సీట్సుకు నామినేషన్ ఫారమ్‌లు రద్దుచేశారు. ఎందుకంటే తప్పురాశారని. ఆ అధికారి నామినేషన్ ఫారాలు ఇచ్చేరోజున 18వ తేదీకి అయ్యో మీరు తప్పురాశారని దిద్ది తెల్లారి స్క్రూటినీరోజున ఏమిచేశారంటే 5 వ 5 తప్పు ఉన్నవని కొట్టేశారు. ఆయన తప్పు ఉన్నదని దిద్దడం, ఆయనే తప్పు

ఉన్నదని తెల్లారి కొట్టివేయడం. ఈ విధంగా అధికారపార్టీకి 5 సీట్లు సంపాదించి పెట్టడం 9 లో 4 పోతే ఇక 5 మెజారిటీ ఆవిధంగా ఆ పంచాయతీ బోర్డు అట్లా సంపాదించి పెట్టడం అనేది జరిగింది. అదేవిధంగా మరి ద్రాక్షారం అనే కేంద్రంలో అక్కడ ఎన్నికల అధికారి ఏమిచేశాడంటే ఇంటి పన్నుకట్టలేదు అని సాకుతోటి నలుగురిని అక్కడ కొట్టేశారు. మొదలు రూల్సులో ఏమి ఉన్నది 15 రోజులు ముందు, 8 నెలలుముందు నోటీస్ ఇవ్వాలి. డిమాండ్ నోటీస్ ఇవ్వాలి. ఆ డిమాండు నోటీస్ కాలం దాటిపోయిన తరువాతగాని అతను డిఫాల్టర్‌గా భావించకూడదు అని రూల్సులో స్పష్టంగా ఉన్నప్పటికిని. మొత్తం గ్రామంలో ఎవరికి నోటీస్ ఇవ్వలేదు. ఈయనకు 15 రోజులు ముందు నోటీస్ ఇచ్చాడంటే, మీకు నోటీస్ ఇవ్వబడినదికాబట్టి మీరు డిఫాల్టర్‌గా ఉన్నారు కాబట్టి అందుకొరకు మీ నామినేషన్ రద్దు అని అందుకొరకు అట్లా 3 నామినేషన్లు ఫారంలు కొట్టివేయడంవల్ల అక్కడ ఒక పంచాయతీబోర్డు పంపాదించిపెట్టారు. అదే విధంగా ఇక అడ్డగూడూరు కేంద్రం పంచాయతీ ఎన్నికలలో అక్కడ కోటమర్తి అనే గ్రామం ఉన్నది. ఆ కోటమర్తి గ్రామంలో 9 సీట్లు ఉంటే అక్కడ 5 నామినేషన్ ఫారమ్‌లు పేర్లు తప్పుపట్టాయని అట్లా 5 నామినేషన్ ఫారంలు కొట్టేయడం అక్కడ 5 సీట్లు అధికారపార్టీకి సంపాదించిపెట్టడంవల్ల అట్లా పంచాయతీ బోర్డు ఈ ప్రకారంగా ఎన్నికల అధికారి వెంటనే ఈ అధ్యక్షుడు ఉండడంవల్ల, ఈ విధంగా అధ్యక్షుడు ఎట్లా చెబితే ఆ ఎన్నికల అధికారి ఆవిధంగా నామినేషన్లు కొట్టేయడం ప్రతిపక్షాలవి. తరువాత అట్లా పంచాయతీ బోర్డులు పంపాదించడం అనేది ఒకఘటన. ఎన్నికలరోజున జరిగింది. అధ్యక్షా, కందవల్లి అనే గ్రామంలో ఈ అధికారులకు ఏమి చెప్పివుంచారో ఫలానావాళ్ళకు, వాళ్ళయొక్క మీరంట్లకు, అధికారులకు హుషార్‌చేసి ఉంటారు. ఎన్నికలరోజున కందవల్లి గ్రామంలో రెండవబూత్‌లో, రెండవ నియోజకవర్గంలో ఈ గంటగుర్తు కమ్యూనిస్టుపార్టీ వారిది, గడియారంగుర్తు కాంగ్రెస్‌వారిది. ఈ గంటగుర్తుమీద ఆదివరకే ఇతని వీరంట్ హుషార్ చేయడంగనే ఆ ఎన్నిక గంటమీద వేయుమ్రా అన్న. అట్లాచెప్పడం అట్లా ఒకేబూత్‌లో కమ్యూనిస్టుపార్టీకి పడే 510 ఓట్లు రద్దుఅయిపోయాయి. ఈ విధంగా రెండుగుర్తులు ఉన్నాయని, ఒకచానిమీదవేస్తే చెల్లుతుందని తరువాత గంటమీద వేయాలని చెప్పి మరొకచోట గంటమీద వేస్తే ఎన్నికల అధికారి ఈ ప్రకారంగా ఏదో ఒకబూత్‌లో అట్లా అయిపోయాయి కాబట్టి

ఆ పంచాయతీ బోర్డులు ఆ విధంగా చేసి అట్లా అక్కడ నంపాడించుకొన్నారు, దాకారం అట్లాచేశాడు. ఈ ప్రకారంగా అధికార్లు ఏమిటంటే ఇంతఘోరంగా అన్యాయంగా ఏవిటంటే కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులను గెలవనీయకుండా 6, 7 పంచాయతీబోర్డును ఆ విధంగా సమితిఅధ్యక్షులు వెంటనుండి చేయించుకొని ఆ విధంగా బయటపడడం జరిగింది అందుకొరకు ఈ విషయాలను డిప్యూటీ కలెక్టరుకు పెట్టుకోవచ్చుకదాఅని ప్రభుత్వం చెప్పవచ్చును. డెప్యూటీ కలెక్టరుకు పెట్టుకొంటే కొన్ని అంగీకరించారు, కొన్ని అంగీకరించలేదు నాకు అధికారం లేదని. ఇలాంటివన్నీ కొన్ని జరిగినాయి. అందుకొరకు అధికారులయొక్క సమితి స్టాఫ్‌ను అకే సమితిలో ఎన్నికల అధికారులుగా నిర్ణయించడం అన్యాయమైన విషయం. తరువాత ఏమిటంటే ఆ విధంగా అలా అధికారులమీద ప్రభుత్వం తగినచర్య తీసుకోవాలని నేను భావిస్తూ ఉన్నాను, అధ్యక్షా. మరొక విషయం, ఈ సందర్భంలో చెప్పవలసినది ఏమిటంటే మా నల్లగొండజిల్లాలో ఏదోవిధంగా ఎన్నికలు అయిపోయినాయి. నాకు తెలిసినది ఏమిటంటే జిల్లాపరిషత్ కమ్యూనిస్టు పార్టీకి పోయే ప్రమాదం ఉన్నదని ఇప్పటికిఅప్పుడే ముగ్గురు నలుగురు ఎమ్. ఎల్. ఎస్. ను జిల్లాలో ఓటర్ అయినట్లు నమోదు అయినట్లు, వేసినట్లు తెలుస్తున్నది, మిరియాలగూడెం డివిజన్‌లో. అందుకొరకు ప్రభుత్వం ఇదికూడ ఒకవిధంగా ప్రభుత్వమే ఆవిధంగా అవినీతికి పాల్పడుతున్నప్పుడు ఇక క్రిందివారు, ఎన్నికలలో పాల్గొన్నవారు ఎంత అవినీతికి పాల్పడుతూ ఉన్నారో ఆ వివరాలన్ని గౌ. సభ్యులు ఆదివరకే వివరించారు కాబట్టి నేను అలాంటి విషయాలలోకి పోదలచుకోలేదు. అందుకొరకు ప్రభుత్వం ఈ విధంగా చేయదని నేను విశ్వసిస్తున్నాను. ఈ విధంగా చేయడం ప్రజాస్వామిక సూత్రాలకు, ప్రజాస్వామిక విధానానికి పూర్తిగా విరుద్ధమని నేను భావిస్తూ గవర్నమెంటు ఆ విధంగా చేయకూడదని నేను అడుగుతున్నాను.

రెండవ విషయం, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఈ అసెంబ్లీలో కొన్ని చట్టాలు చేస్తున్నారు. తెలంగాణా, ఆంధ్రా ఈ రెండు చట్టాలను సమన్వయం చేస్తున్నారు. ఈ విషయంలో గత 6, 7 నెల్ల అనుభవం ఏమి రుజువుచేస్తున్నదంటే, ఇటు తెలంగాణాలో మంచి పద్ధతులను, ఇటు ఆంధ్రాలో ఉన్న మంచి పద్ధతులను రెండింటిని విడనాడి, చెడు సాంప్రదాయాన్ని, ప్రజా వ్యతిరేక విధానాలను చట్టములలో రూపొందించడం జరుగుతున్నది. ఉదాహరణకు, హైదరాబాదు గుత్తకొంటూ ఉన్నప్పుడు, సీలింగు చట్టము చేయడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత 1—5—51 తేదీన మరొక చట్టము తెచ్చారు. భూస్వాములకు రక్షణ ఇచ్చేదానికి ఆ విధముగా చట్టము తెచ్చారు. అదే విధముగా కౌలుదార్ల చట్టము మరొకటి ప్రవేశపెట్టారు. దాని వలన తెలంగాణా కౌలుదార్లకు చాలా అన్యాయం కలిగింది. వారి హక్కులను తగ్గించడం జరిగింది. అటు ఆంధ్ర రైతాంగానికే కాకుండా, ఇటు తెలంగాణా కౌలుదార్లకు కూడా అన్యాయము కలిగించి భూస్వాములకు తోడ్పడే విధంగా చట్టము తెచ్చారు. అదే విధంగా, ఇప్పుడు మునిసిపాలిటీస్ చట్టమును కూడా తీసుకొని వస్తున్నారు. ఈ విధంగా ప్రతి Act లో ఉన్న మంచితనాన్ని పూర్తిగా పక్కకు నెట్టివేసి ప్రజా వ్యతిరేకమైన policies ను ప్రభుత్వము ప్రవేశపెట్టుతూ వస్తూఉన్నది. అందుకొరకు, ఈ ప్రజా వ్యతిరేక policies ను విడనాడి ప్రజాస్వామిక పద్ధతులను అమలు పరచడానికి ప్రయత్నించాలని నేను కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ జి. లక్ష్మీకాంతరావు (ఇందుర్తి): అధ్యక్షా, మిత్రులు డా॥ చలమేశ్వరరావు ప్రతిపాదించిన తీర్మానాన్ని నేను బలపరుస్తూ, 1. స్కీములు మీ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. మంచాయితీరాజ్ ఏర్పాటు చేసిన తరువాత Blocks లో కొంత తగ్గింపు చేస్తే ఆర్థికంగా కొంత లాభము జరుగుతుంది, తరువాత చాలా చిన్న చిన్న Blocks పెద్దని అవసరమున్న వాటి ఆర్థికస్థోమత పెరుగుతుంది, అనే ఉద్దేశంతో ఈ blocks పునర్విభజన జరిగింది. దానికి ఒక High Power Commission వేయాలని చేయడం జరిగింది. High Power Commission యొక్క విధానాలు మధ్యలో మారినాయి. అంతకుముందు అది జాగానే జరిగింది. కాని విభజన జరిగినప్పుడు కొన్ని అవకతవకలు జరిగాయి. అవి ఎక్కువగా వెనుకబడ్డ ప్రాంతాలలో జరిగిఉండవచ్చు. ఎక్కడ వెనుకబడి ఉన్నా అవకతవకలు జరిగాయో గ్రహించి వాటిని పునర్విభజనలో, వాటిని తప్పనిసరిగా మళ్ళీ పరిశీలించి చేయవలసిన ఉద్దేశంతో ఉంటే ఈ Blocks ను పరిశీలించి ఈ విధంగా ఆ పదుపాయాలు ప్రాంతాల వారిని కలుపుతూ మరియొక పరిశీలనకు, కరీంనగర్ జిల్లాలో Blocks పరిశీలన జరిగింది. అందులో ఎన్నో చోట్ల ఈ [illegible] నిబంధనలు అతిక్రమించడం జరిగింది. కరీంనగర్ జిల్లాలో [illegible] ఉండవచ్చు, వచ్చే సారి వేసే Blocks లో [illegible]

ఆవశ్యకతవకలు ఏవైతె కొద్దిగా జరిగినాయో, వాటిని మళ్లీ సర్దుబాటుచేస్తే ఆ గ్రామ ప్రజలకు ఆ Block Headquarters కు పోవడానికిగాని, ఆ కొత్త Block నుంచి జరుగుతున్న సమపాయాలు దొరకడానికిగాని చాలా అనుకూలంగా ఉంటుంది. లేకపోతె మాత్రం, వాళ్ళకు చాలా ఇబ్బందిగా ఉంటుంది. కనుక వాటిని సర్దుబాటు చేయవలెనని మనవిచేస్తున్నాను.

రెండవది, ప్రాజెక్టుల గురించి, ఎప్పుడైతే enhancement of tax చేస్తున్నామో ప్రత్యేకంగా sub committee level లో కానివ్వండి, Assembly level లో కానివ్వండి, ఎక్కడైతే human labour, ఆ కాల్వలు తీయడానికి apply చేయడం జరుగుతుందో అక్కడ తప్పకుండా వాళ్ళకు concessions ఇవ్వాలి, అంతకుముందు కరీంనగర్ జిల్లాలో అనంతపూర్ గస్తీ concessions అని చెప్పి ఈ కాల్వల వాళ్ళకు కొన్ని సదుపాయాలు ఉండినవి. తరువాత, దురదృష్టవశాత్తు ఈ వెనుకటి బందోబస్తు అప్పుడు నద్దినాలా, ప్రాజెక్టులా అనేది జరిగింది. అయితే గత సంవత్సరం, ఈ నద్దినాలా ప్రాజెక్టులా అనేటటువంటిది వచ్చినప్పుడు దానికి సంబంధించినటువంటి కిస్తు ఎవైతే ఉన్నదో దానిని ఆపివేయడం కూడ జరిగింది. కాని ఈ సంవత్సరం ఆ ప్రాజెక్టులా, నదీనాలా పారడం, rates ఏవైతే ఉన్నాయో ఆ ప్రకారంగానే వసూలు చేయడానికి orders ఇవ్వడం జరిగింది. జమాబందిలో కూడా ఆ విధంగానే అమలుచేయడం జరిగింది. ఈ ప్రాజెక్టులా ప్రత్యేకంగా కలెక్టరుగాని, డిప్యూటీ కలెక్టరుగాని చూచి నిజంగా ఈ కాల్వ గురించి రైతులు కష్టపడతారా, అక్కడ రైతుల కష్టాలు involve అయి ఉన్నాయి, అనేటటువంటి విచారణ చేసి, ఈ ప్రాజెక్టుల్వ ఏది, నదీ కాల్వ ఏది అని విచారణచేసి, అవి వేరువేరుగాచేసి ఎవరికైతే ప్రాజెక్టుల్వ ఉన్నదో వాళ్లకు ప్రాజెక్టునుంచి concessions తప్పకుండా ఇవ్వాలి. దాంట్లో ఈవేళ కరీంనగర్‌లో అదేవిధంగా వసూలుచేయడం జరుగుతున్నది. దీనిని గురించి రెవిన్యూ మినిస్టరుగారితో కూడా చెప్పడం జరిగింది. కాబట్టి తప్పకుండా త్వరగా ఆ వర్క్ తీసుకొంటే బాగుంటుంది. లేకపోతే మళ్లీ వసూలు అయిన తరువాత మళ్లీ డబ్బులు ఇవ్వాలంటే, అది మధ్యఉన్నవాళ్ల చేతుల్లోకి పోతుంది గాని రైతాంగానికి పోతుంది అనేటటువంటి నమ్మకం కూడ చాలా తక్కువగా ఉన్నది. కనుక ఈ విషయం గురించి చాలా త్వరగా తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

తరువాత, education విషయంలో, దానిని మనము కేవలం quantitatively ఎక్కువ చేసినాము. ప్రతి గ్రామంలో కూడా మనము Schools ఏర్పాటు చేయగలుగుతున్నాను. కాని ఇప్పుడు ఏమిటంటే schools అయితే ఏర్పాటు చేశాముగాని, schools లో పిల్లవాళ్ల సంఖ్య teachers సంఖ్య దామాషా నక్రమంగాలేదు. ప్రతి 40 మంది, 50 మంది పిల్లలకు ఒక teacher చొప్పున ప్రతి school లోను ఉన్నారా లేదా అనేది తప్పక ఆలోచించవలసి యున్నది. లేకపోతే qualitatively ఆ schools లో ఎక్కువ లోపము ఉంటుంది. విద్యలో quality లేకుండా, అది లోపభూయిష్టంగా ఉంటుంది. కాబట్టి ప్రభుత్వము ఈ విషయం గురించి పరిశీలిస్తుందని ఆశిస్తున్నాను

ఇంకొక విషయం అధికారవికేంద్రీకరణ కావాలని అందరు చెప్పుతూనే ఉన్నాము. దేశంలో ఆహార కొరత కూడా ఉన్నదని అనుకొంటున్నాము. ఢిల్లీలో Chief Ministers Conference లోను ప్రతిచోట కూడా, ఈ విషయము చర్చకు వస్తున్నది. కాని ముఖ్యంగా దానికి సంబంధించిన 1, 2 విషయాలు మనము చేయలేకుండా పోతున్నాము. కాబట్టి తప్పకుండా ప్రభుత్వము దానిని గురించి ఆలోచించాలి. ఈ వేళకూడ మన్సైదార్లు ఉన్నారు. ఇజారాదార్లు ఉన్నారు. మరి వాళ్లంతాకూడా absentee land lords మరి వాళ్లకు సంబంధించిన సిక్స్మ్ భూములు ఏవైతే ఉన్నాయో, ఆ భూములకు వాళ్ళను పట్టేదార్లుగా declare చేయలేదు. వాళ్ళను ఇదివరకు భూస్వాములుగా నిర్ణయం చేయలేదు. దానివల్ల వాళ్ళకు ఎంత సంతృప్తి రావాలో అది రాలేదు. తరువాత, ఈ సిక్స్మ్దారు కానూన్ వచ్చినప్పుడు కూడా సిక్స్మ్దార్లు బంజరుదార్లు కానివ్వండి, లేకపోతే మన్సైదార్లు కానివ్వండి వాళ్ళందరు కలిసి, వేరేవాళ్ళకు ఆ భూములను alienate చేసివేసి, వేరేవాళ్ళకు అమ్ముకొన్నారు. కాబట్టి ఇప్పుడు ఆ సిక్స్మ్దారు ఉన్నాడా లేదా అనే చర్చలో పోయేదానికంటే ఈ వేళ కొంత కాలంనుంచి ఏ రైతు అయితే ఆ భూమిని తన వాళ్ళతో తన స్వంతానికో వ్యవసాయానికో అట్లాంటివాటికి గనుక మళ్ళించే పక్షంలో ఆ విధంగా చేసి వదులుకొనుటకు ఇష్టపడుతుంది. కాబట్టి మనము వేసే చిక్కులేకుండా పోతుంది. కాబట్టి ఈ విషయాన్ని ప్రభుత్వం తప్పకుండా [illegible]

తరువాత Co-operative loans ఏవైతే ఇస్తున్నామో, అవి ఇప్పటికి కూడా పురాతన పద్ధతిపైన ఇవ్వడం జరుగుతున్నది. ఎకరాకు 20 రూపాయలో ఓదో ఇవ్వడం జరుగుతున్నది. కాని market value ప్రకారంగా ఇవ్వకపోతే ఎంత భూమి పెట్టుకొన్నప్పటికైనా, కొద్దిమొత్తము మాత్రం రైతుకు ఇవ్వగలుగుతున్నాము కాబట్టి, ఈ loans ఇచ్చేటప్పుడు, ఈ వేళ market లో భూమి ధర ఎంత ఉన్నదో దానిని దృష్టిలో పెట్టుకొని, loans advance చేస్తే, వాళ్లకు కొంచెము ఎక్కువ మొత్తము ఇచ్చినవాళ్ళము అవుతాము. దానివల్ల వాళ్ళకు ఎక్కువ లాభము కలుగుతుంది. రెండవది, అసలు భూమిలేని వాళ్లు కౌలు దార్లుగా ఉన్నారు. వారికి అప్పులు ఇచ్చేందుకు, ఏలాంటి సదుపాయముకూడా మనము చేయలేదు. అటువంటివారిని గురించి కనీసం crop security మీద 100, 200 అయినా మనము ఇచ్చేటటువంటి ఏర్పాటు చేస్తే చాలా బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను. తరువాత, ఈ loans ఇచ్చే పద్ధతిలో కూడా, అటు సమితి నుంచి, ఇటు co-operative నుంచి, అటు Central Bank నుంచి వేరు వేరుగా ఇచ్చేదానికంటే, మొత్తము loans అన్నీకూడా ఒకే channel ద్వారా, co-operative ద్వారా ఇచ్చేటట్లు చేస్తే బాగుంటుంది. ఎందుకంటే, ఇప్పుడు co-operatives లో ఎక్కువ loans దొరుకుతున్నాయి, ఈ co-operatives లో మెంబరుగా పోవడానికి కూడా వాళ్లకు inducement లేదు. అందులోనుంచి పోయి మళ్లీ వేరే సంస్థల ద్వారా loans కు పరిగుత్నం చేస్తున్నారు. అట్లు కాకుండా, ఒకటే channel ద్వారా loans ఇవ్వితే వారికి బాగుంటుందని, మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు : అధ్యక్షా, నేడు ఆహార సమస్య ప్రధానంగా దేశంముందు వచ్చింది. ఆ సమస్య పరిష్కారం చేయడానికి కేంద్రంలో, రాష్ట్ర ముఖ్యమంత్రిలందరూ సమావేశమై తీర్మానాలుచేశారు. Price index చూస్తే విపరీతంగా పెరుగుతోంది. ఈ నాడు గ్రామాలలో రైతులవద్ద ధాన్యం నిలవలేదు. ధనిక వ్యాపారస్థులు, బడావ్యాపారస్థులు రైతులనుంచి ధాన్యం కొని నిలవపెట్టారు. అధిక ధరలకు అమ్ముతున్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలవల్ల ఈ ధాన్యం ధరలను అదుపులో పెట్టగలుగుతున్నారా అంటే వ్యాపారస్థులకు ఇంకా మద్దతు అవుతోంది గాని ధరలు అదుపులోకి రావడం లేదు. ఎగుమతిచేసేందుకు restrictions తీసేశారు. ధాన్యం నిలవ చేసిన వ్యాపారస్థులు, మిల్లర్లు, అధిక ధరలకు ఇతర ప్రాంతాలలో అమ్ముకునే అవ

కొశాలు ఉన్నవి. Fair price shops పెట్టినాము వాటిద్వారా ధరలను అదుపులోకి తీసుకి రాగలమని చెబుతున్నారు. కాని ఫ్రీమార్కెట్ ఎక్కువిధాగా వాన్యా మిల్లర్సుకు అమ్ముతున్నారనే విషయం ప్రభుత్వానికి తెలుసో లేదో, ఎంతమంచి fair price shops ఉన్నా, అందరికీ అందుబాటులో లేని అనే విషయం మనం చూస్తున్నాము. Fair price shops ను పెట్టిన తరువాత కూడా అవే ఘటనలు ఉన్నవి. అవి బజారులో మిల్లర్సు చేతుల్లోకి పోతున్నవి. అందువల్ల పెద్దగా ఉపయోగపడుటలేదు. ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకొనుటకు సిద్ధంగా ఉన్నట్లు కనబడుటలేదు. భువనేశ్వర్‌లో ప్యాస్ చేసిన తీర్మానం అమలుపరిచే పరిస్థితిలో లేదు. వ్యాపారస్థులకు లాభదాయకంగా ఉండే నిర్ణయాలు చేయుట తప్ప ధరలను అదుపులో పెట్టే ఏర్పాటు ప్రభుత్వ పాలసీలోలేదు. నిత్యావసరం వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నవి, షుగర్ పరిస్థితి చూస్తే bag 1 కి రు. 100 లు చొప్పున బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నారు. ప్రైవేటు డీలర్సుకు ఇవ్వడంవల్ల ఇట్లా జరుగుతోంది. కొంత రిజైల్ డీలర్సును పట్టుకొని అన్ని బస్తాలు వారికి ఇవ్వకుండా కొన్ని బస్తాలు కొంత కమీషన్ మీద తీసుకొని అరకంగా బ్లాక్ మార్కెట్ చేయడం జరుగుతోంది. ఉదాహరణకు, వరంగల్‌లో ఒక టోకు వ్యాపారస్తుడున్నాడు, అతనికి షుగర్ ఇచ్చారు. సెమ్సర్ మంట్స్ తయారు చేయడానికి నెలకు 50 బస్తాలు ఎత్తుతున్నాడు. సెమ్సర్ మెంట్స్ తయారుచేయడంలేదు. బస్తాకు రు.100, 75, 50లు బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నాడు. నెలకు రు. 3000 ల నుంచి రు. 5000 ల వంపా దిస్తున్నాడు అంటే అతశయోక్తిలేదు. ఈ విషయాలన్నీ ప్రభుత్వ దృష్టికి కలెక్టరుకు తీసుకురావడం జరిగింది. చర్యతీసుకోక ఏదైన ప్రభుత్వ procedure ననుసరించి లైసెన్సులు, పర్మిట్సు ద్వారా వస్తువులు కొనుక్కోవాలంటే దొరుకుటలేదు. బ్లాక్‌మార్కెట్‌లో రైతుకు కావలసిన లేకులు, వ్యవసాయ పని ముట్లు కుప్ప తుప్పలుగా దొరుకుతాయి. చౌక ధరలకు కంట్రోలు లేక్కుండా దొరకవు. గవర్నమెంటుహుడా ఒకవర్గం వ్యాపారం బ్లాక్ మార్కెటును ప్రోత్సహిస్తున్నట్లు కనబడుతుంది. ఈ సమస్యలన్నీ అసలు పట్టించుకోకుండా ప్రభుత్వ దృష్టికి రాకపోవడానికి, పరిష్కారం చేయకపోవడానికి కారణం

పంచాయితీ సమితుల delimitation పరిస్థితిచూస్తే, కేవలం రాజకీయాలను అధికార పార్టీని దృష్టిలో పెట్టుకొని చేశారు. నరసంపేట తాలూకా గూడూరులో 15 పంచాయితీలలో సమితిని ఏర్పాటు చేశారు. అక్కడ జనాభాచూస్తే 60, 70 వేలు దాదాపు వున్నది. కనీసం ఆ గ్రామాలన్నింటికి పంచాయితీలు ఏర్పాటు చేయమని చెప్పినా చేయలేదు. మినిస్టరుగారు ఆర్డరు పాస్ చేశారు. ఆ ఆర్డరు శామిల్ చేయలేదు. కేవలం 15 పంచాయితీలతో సమితిని ఏర్పాటు చేయడం జరిగింది. అదే ప్రకారం భద్రాచలం తాలూకాలో కూనవరం పంచాయితీ సమితి ఉన్నది. కమ్యూనిస్టు పార్టీ చేతుల్లో 10 మంది సర్పంచులు ఉంటారు. కాంగ్రెస్ పార్టీవారు 8 మంది ఉంటారు. అయితే 4 పంచాయతీ కమిటీలకు హైకోర్టు స్టే ఆర్డరు ఇస్తుంది. కలెక్టరుగారు ఆ నాలుగు పంచాయితీ కమిటీలకు కాంగ్రెసువారిని నామినేట్ చేసి అప్పోజిషన్ పార్టీ వారు పంచాయితీసమితికి రాకుండచేయవలసిన ఏర్పాట్లు అన్నీ చేయడం జరిగింది, పంచాయితీల delimitation సర్.పంచ్‌లను ఎన్నుకొనడం, తరువాత సమితి ప్రెసిడెంట్సును ఎన్నుకొనడం—ఇవన్నీ రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చేయడం జరుగుతోంది. వరంగల్లుకు ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు, అక్కడ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో చెప్పారు—పంచాయతీ కమిటీలకు, సమితులను జిల్లాపరిషత్తులను మీ చేతులనుంచి పోనివ్వకండి, అవియే మీకు జనరల్ ఎలెక్షన్సుకు పునాది అవుతాయి. అసెంబ్లీలో కాంగ్రెసు పార్టీకి విజయం అవుతుంది—అని చెప్పడం అందరికీ తెలుసు. ఒక ప్లాను ప్రకారం ఇవన్నీ జరుగుతున్నవని అనుకోవలసి వస్తోంది. ఇది పోవాలంటే గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని అక్కడనుంచి ఎంతమంది సభ్యులు ఉంటే అంతమందినీ డైరెక్టుగా ఎన్నుకునే పద్ధతి ఏర్పాటుచేస్తే కల్లు సారాయి పోయించడం, డబ్బు పెట్టి కొనివేయడం, అటువంటి పద్ధతులు కొన్నైనా తగ్గించుటకు అవకాశం ఉంటుంది. మెంబర్సు ఎన్నికకూడ దామాషా పద్ధతిన జరుపుట అవసరం, సమితి ప్రెసిడెంట్సు, జిల్లాపరిషత్తు అధ్యక్షులను డైరెక్టు ఎన్నికలద్వారా ఏర్పాటుచేస్తే లంచగొండితనానికి, వాటన్నింటికి అవకాశం లేకుండా పోతుంది.

ఇది ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని తగు అమెండ్ మెంట్స్ చేస్తారని నమ్ముతున్నాను.

ప్రైబల్ ఏరియా సమస్యలు ఉన్నవి; అనేక సందర్భాలలో ప్రభుత్వదృష్టికి తెచ్చాము. Multipurpose Block ఉన్నది—27 లక్షల స్కీము. అది పూర్తి అయినా అక్కడ ఉన్న ఒక్క సమస్యకూడ పరిష్కారంకాలేదని చెబుతున్నాను. ఒక్క మంచినీటి బావికూడ త్రవ్వలేదు. నేను స్వయంగా చూచాను. వందలు, వేల, పశువులు నీరులేక చనిపోయాయి. మంచినీరు మూడు నాలుగు ఎనిమిది మైళ్లుకూడ పోయి తెచ్చుకుంటున్నారు. ఒకేఒక్కచోట మంచినీటి బావి త్రవ్వకానికి చూస్తే బావి పడలేదని బోరింగ్ వేయడం జరిగింది: అది సఫలం కాలేదు, డ్రిల్లింగ్ మెషిన్ కావాలని 3 సం॥ నుంచి అనేక తీర్మానాలు ప్రభుత్వానికి పంపినా, మెషిన్ పంపలేదు. మంచినీటి బావి నిర్మాణం కాలేదు. ఇరిగేషన్ స్కీమ్స్—ఒక్క చెరువుగాని, కుంటగాని, మరమ్మతు కాలేదు. కాని లెక్కలలో అవి మరమ్మతు అయినట్లు వేలాదు అయినది. ఆ డబ్బు ఎవరు తీసుకున్నారు? విచారణచేస్తే తేల్తుంది. తురకంగా జరుగుతూ, 15 వేల జనాభా multipurpose scheme మంచి ఏమాత్రం అనుభవించలేదంటే అతిశయోక్తి కాదు. ఏకొంతమంది [redacted] అనుభవించారు. అక్కడ సమితి పర్యాటుచేసే [redacted] కారణం అక్కడ ఒక వాయకుడు యమ్.యల్.ఏ. ఉన్నాడు. [redacted] క్వార్టర్సు అక్కడ పెట్టాడు. అవి మిగతా ప్రాంతాలకు [redacted] మైళ్ళ దూరం ఉన్నది. ఏ చట్టం ప్రకారం, ఏ రూల్సు ప్రకారం, అన్ని గ్రామాలూ అందుబాటులో ఉన్నదో అర్థంకాకుండా ఉన్నది. ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలి. ప్రైబల్ సమస్యలు అనేకం ఉన్నవి; forest సమస్యలు ఉన్నవి. అక్కడివారికి పట్టా పట్టిచేస్తు ఇచ్చినప్పటికి వారిని అక్కడ forest officials ఇంకపలకు ఆ భూములలోకి ప్రవేశించనియ్యటంలేదు. పట్టాలిస్తు ఉన్నవి. 3 సం॥ నుంచి ఫారెస్టు అధికారులు, వారి భూములలోకి ప్రవేశించడానికి వీలు

కలిగించలేదు. Forest lines ఉన్నవి. అవి దూరముగా తీయాలని 1954 లో బి. రామకృష్ణ పట్ల రంగారెడ్డిగార్లు కోయ కాన్ఫరెన్సు జరిపి వారంతట వారు ఇవన్నీ చేయటం జరిగింది. ఇప్పటికీ ఆసమస్యలు అలాగే ఉన్నవి. ఈమధ్య, వారు తిండిలేమిగురించి సత్యాగ్రహంలో పాల్గొన్నారు. వారికి శిక్షలు అయినవి; అది అనుభవించారు. వారికి fines కూడ వేశారు. ఇవాళ మళ్ళీ ఆ fines, collect చేయడానికి ప్రయత్నం జరుగుతోంది. ఆవిషయం ముఖ్యమంత్రిగారికి తెలియపరచటం జరిగింది. వారు ఈరోజు నిర్ణయం తీసుకొని చెబుతామన్నారు. ఆ fines వసూలు చేయకుండా చూడాలని మనవి చేస్తున్నాను—

1-30 P. M. The House then adjourned till Half past Eight of the Clock on Thursday, the 2nd July 1964.